సూర్య 17వ వసంతంలోకి... www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శనివారం | 11 మే 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 164
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
సబ్జెక్టుల నిపుణులు అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, వైశాఖ మాసం శుద్ధ. చవితి తె.4.14, మృగశిర మ.12.29, వర్జ్యం 9.02 నుంచి 10.40 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.7.14 వరకు

# 10 సీట్లు మావే

● అభివృద్ధికి గ్యారంటీ : పాలమూరు సభలో ప్రధాని ● తెలంగాణ అభివృద్ధికి లక్షల కోట్లు నిధులు ఇచ్చాం ● అయినా పాలమూరు వెనుకబడిన ప్రాంతంగానే ఉందని ఆవేదన ● వలసలు ఆగిపోవాలంటే బీజేపీ అభ్యర్థుల్ని గెలిపించాలి ● 'ఆర్' ట్యాక్స్ అంటూ నేను ఎవరి పేరు చెప్పకపోయినా ముఖ్యమంత్రి మాట్లాడుతున్నారు ● కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక డబుల్ ఆర్ ట్యాక్స్‌పై చర్చ జరుగుతుంది ● తెలంగాణ ఆర్ ట్యాక్స్... ఢిల్లీ ఆర్ ట్యాక్స్ అని విమర్శ ● ఆర్ ట్యాక్స్ అంటే ఇక్కడ రజాకార్ ట్యాక్స్ అన్న ప్రధాని మోడీ ● తెలంగాణలో ఎక్కడకు వెళ్లినా బీజేపీకి ఓటేస్తామని చెబుతున్నారని వెల్లడి : ప్రధాని మోడీ

## మోడీ గ్యారంటీ అంటే దేశ భద్రత

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక డబుల్ ఆర్ ట్యాక్స్‌పై చర్చ సాగుతోందని ఒక ఆర్ తెలంగాణ అయితే, రెండో ఆర్ ఢిల్లీది అని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. తాను ఎవరి పేరు చెప్పకపోయినప్పటికీ ముఖ్యమంత్రి (రేవంత్ రెడ్డి) వచ్చి వివరణ ఇస్తున్నారని తెలంగాణ ఆర్ అంటే రజాకార్ అని పేర్కొన్నారు. ఈ డబుల్ ఆర్ కలిసి హైదరాబాద్‌ను, తెలంగాణను ఏటీఎం చేసేశారని ఆరోపించారు. రజాకార్ ట్యాక్స్ ఎలా ఉంటుందో పాతబస్తీకి వెళితే తెలుస్తుందన్నారు. ఎల్బీ స్టేడియంలో జరిగిన బీజేపీ భాగ్యనగర్ జనసభలో ప్రధాని పాల్గొన్నారు. అందరికీ అక్షయ తృతీయ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తనకు హైదరాబాద్ చాలా ప్రత్యేకమని చెప్పారు.



3 లో



6 లో

## కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్

● బెయిల్ మంజూరు చేసిన సుప్రీం ● కేజ్రీవాల్ అభ్యర్థనను ఈడీ వ్యతిరేకించడంపై ధర్మాసనం అసహనం ● ఏడాదిన్నర నుంచి ఈ కేసులో దర్యాప్తులో ఏం చేసారని నిలదీత ● బెయిల్ ఇచ్చినా, ఇవ్వకున్నా పరిస్థితిలో మార్పేమీ ఉండదని వ్యాఖ్య

## పిఠాపురంలో కోలాహలంగా పవన్ కల్యాణ్ రోడ్ షో

● ఈ ఎన్నికల్లో పిఠాపురం నుంచి పోటీ చేస్తున్న పవన్ కల్యాణ్
● చిత్రాడ గ్రామంలో రోడ్ షోకు భారీగా తరలి వచ్చిన జనాలు
● హారతులు పడుతూ, పూలు చల్లుతూ జనసేనానికి స్వాగతం



2 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ఫ్యాన్‌కి ఓటేస్తే
# మెడకు ఉరేసినట్లే

● ఆక్వా రైతులకు యూనిట్ రూ.1.50 కరెంట్ ఇస్తాం ● మీ భూమి మీకు కావాలంటే కూటమి రావాలి ● జగన్ ల్యాండ్ గ్రాబియింగ్ చట్టాన్ని తగులబెట్టండి ● ఉండి ప్రజాగళం సభలో చంద్రబాబు

ఎండను సైతం లెక్క చేయకుండా ప్రజలు రావడం సంతోషకరమని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. సిద్ధాంతంగా నిర్ణయం తీసుకున్నప్పుడు ప్రస్తుతం ఉండి ఎమ్మెల్యే రామరాజు ఒక్క మాట మాట్లాడకపోవడం నా జీవితంలో అరుదైన అనుభవమన్నారు ప్రజలు గెలవాలి రాష్ట్రం నిలబడాలనేదే మూడు జండాల అజెండా.



2 లో

## నా జిల్లాకు వచ్చి అవమానిస్తారా?

● నా చరిత్ర తెలుసుకో : ప్రధాని మోడీపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం ● డీకే అరుణను పక్కన పెట్టుకొని నన్ను అవమానిస్తారా? అని ఆగ్రహం ● పాలమూరు ప్రజల్ని, నా కుటుంబాన్ని, నా కార్యకర్తల్ని అవమానించినట్లేనని వ్యాఖ్య ● దేవుడి పేరు మీద బిచ్చమెత్తుకొని ఓట్లు అడుక్కుంటున్నారని ఆగ్రహం

డీకే అరుణను పక్కన పెట్టుకొని... నా జిల్లాకు వచ్చి నన్ను అవమానిస్తావా? ఇది నీకు న్యాయమా? ధర్మమా? డీకే కుటుంబం చరిత్ర... నా చరిత్ర తెలుసుకో... అని ప్రధాని నరేంద్రమోదీని ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. షాద్ నగర్‌లో ఆయన రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... డీకే అరుణను ప్రజలు గుర్తుపట్టడానికి కారణం కాంగ్రెస్సే అన్నారు. కానీ ఈరోజు ఆమె కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడుస్తా అంటున్నారని మండిపడ్డారు. ప్రధాని మోదీ డీకే అరుణను నమ్ముకొని తనను విమర్శిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



6 లో

## అంతా ఇంతే!




కవితకు బెయిలొస్తే మన తప్పులేదని ప్రచారం చేసుకునే వాళ్లం సార్

## నోటా ఓట్లు కూడా
# కాంగ్రెస్‌కు రావు



2 లో

● ఆ పార్టీకి ఎవరైనా ఓటు వేస్తారా?
● ఎన్నికల సమయంలోనే వారికి వైఎస్ సమాధి గుర్తుకు వస్తోంది ● 16 నెలలు తనని అక్రమంగా జైల్లో పెట్టింది కాంగ్రెస్సే
● కడప ఎన్నికల ప్రచార సభ వేదికగా కాంగ్రెస్‌పై ఏపీ సీఎం జగన్ నిప్పులు

## నాది రాజకీయ కాంక్షా ప్రమాణం చేసి చెప్పగలరా?



6 లో

● ఆ మాత్రం ఇంగితం లేకుండా నాపై దుష్ప్రచారమా? ● దొంగ ఎప్పుడైనా దొంగనని చెబుతాడా? ● కంటతడి పెట్టిన షర్మిల.. జగన్‌కు కౌంటర్ ● కంటతడి పెట్టుకున్న ● ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

## మంగళగిరిలో
# విజయం సాధిస్తా!

● ప్రజలచుట్టూ తిరిగి సేవలందిస్తా... శభాష్ లోకేష్ అనిపించుకుంటా ● ఇచ్చిన ప్రతిహామీ నిలబెట్టుకుంటా...మీ బిడ్డలా ఆశీర్వదించండి
● మంగళగిరి నియోజకవర్గ రచ్చబండ సభల్లో యువనేత నారా లోకేష్



2 లో

సూర్య
హైదరాబాద్
శనివారం
11 మే 2024



# పిఠాపురం నియోజకవర్గంలో కోలాహలంగా పవన్ కల్యాణ్ రోడ్ షో



● ఈ ఎన్నికల్లో పిఠాపురం నుంచి పోటీ చేస్తున్న పవన్ కల్యాణ్ ● చిత్రాడ గ్రామంలో రోడ్ షోకు భారీగా తరలి వచ్చిన జనాలు ● హారతులు పడుతూ, పూలు చల్లుతూ జనసేనానికి స్వాగతం

జనసేనాని పవన్ కళ్యాణ్ తాను పోటీ చేస్తున్న పిఠాపురంలో రోడ్ షో చేపట్టారు. చిత్రాడ గ్రామంలో పవన్ కళ్యాణ్ రోడ్ షోకి భారీ స్పందన లభించింది. జనాలు భారీగా తరలి రావడంతో రోడ్లు క్రిక్కిరిసిపోయింది. మహిళలు హారతులు పడుతూ, పూలు చల్లుతూ జనసేనానికి స్వాగతం పలికారు. పవన్ తో పాటు ఈ రోడ్ షోలో పిఠాపురం టీడీపీ ఇన్చార్జి ఎస్వీఎస్ఎన్ వర్మ, కాకినాడ లోక్ సభ స్థానం జనసేన అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ, పిఠాపురం నియోజక వర్గంలో ఉన్న సమస్యలు తనకు తెలుసని, తాను గెలిచాక వాటిని పరిష్కరిస్తానని, పిఠాపురంను ఒక ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో భూములకు, మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, కూటమి ప్రభుత్వం వచ్చాక శాంతిభద్రతలను పరిరక్షిస్తామని అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తామని, బాధితులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

కాగా, ఈ రోడ్ షోలో పవన్ కళ్యాణ్ తలపాగా కట్టుకోవాలని ప్రయత్నించారు. అయితే, ఎంత ప్రయత్నించినా సరిగా కుదరకపోవడంతో, పక్కనే ఉన్న ఎస్వీఎస్ఎన్ వర్మ ఆయనకు చిటికెలో తలపాగా కట్టేశారు.

# ఫ్యాన్‌కి ఓటేస్తే మెడకు ఉరేసినట్లే



● ఆక్వా రైతులకు యూనిట్ రూ.1.50 కరెంట్ ఇస్తాం ● మీ భూమి మీకు కావాలంటే కూటమి రావాలి ● జగన్ ల్యాండ్ గ్రాబియింగ్ చట్టాన్ని తగులబెట్టండి ● పాసుపుస్తకంపై జగన్ బొమ్మ తీసేసి రాజముద్రవేస్తాం ● ప్రజలు గెలవాలి రాష్ట్రం నిలబడాలనేదే మూడు జెండాల ఎజెండా ● ఉండి ప్రజాగళం సభలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు

ఉండి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి: ఎండను సైతం లెక్క చేయకుండా ప్రజలు రావడం సంతోషకరమని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. సిద్ధాంతంగా నిర్ణయం తీసుకున్నప్పుడు ప్రస్తుతం ఉండి ఎమ్మెల్యే రామరాజు ఒక్క మాట మాట్లాడకపోవడం నా జీవితంలో అరుదైన అనుభవమన్నారు ప్రజలు గెలవాలి రాష్ట్రం నిలబడాలనేదే మూడు జండాల అజెండా. అరాచకానికి ప్రభుత్వం పరాకాష్ట. రాష్ట్రాన్ని ఒక అహంకారి, సైకో, విధ్వంసకారుడు, దోపిడీదారుడు పాలన చేస్తున్నారు. జగన్ ను రఘురామకృష్ణ రాజు విబేధించారని చరిత్రలో ఎక్కడా లేని విధంగా ఎంపీని ఇబ్బందులకు గురి చేశారు. సీబీసీఐడీ అరెస్ట్ చేసి టార్చర్ పెట్టి వీడియో పెట్టి సైకో సీఎం ఇంట్లో నుంచి చూస్తారు. మేం రాత్రంతా మేలుకొని సుప్రీం కోర్టులో కేసులు వేశాం. ఆయనను కాపాడుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేశాం. జగన్ ఒక సైకో అనిచెప్పడానికి రఘురాంకృష్ణరాజుపై జరిగిన దాడే ఉదాహరణ. ఒక ఎంపీని పార్లమెంట్ నియోజకవర్గానికి రానివ్వకుండా అడ్డుకున్నారన్నారు.

**అన్ని ధరలను ఆకాశనంటించారు**

ఎన్నికలు ఇక మూడు రోజులే పోలింగ్ స్టేషన్లు దద్దరిల్లిపోవాలి. ఎండ ఉందని ఇంట్లో పడుకుంటే మీ ఇంటికి గొడ్డలి వస్తుంది. రూ.10 ఇచ్చి రూ.100 ప్రజల నుంచి లాక్కుంటున్నారు. ప్రజల ఆస్తులను కొల్లగొట్టి రూ.1000 దోచుకున్న బందిపోటు జగన్. నిత్యావసర ధరలు, పెట్రోల్, డీజిల్, కరెంట్ చార్జీలు, పన్నులు ధరలు పెరిగిపోయాయాలి. రూ.60 క్వార్టర్ బాటిల్ రూ.200 పెరిగింది. అన్ని జగ్గాభాయ్ బ్రాండ్లే. ఒక క్వార్టర్ తాగితే కిక్కు రాదు, రెండో క్వార్టర్ తాగితే కడుపులో మంట పెరుగుతుంది.

**పట్టాదారు పాసువుస్తకంపై రాజముద్రస్థానంలో జగన్ బొమ్మ ఎందుకు?**

ఉండి:– అన్ని కుంభకోణాలకు పాల్పడుతున్నారు. గతంలో ట్రాక్టర్ ఇసుక రూ.1000 ఇప్పుడు రూ.5000 పెంచారు. 40 లక్షల భవన నిర్మాణ కార్మికుల పొట్టన కొట్టారు. నాశిరకం మద్యంతో మహిళల మాంగళ్యాలు తెంచారు. మట్టి, భూమి, భూగర్భ ఖనిజ సంపద, ఆస్తులు కొట్టేసిన వ్యక్తి జలగ జగన్. మీ భూమి మీదా? పట్టాధార పాసువుస్తకం మీద ఉండాల్సింది ప్రభుత్వ రాజముద్ర కాని దీని మీద జగన్ ఫోటో ఎందుకు ఉంది? అంటే జగన్ రెడ్డి నా అంటే నాశనం చేస్తారనే అర్థం. నా ఎస్సీలంటూనే దళితులను చంపి డోర్ డెలివరి చేశారు. నా బీసీ అంటే స్కీములన్ని రద్దు చేశారు. మీ బిడ్డ అంటూనే మీ భూములు కాజేస్తున్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే పట్టాదారు పాసువుస్తకం మీద జగన్ బొమ్మ తీసేసి ప్రభుత్వ రాజముద్ర వేయిస్తాను.

**జగన్ వస్తే మీ భూమి మీది కాదు**

మీ భూమి తాకట్టు పెట్టి జగన్ ఇష్టప్రకారం చేసుకుంటారంటా? టైటిల్ రిజిస్టర్ అనే జగన్ గుమస్తాను పెట్టి మీ ఆస్తులన్ని ఆయన కంట్రోల్ లో పెట్టుకుంటారు. ఎవరైనా ఈ భూమి నాది అంటే వాటిని డిస్ ప్యూట్ కి పంపిస్తారు. ఇప్పటికే కొంత మంది భూ రికార్డులు మారుస్తున్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ తిరిగితే ప్రజల భూములు గోవిందా గోవిందా? మీ మెడకు ఉరి వెయ్యాలని జగన్ ఆలోచించారు. కాని ప్రజలు ఫ్యాన్ కి ఉరి వెయ్యాలి. మీ భూమి మీది కావాలంటే కూటమి అధికారంలోకి రావాలి. మొదటి సంతకం డీఎస్సీ, రెండో సంతకం జగన్ ల్యాండ్ గ్రాయింగ్ చట్టాన్ని రద్దు చేస్తాను. ఈ చట్టాన్ని ఈ రోజు సాయంత్రం మీ ఊర్లో కాల్చేయండి. రాష్ట్రంలో దొంగలు పడ్డారు. ఏదైనా ప్రశ్నిస్తే గొడ్డలి పంపిస్తారు, పోలీస్ స్టేషన్లో టార్చర్ పెడతారు.

**జగన్ ఒక్క హామీ నెరవేర్చ లేదు**

నేను ఉండి రాకపోయినా ప్రజలు మమ్మల్ని గెలిపిస్తారు. జలగ పచ్చి మోసగాడు. మద్యపాన నిషేదం చేశాకే ఓటు అడుగుతానన్నాడు. చేశాడా? ఓటు అడిగే హక్కు ఉందా? సీపీఎస్ వారం రోజుల్లో రద్దు చేస్తానన్నాడు చేశాడా? ఓటు అడిగే హక్కు ఉందా? విద్యుత్ చార్జీలు పెరగవని చెప్పి 9 సార్లు పెంచాడు? ఓటు అడిగే హక్కు ఉందా? జాబ్ క్యాలెండర్ ఇచ్చాడా? ఓటు అడిగే హక్కు ఉందా? జాబు రావాలంటే బాబు రావాలి. మొదటి సంతకం మెగా డీఎస్సీపై పెడతాం. 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం. అవి వచ్చే వరకు నిరుద్యోగ భృతి ఇస్తాం. ఇంటి నుంచే పని చేసే విధానానికి ప్రాధాన్యం ఇస్తాం. ఒక్క డీఎస్సీ, ఒక్క కానిస్టేబుల్ ఉద్యోగం లేదు. కోల్డ్ స్టోరేజి ఒక్కటి కూడా పెట్టలేదు. ఒక్క ఇల్లు కట్టేలేదు. మేం కట్టిన టిడ్కో ఇళ్లకు జగన్ రంగులు వేసుకున్నారు. నరేంద్ర మోడీ 4 కోట్ల ఇళ్లు కడతామని గ్యారెంటీ ఇచ్చారు. అలాగే గ్రామాల్లో 3 సెంట్లు, అర్బన్ లో 2 సెంట్లు భూమి ఇస్తాం. ప్రతి ఒక్కరికి ఇళ్లు కట్టించి ఇస్తాం. ప్రత్యేకహోదా జగన్ తెచ్చాడా? తెస్తాడా? రాజధానిని సర్వనాశనం చేశాడా? లేదా? మన రాజధాని అమరావతి.

**చెత్త పన్ను చేస్తాం డ్రగ్స్, గంజాయిపై 100 రోజుల్లో ఉక్కుపాదం**

పవన్ కళ్యాణ్ ను విశాఖ లో తిరగనివ్వకుండా చేస్తే నేను వెళ్లి సంఘీభావం తెలియజేస్తాను. నేను జైల్లో ఉన్నప్పుడు కూటమి ఏర్పాటు చేయాలని చెప్పిన వ్యక్తి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్. రాజకీయంలోనే కాదు నిజ జీవితంలోను పవన్ హీరోనే. మేం కలిసి సూపర్ సిక్స్, మోడీ గ్యారెంటీ ఇస్తాం. ప్రతి ఒక్కరికి రూ.4వేల ఫింఛన్. ఏప్రిల్ నుంచి ఇస్తాం. జులైలో రూ.7000 ఇస్తాం. చంద్రన్న బీమా ద్వారా సహజ మరణం అయితే రూ.5 లక్షలు, ప్రమాదవశాత్తు రూ.10 లక్షలు, బీసీ డిక్లరేషన్ ఇస్తాం. రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు పెట్టి బీసీలను ఆదుకుంటాం. కావు సంక్షేమానికి కట్టుబడి ఉంటాం. రవాణా రంగంలో పని చేసే డ్రైవర్లకు రూ.15వేలు ఇస్తాం. చెత్త పన్ను రద్దు చేస్తాం. విద్యుత్ ఛార్జీలు నియంత్రిస్తాం. డ్రగ్స్, గంజాయి 100 రోజుల్లో ఉక్కుపాదంతో అణచివేస్తాం. సురక్షిత మంచి నీరు ఇంటింటికి కుళాయి ద్వారా అందిస్తాం. కేంద్రం జలజీవన్ మిషన్ పెడితే జగన్ ఒక్క రూపాయి ఇవ్వకుండా కొట్టేసేందుకు సిద్ధపడ్డారు.

**నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా బాగు చేస్తాం**

ఆకువీడును అభివృద్ధి చేస్తాం. డ్రైనేజ్ వ్యవస్థపై స్లాబ్ లు వేయిస్తాం. రైల్వే లైన్ పై ఫ్లైఓవర్, అండర్ బ్రిడ్జ్ కడతాం. పరిశ్రమైన పట్టణంగా ఆకువీడును తయారు చేస్తాం. ఆక్వాకల్చర్ పడకేసింది. నేను అధికారంలోకి వచ్చిన వెంటనే ఆక్వా రైతులకు రూ.1.50 కరెంట్ ఇచ్చే బాధ్యత నాది. ఆక్వారంగాన్ని అభివృద్ధి చేస్తాం. ఏరియేటర్ల సబ్సిడీపై ఇస్తాం. గ్రామాల్లో ఇంటర్నల్ రోడ్లన్ని వేయిస్తాం. రాష్ట్రానికి సైకో నుంచి విముక్తి కలగాలని ప్రత్యేకంగా ఉండి నుంచి సందేశం ఇచ్చేందుకు వచ్చాను. ఓటుకు రూ.5వేలు, రూ.10వేలు ఇచ్చేందుకు వైసీపీ సిద్ధపడింది. ఆ పాపిష్టి డబ్బు తీసుకుంటే మీ జీవితాలు బాగుపడవు. ఫ్యాన్ కి ఓటేస్తే మెడకు ఉరేసుకున్నట్టే అన్నారు.

# చివరి 72 గంటల్లో, పోలింగ్ రోజు చేయాల్సిన ఏర్పాట్లు ఇవే



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఈనెల 13న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అన్ని జిల్లా ఎన్నికల యంత్రాంగం, పోలీస్ యంత్రాంగం చివరి 72 గంటల్లో మరియు పోలింగ్ రోజు చేయాల్సిన ఏర్పాట్లను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ఒక ప్రకటనలో వివరించారు. హింసకు, రీపోలింగ్ కు తావు లేకుండా ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో న్యాయంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యూహాత్మకమైన చర్యలు చేపట్టాలని అన్ని జిల్లాల డీఈవో లను, ఎస్పీ లను ఆయన ఆదేశాలు జారీచేశారు. రాష్ట్రంలో ఈ నెల 13 న ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో చివరి 72 గంటల్లో చేయాల్సిన ఏర్పాట్లను ఆయన వివరిస్తూ ఈ నెల 11 వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి పోల్ ముగిసే సమయానికి 48 గంటల ముందు నుండి నిశ్శబ్ద కాలం అమల్లోకి వస్తున్నదని, ఆ సమయంలో ఎన్నికల ప్రచారానికి తెరపడుతుందని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఎవరూ ఉల్లంఘించకూడదన్నారు. చట్టవిరుద్ధమైన సమావేశాలపై నిషేధం మరియు 48 గంటల వ్యవధిలో (సైలెన్స్ పీరియడ్) బహిరంగ సభలను నిర్వహించడంపై సీఆర్ పీసీ యొక్క సెక్షన్ 144 కింద నిషేదిస్తూ ఆదేశాలు జారీ చేయబడతాయన్నారు. ఈ అంశం సెక్షన్ 144లో ప్రత్యేకంగా ఉండాలన్నారు. పోల్ ముగింపు సమయం ఆధారంగా 48 గంటల డ్రై డే సమయం సవరించబడుతుందన్నారు. పోల్ ముగిసే 48 గంటల ముందు లౌడ్ స్పీకర్లను అనుమతించకూడదన్నారు.

ఎన్నికల్లో ఎటు వంటి అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా ఉండేందుకై ఆయుధాలు, మందుగుండు సామగ్రి అక్రమ రవాణాను నిరోధించడానికి పోలింగ్‌కు 3 రోజుల ముందు నుండి రాష్ట్రంలోను, అంతర్ రాష్ట్రాల నుండి వచ్చే లారీలు, వాణిజ్య వాహనాలు, తేలికపాటి వాహనాల కదలికలపై గట్టి నిఘా ఉంచడం జరిగిందన్నారు. పొరుగు రాష్ట్రాల్లో పనిచేస్తున్నా ఆంధ్రప్రదేశ్‌లో ఓటు ఉన్న ఓటర్లు అనవసరంగా ఇబ్బందులకు గురిచేయకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు. ఎస్‌హెచ్‌జి సభ్యులకు నిధులు, బహుమతులు, ఆహారం ఉచితంగా పంపిణీ చేయకూడదని, కమ్యూనిటీ హాళ్ల వినియోగం, కూపన్‌లు/కార్డుల పంపిణీ, కమ్యూనిటీ కిచెన్ మొదలైనవి దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. నియోజకవర్గం వెలుపల నుండి ప్రచారం నిమిత్తం తీసుకువచ్చిన మరియు నియోజకవర్గ ఓటర్లు కాని రాజకీయ కార్యకర్తలు/పార్టీ కార్యకర్తలు అందరూ ప్రచార సమయం ముగిసిన వెంటనే నియోజకవర్గం నుండి వెళ్లిపోవాలి. రాజకీయ పార్టీల రాష్ట్ర ఇన్చార్జిగా ఉన్న ఆఫీస్ బేరర్లు రాష్ట్ర ప్రధాన కార్యాలయంగా ప్రకటించబడిన ప్రదేశంలో మాత్రమే ఉండాలని, తమ పార్టీ కార్యాలయాన్ని దాటి బయటకు వెళ్లకూడదన్నారు. ఈ విషయాన్ని తెలియజేసేందుకు అన్ని రాజకీయ పక్షాలతో డీఈఓలు ముందుగా సమావేశాన్ని నిర్వహించాలన్నారు. 48 గంటల వ్యవధిలో ఓటర్లు కాని ఇతర వ్యక్తులు స్థానిక లాడ్జీలు, గెస్ట్ హౌస్‌లు, కళ్యాణ మండపాలు, కమ్యూనిటీ హాళ్లు మొదలైన వాటిలో లేరని నిర్ధారించుకోవాలన్నారు. అయితే ఆలయ పట్టణాల్లోని యాత్రికులకు, పర్యాటక ప్రాంతాల్లోని పర్యాటకులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోల్ ముగియడానికి నిర్ణయించిన సమయం ముగిసే 48 గంటల వ్యవధిలో రాజకీయ స్వభావం గల బల్క్ ఎస్ ఎం ఎస్ లను పంపడం నిషేధించబడిందన్నారు. రాజకీయ పార్టీ / ఎన్నికల కార్యకర్త ద్వారా అలాంటి ఎస్ ఎం ఎస్ ఏ ఓటరు కైనా అందితే, విచారణ కోసం సదరు మొబైల్ నంబర్ ను, ఆ ఎస్ ఎం ఎస్ ని పోలీసులకు పంపాలన్నారు.

**చివరి 72 గంటల్లో చేయాల్సిన ఏర్పాట్లు**

అన్ని పార్టీల ఏర్పాటుపై ర్యాండమైజేషన్ తర్వాత పోల్ డేకు రెండు రోజుల ముందుగా జిల్లా ఎన్నికల అధికారులు అందరూ ధృవీకరణ పత్రాలను పంపాలన్నారు. శాంతిభద్రతల పరిస్థితులు మరియు పోలింగ్ ముగిసే వరకు అత్యంత కీలకమైన 72 గంటల పాటు తీసుకున్న చర్యలను చర్చించుకునేందుకు డీఈఓలు, ఎస్పీ/సీపీ, ఇతర సీనియర్ పోలీసు అధికారులు, జనరల్/పోలీస్/వ్యయ పరిశీలకులతో జిల్లా స్థాయిలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించుకోవాలని సూచించారు. ఎలక్టోరల్ రోల్స్ యొక్క మార్క్డ మరియు వర్కింగ్ కాపీలను పోలింగ్ స్టేషన్ వారీగా జాబితాతో పాటు పోల్ డేకు రెండు రోజుల ముందుగా సిద్ధం చేయాలన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులందరికీ పోలింగ్ స్టేషన్ జాబితాను అందజేయాలన్నారు. పోలింగ్ రోజున సెక్టార్ అధికారికి అందజేయబడిన రిజర్వుడు ఈవీఎంలకు రిజర్వ్, మాక్ పోల్ రీప్లేస్డ్ తదితర లేబులింగ్లను తప్పని సరిగా చేయాలన్నారు. ఈవీఎంల రవాణాకు ఉపయోగించే వాహనాలు ట్రాక్ లేదా మొబైల్ యాప్ ఆధారిత ట్రాక్ తప్పని సరిగా కలిగి ఉండాలని మరియు సాయుధ పోలీసుల రక్షణలో ఆ వాహనాలు ఉండాలని సూచించారు. పోలింగ్ స్టేషన్‌లో మోహరించిన పోలింగ్ స్టేషన్ గుమ్మం వరకే పరిమితం అవుతూ ప్రొసీడింగ్‌ను గమనించాలని, ప్రిసైడింగ్ అధికారి అభ్యర్థనపై తప్ప యూనిఫాం వ్యక్తి పోలింగ్ స్టేషన్ లోపలికి వెళ్లకూడదన్నారు. పోలింగ్ బూత్ ల వద్ద స్టాటిక్ మరియు యాక్టివ్ ఎలక్షన్ డ్యూటీ కోసం మేజిస్ట్రేట్‌తో మొబైల్ పెట్రోలింగ్, సరైన ప్రణాళికతో ఏరియా పికెట్, క్యూఆర్‌టి వంటి బృందాలతో మోహరించవచ్చు అన్నారు. 48 గంటల వ్యవధిలో పోలింగ్ ప్రాంతంలో సినిమా/టెలివిజన్ లేదా ఇతర ఉపకరణాల ద్వారా ఎలాంటి ఎన్నికల అంశాలను ప్రదర్శించకూడదన్నారు. పోలింగ్ రోజు, ఎన్నికల ముందు ప్రింట్ మీడియా లో రాజకీయ ప్రకటనలను రాష్ట్ర/జిల్లా నుండి ముందస్తు ధృవీకరణతో ప్రచురించుకోవచ్చని ఆయన తెలిపారు.

**పోలింగ్ రోజు చేయాల్సిన ఏర్పాట్లు**

ఈ నెల 13 న ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఆ రోజు ఎన్నికల యంత్రాంగం చేయాల్సిన ఏర్పాట్లను ఆయన వివరిస్తూ పోలింగ్ జరిగే ప్రతి చోట మెడికల్ అటెండెంట్‌తో పాటు తగిన సంఖ్యలో మెడికల్/ఫస్ట్ ఎయిడ్ కిట్‌లను అందుబాటులో ఉంచాలన్నారు. పోలింగ్ పార్టీలు, ఓటర్లు వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకై ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను సరఫరా చేయాలన్నారు. వడదెబ్బ విషయంలో చేయవలసినవి, చేయకూడని వాటిపై హ్యాండ్‌బిల్ ప్రతి పోలింగ్ స్టేషన్‌కు సరఫరా చేయాలన్నారు. బీఎల్ఓతో ఓటింగ్ అసిస్టెంట్ బూత్‌లు, ఆల్ఫాబెటికల్ క్రమంలో ఓటర్ల జాబితా, పీడబ్ల్యూడీ, వృద్ధాప్య ఓటర్లకు సహాయం అందించాలన్నారు. మీడియా కంట్రోల్ రూమ్, కమ్యూనిటీ కంట్రోల్ రూమ్ మరియు వెబ్ కాస్టింగ్ కంట్రోల్ రూమ్‌లతో కూడిన జిల్లా కంట్రోల్ రూమ్ తప్పకుండా పని చేస్తుండాలన్నారు. ఈవీ ఏం మెషీన్ల ట్రబుల్షూటింగ్ కోసం సమర్థవంతమైన సాంకేతిక సిబ్బందిని సిద్ధంగా ఉంచాలన్నారు. పోలింగ్ రోజున మెషీన్లపై ఫిర్యాదులు అందిన 15–20 నిమిషాలలోపే మెషీన్ల మరమ్మత్తుకు/రిప్లేస్ మెంట్కు చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ ఏజెంట్ అదే పోలింగ్ స్టేషన్ నుండి లేదా పొరుగున ఉన్న పోలింగ్ స్టేషన్ కు చెందిన వ్యక్తి అయి ఉండాలని, ఒకవేళ అందుబాటులో లేకుంటే అదే అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఓటరు అయ్యేలా చూడాలన్నారు. ప్రతి అభ్యర్థి లేదా ఎన్నికల ఏజెంట్ ప్రతి వద్ద ఒక పోలింగ్ ఏజెంట్‌ను మరియు ఇద్దరు రిలీఫ్ ఏజెంట్‌లను నియమించుకోవచ్చని, అయితే లోపల ఒక సమయంలో ఒక ఏజెంట్ మాత్రమే ఉండాలన్నారు. పోల్ రోజు ఫిర్యాదు నిర్వహణ మరియు సమాచార నిర్వహణ కోసం సరైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవాల్సి ఉందన్నారు. వెబ్‌కాస్టింగ్ కెమెరాలు ఓటు వేసే కంపార్టుమెంట్లు మినహా గరిష్టంగా కనిపించే విధంగా ఉంచాలన్నారు. వెబ్‌కాస్టింగ్ ప్రసారం డిస్ట్రిక్ట్ కంట్రోల్ రూమ్ మరియు సీఈఓ కంట్రోల్ రూమ్కే పరిమితం చేయాలని, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ లేదా యూట్యూబ్‌లో లేదా వేరే వ్యక్తికి ప్రసారం చేయకూడదు అన్నారు. పోలింగ్ రోజున చుట్టూ 200 మీటర్ల పరిధిలో ఎన్నికల ప్రచారం చేయరాదన్నారు. పోలింగ్ స్టేషన్కు 200 మీటర్లకు పైబడిన దూరంలో అభ్యర్థి ఎన్నికల బూత్ ను ఒక టేబుల్, కుర్చీలతో ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. అబ్జర్వర్ మరియు అధీకృతఎత ఎన్నికల/పోలీస్ అధికారులు మినహా ఏ వ్యక్తి కూడా పోలింగ్ స్టేషన్ పరిసరాల్లో (పోలింగ్ స్టేషన్కు 100 మీటర్ల పరిధిలో) మొబైల్ / వైర్‌లెస్ సెట్‌లను తీసుకెళ్లడానికి లేదా ఉపయోగించడానికి అనుమతించకూడదన్నారు.

# నోటా ఓట్లు కూడా కాంగ్రెస్‌కు రావు



● ఆ పార్టీకి ఎవరైనా ఓటు వేస్తారా? ● ఎన్నికల సమయంలోనే వారికి వైఎస్ సమాధి గుర్తుకు వస్తోంది ● 16 నెలలు తనని అక్రమంగా జైల్లో పెట్టింది కాంగ్రెస్సే ● కడప ఎన్నికల ప్రచార సభ వేదికగా కాంగ్రెస్‌పై ఏపీ సీఎం జగన్ నిప్పులు

కడప .. వైఎస్సార్ చనిపోయాక ఆయనపై కుట్రలు చేసింది ఎవరు?, మహానేత వైఎస్సార్ పేరు ఛార్జ్‌షీట్‌లో పెట్టింది ఎవరు?, వైఎస్సార్ కుటుంబాన్ని అణగదొక్కాలని కుట్రలు పన్నింది ఎవరు?, వైఎస్సార్ శత్రువులతో చేతులు కలిపిన వీరా వైఎస్సార్ వారసులు.., కాంగ్రెస్‌కు వైఎస్సార్ అభిమానులు ఏనాడో సమాధి కట్టారు.. అంటూ వైఎస్సార్ కడప జిల్లా ఎన్నికల ప్రచార సభ వేదికగా కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. వైఎస్సార్ పేరును సమాధి చేయాలని కాంగ్రెస్ చూస్తోందని, రాజకీయ స్వలాభం కోసం, ఇన్నేళ్ల తర్వాత ఎన్నికల సమయంలో నాన్న సమాధి దగ్గరకు వెళ్తారంట అంటూ ధ్వజమెత్తారు. వైఎస్సార్ మరణం తర్వాత తనను, తన కుటుంబాన్ని ఇబ్బంది పెట్టారని, తనను అన్యాయంగా 16 నెలలు జైల్లో పెట్టారని పేర్కొన్నారు.

నోటా ఓట్లు కూడా రాని కాంగ్రెస్‌కు ఎవరైనా ఓటు వేస్తారా అని సీఎం జగన్ ప్రశ్నించారు. రాష్ట్రాన్ని విడగొట్టిన కాంగ్రెస్‌కు ఎవరైనా ఓటు వేస్తారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే.. మన కళ్లను మనం పొడుచుకున్నట్లేనని అన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే.. టీడీపీని గెలిపించడమేనని పేర్కొన్నారు. వైఎస్సార్ వారసులని వస్తున్న వారి కుట్రలను చూస్తున్నామన్న వైఎస్ జగన్.. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూడా చంద్రబాబు మనిషేనని తెలిపారు. పగలు బీజేపీతో, రాత్రి కాంగ్రెస్‌తో బాబు కాపురం చేస్తాడని మండిపడ్డారు. చంద్రబాబు కోసమే కాంగ్రెస్ పనిచేస్తుందని దుయ్యబట్టారు.

# ఎన్డీఏ మేనిఫెస్టోకు అన్ని వర్గాల ప్రజల నుంచి ఆదరణ



పుట్టపర్తి, సూర్య బ్యూరో ప్రతినిధి : ఎన్డీఏ గెలుపే లక్ష్యంగా రాష్ట్రమంతటా ప్రముఖ సినీ నటుడు నారా రోహిత్ పర్యటిస్తున్నారు. శుక్రవారం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం కొత్త చెరువు లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నారా రోహిత్ మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయింది, మనకు రాజధాని లేదు, కానీ చంద్రబాబు హయాంలో జరిగిన అభివృద్ధిని మనం కళ్లారా చూశాం. అభివృద్ధి, సంక్షేమం రెండూ ఉంటేనే రాష్ట్రం బాగుంటుంది, ప్రజలు బాగుంటారు. యువత జీవితాలు బాగుపడతాయి. అవన్ని దృష్టిలో పెట్టుకొనే ఎన్డీఏ మ్యానిఫెస్టో రూపొందించబడింది. మ్యానిఫెస్టోకు అన్ని వర్గాల ప్రజల నుంచి ఆదరణ లభించింది. ఖచ్చితంగా ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చాక మ్యానిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం. రాష్ట్రానికి కియా లాంటి పరిశ్రమలు, ఐటి కంపెనీలు వస్తే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయి. తద్వారా రాష్ట్రానికి కూడా ఆదాయం వస్తుంది. రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చి పరిశ్రమలు ఏర్పడితేనే రాష్ట్రానికి ఆదాయం వస్తది. రాష్ట్రానికి ఆదాయం ఉంటేనే అప్పు చేయకుండానే ప్రజలకు సంక్షేమాన్ని అందించగలం. జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రానికి ఆదాయం లేదు. పరిశ్రమలు రాలేదు, ఉద్యోగాలు లేవు, ప్రభుత్వానికి ఆదాయం లేదు. లక్షల కోట్లు అప్పులు చేసి సంక్షేమం అదించడం అంటే ప్రజలపై అప్పుల భారం మోపినట్లే..! ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనో రాష్ట్రం దారుణంగా వెనుకబడిపోయింది. చంద్రబాబు చేసిన అభివృద్ధి నిలిచిపోయింది. కొత్త కంపెనీలు తీసుకురాకపోగా ఉన్న కంపెనీలను కూడా తరిమేశారు. అధికారంలోకి రావడంతోనే ప్రజా వేదికను కూల్చేసి దమనకాండను మొదలుపెట్టారు. ప్రతి ఒక్కిరిని ఏదో రకంగా ఇబ్బందులు పెట్టారు. అధికారం దిగిపోయేనాటికి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అనే భయంకర యాక్ట్‌ను తీసుకువచ్చారు. దాని వల్ల ప్రజలందరూ భయభ్రాంతులకు గురయ్యారు. ప్రభుత్వంపై ప్రజల్లో పూర్తి వ్యతిరేకత ఉంది. రాష్ట్ర భవిష్యత్తును ప్రజలే రాయగలరని నమ్ముతున్నాను అని వ్యక్తం చేశారు.

# ప్రమాదంలో ప్రజాస్వామ్యం



మంగళగిరి, సూర్య బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, అందరం కలిసి ప్రజా ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని నందమూరి సుహాసిని పేర్కొన్నారు. నారా లోకేష్ కు మద్దతుగా మంగళగిరి రూరల్ చిన్నవడ్లపూడి గ్రామంలో కుటుంబసభ్యులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా గ్రామస్థులు వారికి ఘనస్వాగతం పలికారు. అనంతరం రోడ్ షోతో పాటు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేస్తూ కూటమి ప్రభుత్వ మేనిఫెస్టో, రాష్ట్రంలో ప్రస్తుత విధ్వంస పాలన గురించి ప్రజలకు వివరించి చైతన్య పరిచారు. ఈ సందర్భంగా నందమూరి సుహాసిని మాట్లాడుతూ

రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉంది. సేవ్ డెమెక్రసీ–సేవ్ అమరావతి కోసం మనం అందరం ప్రజాప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది. 2014–19 మధ్య చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి–సంక్షేమ కార్యక్రమాలు పెద్దఎత్తున చేపట్టారు. పరిశ్రమలు నెలకొల్పి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారు. దీంతో రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధించింది. ప్రస్తుత పాలనలో అభివృద్ధి లేదు. ఎక్కడ చూసినా రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. కనీసం రోడ్లపై గుంతలు కూడా పూడ్చలేని పరిస్థితి. ప్రస్తుత ప్రభుత్వం ప్రజా ఆకాంక్షలను ఏమాత్రం నెరవేర్చలేదు. కొత్త పరిశ్రమలు రాకపోగా ఉన్న పరిశ్రమలే తరలివెళ్లాయి. దీంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక యువత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత ఎన్నికల్లో మంగళగిరి నియోజకవర్గంలో నారా లోకేష్ ను గెలిపించుకోలేక పొరపాటు చేశామని ప్రజలు పశ్చాత్తాప పడుతున్నారు. మే 13న మీ అమూల్యమైన ఓటును కూటమి అభ్యర్థులు నారా లోకేష్, పెమ్మసాని చంద్రశేఖర్ లకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని, అభివృద్ధి–సంక్షేమం, భావితరాల భవిష్యత్ కోసం కూటమి ప్రభుత్వాన్ని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు.

## మంగళగిరి మనసు గెలిచా

# ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తా!



మంగళగిరి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ అయిదేళ్లుగా మంగళగిరి ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ వెన్నంట ఉన్నా, గత ఎన్నికల్లో ఓటమి తర్వాత నిరంతరం జనంలో ఉంటూ సేవలందించి వారు మనసులు గెలిచా...ప్రజల ఆశీస్సులతో ఎన్నికల్లో ఘనవిజయం సాధిస్తానని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి నియోజకవర్గం ఆత్మకూరు, ఇప్పటం, వడ్డేశ్వరం గ్రామాల్లో జరిగిన రచ్చబండ సభల్లో యువనేత పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ... ఎన్నికల్లో గెలిచాక ప్రజలు పనుల కోసం నా చుట్టూ తిరగాల్సిన పనిలేదు, నేనే ప్రజల చుట్టూ తిరిగి సేవలందించి అయిదేళ్ల తర్వాత శభాష్ లోకేష్ అన్పించుకుంటా. గత ఎన్నికల్లో ఓడిపోయాక టిడిపికి కంచుకోటలాంటి సీటు ఎంచుకోవాలని సన్నిహితులు సలహా ఇచ్చారు, కానీ ఓడిన చోట గెలవాలన్న పట్టుదలతో మంగళగిరినే ఎంచుకున్నా. ప్రజల మనసు గెలవాలని నిర్ణయించుకున్నా. సొంత డబ్బుతో మంగళగిరిలో 29 సంక్షేమ పథకాలు అమలుచేశా. గుళ్లు, చర్చిల మరమ్మతులకు నిధులిచ్చా. పాడైన రోడ్లు వేయించాను. 25ఏళ్లుగా రెండు కుటుంబాలకు మీరు అవకాశమిచ్చారు, వారు ఏనాడైనా కనీసం వాటర్ ట్యాంకర్ పంపించారా? నా తల్లిదండ్రులు నాకు ప్రజలకు సేవచేయడమే నేర్పించారు, కరకట్ట కమలాసన్ లా యాక్షన్ చేయడం రాదు. పేదరికం లేని మంగళగిరిగా మార్చడం, దేశం మొత్తమ్మీద మంగళగిరిని అభివృద్ధికి చిరునామాగా మార్చడం నా లక్ష్యాలు, అహర్నిశలు శ్రమించి ఆ లక్ష్యాలను సాధిస్తా.

**షరతులు లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తాం**

జగన్ అధికారంలోకి వచ్చాక కుంటిసాకులతో పేదలకు పెన్షన్ ఇతర సంక్షేమ పథకాలు కట్ చేస్తున్నారు, ప్రజాప్రభుత్వం వచ్చాక షరతులు లేకుండా గతంలో మాదిరి సంక్షేమ పథకాలు అందజేస్తామని యువనేత లోకేష్ చెప్పారు. జగన్ ఈరోజు మంగళగిరి వచ్చి పదేపదే బటన్ నొక్కానని అంటున్నాడు. సంక్షేమం పేరుతో 10 ఇచ్చి వంద కొట్టేయడం జగన్ కు వెన్నతోపెట్టిన విద్య. గతంలో వందల్లో వచ్చే కరెంటు బిల్లు ఇప్పుడు వేలల్లో వస్తోంది. ఆర్టీసి ఛార్జీలు, పెట్రోలు, డీజిల్, గ్యాస్, క్వార్టర్ ధరలన్నీ పెంచేశారు. 3132 కి.మీ.ల యువగళం పాదయాత్రలో ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా చూశా. అవి విన్నాక చంద్రబాబు, పవనన్న బాబు సూపర్ –6 హామీలను ప్రకటించారు. అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాలిస్తాం, ఉద్యోగం వచ్చేవరకు నిరుద్యోగులకు 3వేల చొప్పున భృతి అందిస్తాం. జగన్ శవరాజకీయం కోసం 32మంది వృద్ధులను నిర్ధాక్షిణ్యంగా చంపేశారు. మేం అధికారంలోకి వచ్చాక 3వేల పెన్షన్ 4వేలు చేసి వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఇళ్లవద్దకే అందిస్తాం.

# నన్ను గెలిపించండి మీ భారం మోస్తాను



పశ్చిమగోదావరి: ఉండి నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే ఉండి నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థి వేటుకూరి శివరామరాజు కలవపూడి శివ ప్రచారంలో ప్రజలను కోరారు. శుక్రవారం ప్రచారం నిర్వహిస్తున్న సందర్భంగా కూలీలను కలిసి తనకు మద్దతు ఇవ్వాలని కోరారు ఇందులో భాగంగా గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తున్న బాయ్ ఆవతారమెత్తాడు ఉండి నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థి కల్వపూడి శివ. ఈ సందర్భంగా ప్రజలు ఆయనకు పెద్ద ఎత్తున మద్దతు. గతంలో రెండు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన కలవపూడి శివ ప్రజల కోసమే పని చేశారని త్వరలో జరగబోయే ఎన్నికల్లో కలవపూడి శివ పోటీ చేస్తున్న 9 నెంబర్ సీరియల్ పై సింహం గుర్తు పై ఓటు వేసి గెలిపిస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు శుక్రవారం పురస్కరించుకొని ఆకివీడు మసీదులలో జరుగుతున్న నమాజ్ జరుగుతున్న సమయంలో ముస్లిం సోదరులతో పాటు కలిసి నమాజ్ చేశారు. అనంతరం సోదర భావంతో మైనారిటీ సోదరులతో ఆప్యాయంగా పలకరిస్తూ గడిపారు. కలవపూడి శివ. ఈ సందర్భంగా కలవపూడి శివ మాట్లాడుతూ తాను ప్రజాసేవ చేసేందుకే మూడోసారి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని తనను గెలిపిస్తే ఐదేళ్లపాటు ప్రజల బరువు మోసి ప్రజలకు ఎలాంటి కష్ట నష్టాలు వాటిల్లకుండా సేవ చేస్తానన్నారు. ముందు నియోజకవర్గ ప్రజల ఆదరాభిమానాలతో గతంలో రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందాల వారి రుణం మూడోసారి గెలుపొంది వారికి సేవలు అందించి రుణం తీర్చుకుంటాను అన్నారు.



## బూమ్ బూమ్ లిక్కర్.. : మీకేమో ఫారెన్, మాకేమో లోకల్

అమరావతి ... ఆంధ్రప్రదేశ్లో ఎన్నికల పోలింగ్కు సమయం దగ్గరపడుతుండడంతో నేతలు తమ ప్రచారాన్ని వేగవంతం చేశారు. కేవలం రెండు రోజులు సమయం ఉండడంతో నాలుగైదు రోడ్ షోలు ప్లాన్ చేసుకున్నారు. ఈ విషయంలో ముందున్నారు ప్రజాశాంతి పార్టీ చీఫ్ కేఏ పాల్. ప్రజలు ఎక్కడ ఎక్కువగా ఉంటారో ఆయన కూడా అక్కడే దర్శనమిస్తున్నారు.
వేళా పాళా లేకుండా ప్రచారంలో తనదైన శైలిలో దూసుకుపోతున్నారు కేఏ పాల్. లిక్కర్ షాపుల వద్ద మందుబాబులు వస్తారని భావించిన ఆయన, అక్కడా కూడా తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. విశాఖలో ఓ వైన్ షాపు వద్ద లైనులో నిలబడి బూమ్ బూమ్ మందు బాటిల్ను కొనుగోలు చేశారు. అక్కడేవున్న మందు బాబులకు బాటిల్ చూపిస్తూ.. వాళ్లకేమో ఫారిన్ బ్రాండ్స్.. మాకేమో లోకల్ బ్రాండ్స్ అంటూ జగన్ సర్కార్ను దుయ్యబట్టారు.
గత ఎన్నికల ముందు మద్యపాన నిషేధమన్నారని, ఎక్కడంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు కేఏ పాల్. చీప్ లిక్కర్ అమ్ముతూ పేదల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని మండిపడ్డారు. రాజకీయ నేతల మాటలను అస్సలు నమ్మొద్దని చెబుతూ, తనను గెలిపిస్తే న్యాయం చేస్తానన్నారు. ఉచిత విద్య, వైద్యంతో పాటు నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తామన్నారు. విశాఖ ఎంపీ, గాజువాక అభ్యర్థిగా రెండు చోట్ల పోటీ చేస్తున్నారు పాల్. అలాగే గుర్తును కూడా పదేపదే ప్రస్తావిస్తున్నారు. కొనుగోలు చేసిన లిక్కర్ బాటిల్ను అక్కడే ధ్వంసం చేశారాయన. ఎట్టి పరిస్థితుల్లోనూ ఇలాంటి బ్రాండ్లు తాగొద్దని ఓటర్లకు హితవు పలికారు. ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత నేతలు ప్రచారంలో నిమగ్నమయ్యారు. నేతలు పగలు ప్రచారం చేస్తుంటే, తన ప్రచారానికి ఎవరూ ఉండరని భావించారు.

## రాష్ట్ర భవిష్యత్ మార్చుకునేందుకు

# మరో 3 రోజులే సమయం

● మే 13న మీరు వేసే ఓటుతో తాడేపల్లి ప్యాలెస్ బద్దలు కావాలి ● జగన్ చేసేవన్నీ చీకటి రాజకీయాలు, జగన్ పొత్తు కేసుల మాఫీ కోసం నా పొత్తు రాష్ట్రం కోసం ● పోలవరం పూర్తి చేస్తా..నిర్వాసితులకు న్యాయం చేస్తా ● వంద రోజుల్లో గంజాయి మాఫియాను ఉక్కుపాదంతో అణిచివేస్తా ● ప్రతి పేద కుటుంబానికి పెద్దకొడుగా ఉంటా ● ఉద్యోగులందరికీ తక్కువ ధరకే ఇంటి స్థలాలు, పెండింగ్ డీఏ,టీఏ, జీపీఎఫ్ మెరుగైన పీఆర్సీ ఇస్తా ● పోలీసులకు వీక్లీ ఆఫ్ అమలు చేస్తాం
● ఏలూరు ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు



ఏలూరు నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : మన రాష్ట్ర భవిష్యత్, మన బిడ్డల భవిష్యత్ మార్చుకునేందుకు మరో 3 రోజులే సమయం ఉంది. వైసీపీ అవినీతి, దోపిడి ప్రభుత్వానికి ముగింపు పలికి ప్రజాస్వామ్యానికి, స్వేచ్ఛకు నాంది పలకాలి. కూటమికి మీరు వేసే ఓటు రాష్ట్ర భవిష్యత్ కోసం వేస్తున్న ఓటు. మీరు వేసే ఓటు రైతులకు గిట్టుబాటు ధర తెస్తుంది, యువతకు ఉద్యోగాలు కల్పిస్తుంది, మహిళలకు రక్షణ కల్పిస్తుంది. నిత్యవసర ధరలు, కరెంట్ చార్జీలు తగ్గిస్తుంది. జగన్ నాసిరకం మద్యంతో మందుబాబుల ఇళ్లు గుల్ల చేస్తున్నాడు. రూ. 60 ఉన్న క్వాటర్ రూ. 200 కి అమ్ముతూ నాసికరం మద్యంతో ప్రజల ప్రాణాలు తీస్తున్నారు. ప్రజల రక్తం తాగే జలగ జగన్. మే 13 న మీరు వేసే ఓటుతో తాడేపల్లి ప్యాలెస్ బద్దలు కావాలి. జగన్ ఒక సైకో, దోపిడిదారుడు, దొంగ, అరాచకవాది. ఏ కారణం లేకుండా అక్రమ కేసులతో నన్ను జైల్లో పెట్టారు. పోలవరం పూర్తయిఉంటే రాష్ట్రం సశ్యశ్యామలం అయ్యేది. అలాంటి ప్రాజెక్టు ఆపేశారు. నాపై , నా కుటుంబంపై వైసీపీ మూక చేసిన దాడి కంటే రాష్ట్రంపై కొట్టిన దెబ్బకే ఎక్కువ బాధ కలుగుతోంది. వైసీపీ పాలనలో ప్రజల జీవితాలు 30 ఏళ్లు వెనక్కి వెళ్లాయి. రాష్ట్రాన్ని గంజాయి, డ్రగ్స్ కి కేంద్రంగా మార్చారు. నేను అధికారంలోకి రాగానే 100 రోజుల్లో గంజాయి మాఫియాను ఉక్కుపాదంతో అణిచివేస్తా. మీ బిడ్డల భవిష్యత్తు కాపాడుతా.

**సూపర్ సిక్స్ :** సంపద సృాష్టించటం తెలిసిన పార్టీ టీడీపీ. ఆదాయం పెంచి ఆ ఆదాయం ప్రజలకు పంచుతా. మహాశక్తి పథకం కింద ప్రతి మహిళలకు నెలకు రూ.1500 అందజేస్తాం. ఐదేళ్లలో ప్రతి ఆడబిడ్డకు రూ.90 వేలు ఇవ్వబోతున్నాం. తల్లికి వందనం పథకం కింద స్కూల్కి వెళ్లే ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ.15000 ఇస్తాం. ఇంట్లో ఎంత మంది విద్యార్థులు ఉంటే అందరికీ తల్లికి వందనం అమలు చేస్తాం. దీపం పథకం కింద సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం. నేనే ఒక డ్రైవర్ లా మారి మహిళలను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తాం. అన్నధాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతుకు రూ.20,000 అందజేస్తాం. ప్రజాసపందను కాపాడి అప్పు చేయకుండా సంపద సృాష్టించి మీ ఆదాయాన్ని పెంచి మీకు సంక్షేమం అమలు చేస్తాం. నేను రాగానే మొదటి సంతకం మెగా డీఎస్సీపైనే పెడతాం. 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. నెలకు రూ. 3 వేలు నిరుద్యోగభృాఎతి ఇస్తాం. ప్రతి ఒక్కరికి రూ. 25 లక్షల ఆరోగ్య భీమా ఇస్తాం. చందన్న భీమా 5 లక్షలిస్తాం.

**కూటమి అధికారంలోకి రాగానే రూ. 4 వేలు పింఛన్ ఇస్తాం :** పింఛన్లు ప్రవేశపెట్టిన నాయకుడు నందమూరి తారకరామారావు. 1985లో పింఛన్ ప్రవేశపెట్టాడు. టీడీపీ హయాంలో రూ.200 నుంచి పదిరెట్లు పెంచి రూ.2 వేలు పెంచిన ఘనత టీడీపీది. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే రూ.4 వేలకు పెంచి మీ ఇంటిదగ్గరకే ఇస్తాం. వృా ఎద్దులకు రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేల పెన్షన్ ఇస్తాం. ఏప్రిల్, మే, జూన్ మూడు నెలలకు రూ.వెయ్యి అదనంగా కలిపి జూలైలో రూ.7 వేలు పింఛన్ ఇంటివద్దకే అందజేస్తాం. జగన్ మాత్రం 2029కి రూ. 500 పెంచుతాడంట. ఎవరు పేదల మనిషో ఆలోచించండి. ప్రతి పేద కుటుంబానికి పెద్దకొడుగా ఉంటా.

**వైసీపీ పాలనలో ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీలకు అన్యాయం :** జగన్ నాఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలు అంటాడు. ఆయన వాళ్లకు చేసిందేంటి? దళితుల్ని చంపి డోర్ డెలివరి చేసినా చర్యలు లేవు. ముస్లింలకు రంజాన్ తోఫా, దుల్హన్, విదేశీ విద్య రద్దు చేశాడు. 4 శాతం రిజర్వేషన్లపై జగన్ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రిజర్వేషన్లపై న్యాయస్థానాల్లో పోరాటం చేసి రిజర్వేషన్లు కాపాడుతా. షాధీఖానాలు కట్టిన పార్టీ టీడీపీ. ఉర్దూను రెండో భాషగా చేశాం. ఉర్దూయూనివర్సిటీ ఏర్పాటు చేశాం. మక్కా యాత్రకు వెళ్లే వారికి రూ. లక్ష ఆర్థిక సాయం చేస్తాం. రూ. 5 లక్షల వరకు వడ్డీలేని రుణాలిస్తాం. ఎన్.ఆర్సీ, సీఏఏ అంశాల్లో కేంద్రానికి వైసీపీ మద్దతు తెలపింది. జగన్ డిల్లీలో మద్దతు తెలిపి గల్లీలో గలీజు రాజకీయాలు చేస్తారు. నేను ఏదైనా చెప్పే చేస్తా..బహిరంగంగా చేస్తా. జగన్ చేసేవన్నీ చీకటి రాజకీయాలు. జగన్ పొత్తు కేసుల మాఫీ కోసం నా పొత్తు రాష్ట్రం కోసం. ప్రజల జీవితాల్లో వెలుగు తీసుకురావటం కోసం.

**ప్రజల పట్టాదారు పాసుపుస్తకాలపై సైకో జగన్ ఫోటో ఏంటి? :** మీ తాతలు, తల్లితండ్రులు ఇచ్చిన పట్టాదారు పాసుపుస్తకాలపై సైకో జగన్ బొమ్మ ఏంటి? నేను రాగానే ఇవన్నీ చింపి చెత్తబుట్టలో వేసి రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలిస్తా. జగన్ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తెచ్చారు. మీ భూములు మీ పేరు మీద ఉండవు, పట్టణాల్లో ఉండేవాళ్లు ఈ చట్టంతో మాకేం పని అనుకోవద్దు. మీ ఇంటి పట్టాలు కూడా వేరే వారి పేర్లపై రాసి మీకు తెలియకుండా మీ ఆస్తిని సైకో అమ్ముకుంటాడు. నేను రాగానే ఈ చట్టం రద్దు చేస్తా.

**ఉద్యోగుల సంక్షేమం భాద్యత నాది :** వైసీపీ డబ్బులిస్తున్నా తీసుకోకుండా ఉద్యోగులంతా ఎన్డీయేకు ఏకపక్షంగా ఓట్లేశారు. వాడలు, ఊర్లు అన్నీ ఏకమై వైసీపీకి డిపాజిట్లు రాకుండా చిత్తు చిత్తుగా ఓడించాలి. నేను రాగానే ఉద్యోగులకు ప్రతి నెలా 1 వతేదీనే జీతాలిస్తా. పెండింగ్ డీఏ,టీఏ, జీపీఎఫ్ సాధ్యమైనంత త్వరలో ఇస్తా. ఐఆర్ ఇస్తాం, మెరుగైన పీ ఆర్సీ ఇస్తాం. హెల్త్ స్కీం తెస్తాం, 6 నెలల్లో సమస్య పరిష్కరిస్తా. ఉద్యోగులందరికీ తక్కువ ధరకే ఇంటి స్థలాలిస్తా. పోలీసులకు పెండింగ్ లో ఉన్న సరెండర్ లీవ్ ని సొమ్ము చేసుకునే అవకాశమిస్తా. వీక్లీ ఆఫ్ అమలు చేస్తాం. హోంగార్డుల రూ. 9 వేలు ఉన్న జీతం రూ. 18 వేలు నేనే చేశా. దాన్ని రూ. 25 వేలకు పెంచుతా. పోలీసులు రికట్ మెంట్ లో హోంగార్డులకు రిజర్వేషన్లు ఇస్తాం.

## నాది రాజకీయ కాంక్షా..

● ప్రమాణం చేసి చెప్పగలరా? ● ఆ మాత్రం ఇంగితం లేకుండా నాపై దుష్ప్రచారమా? ● దొంగ ఎప్పుడైనా దొంగనని చెబుతాడా?
● కంటతడి పెట్టిన షర్మిల.. జగన్కు కౌంటర్
● కంటతడి పెట్టుకున్న ● ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



కడప: తాను అడిగిన ప్రశ్నలకు సీఎం జగన్ సూటిగా సమాధానం చెప్పాలని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు, కడప ఎంపీ అభ్యర్థి షర్మిల ( ) డిమాండ్ చేశారు. కడపలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కంటతడి పెట్టుకున్నారు. రాజకీయ కాంక్షతోనే కడపలో పోటీ చేస్తున్నానని జగన్ అంటున్నారు. నన్ను రాజకీయాల్లోకి తెచ్చింది జగనన్న కాదా? జైల్లో ఉన్నప్పుడు నన్ను పాదయాత్ర చేయమన్నది మీరు కాదా? నా భర్త, పిల్లల్ని వదిలేసి వేల కి.మీల మేర పాదయాత్ర చేశా. మీ భవిష్యత్ కోసం నా కాలికి గాయమైనా వెనక్కి తగ్గలేదు. పాదయాత్ర సమయంలో వైకాపా అంతా నా చుట్టే తిరిగింది. నాకే రాజకీయ కాంక్ష ఉంటే వైకాపాను నేను హైజాక్ చేసేదాన్ని కాదా? మీ నుంచి పైసా సాయం కోరినట్టయినా నిరూపించగలరా? మీరు వైఎస్ఆర్ కొడుకునని ఎందుకు మర్చిపోతున్నారు.

### వైకాపా ప్రలోభాల పర్వం..

## మంగళగిరిలో రూ.25కోట్లు సీజ్



మంగళగిరి: పోలింగ్ దగ్గర పడుతున్న వేళ గుంటూరు జిల్లా మంగళగిరిలో ఐటీ శాఖ అధికారులు పెద్ద ఎత్తున దాడులు నిర్వహించారు. నగరానికి చెందిన ప్రముఖ వస్త్ర, వడ్డీ వ్యాపారి నివాసంలో ఆదాయపన్ను శాఖ అధికారులు సోదాలు చేపట్టారు. ఈ దాడిలో సుమారు రూ.25 కోట్ల నగదు, ఇతర విలువైన దస్త్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నగదు అధికార పార్టీకి చెందిన వ్యక్తిదిగా అధికారులు గుర్తించారు.

తిరువూరులో రూ.31లక్షలు..
ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో వైకాపా నాయకుడు దారా శ్రీనివాసరావు ఇంట్లో పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేశారు. ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు సిద్ధంగా ఉంచిన రూ.31లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. తిరువూరు 18వ వార్డు వైకాపా కౌన్సిలర్ నీలిమ భర్త శ్రీనివాసరావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నగదు స్వాధీనం చేసుకుని నిందితుడిపై కేసు నమోదు చేసినట్టు ఏసీపీ ప్రకాశ్బాబు తెలిపారు.

## నేనడిగిన ప్రశ్నలకు జవాబేది జగన్

కడప : ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల కంటతడి పెట్టుకున్నారు. శుక్రవారం కడపలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వైఎస్ షర్మిల మాట్లాడుతూ.. తాను అడిగి ప్రశ్నలకు సమాధానం చెప్పాలంటూ తన సోదరుడు, సీఎం వైయస్ జగన్ను ఆమె డిమాండ్ చేశారు. తాను రాజకీయ కాంక్షతోనే కడపలో పోటీ చేస్తున్నానని జగన్ అంటున్నారన్నారు. తనను రాజకీయాల్లోకి తీసుకు వచ్చింది ఈ జగనే కాదా? అని గుర్తు చేశారు. మీరు జైల్లో ఉన్నప్పుడు తనను పాదయాత్ర చేయమంది మీరు కాదా? అని జగన్ను ఈ సందర్భంగా నిలదీశారు. తన భర్త, పిల్లలను వదిలేసి.. వేలాది కిలోమీటర్ల మేర పాదయాత్ర చేశానని షర్మిల ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. మీ భవిష్యత్తు కోసం.. తన కాలికి గాయమైనా వెనక్కి తగ్గలేదని తెలిపారు. పాదయాత్ర సమయంలో వైసీపీ అంతా తన చుట్టునే తిరిగిందని పేర్కొన్నారు. జగన్ చెబుతున్నట్లు తనకే రాజకీయ కాంక్ష ఉంటే.. వైసీపీని అప్పుడే హైజాక్ చేసేదానినని షర్మిల చెప్పారు. మీ నుంచి పైసా సాయం అశించినట్లు మీరు నిరూపించగలరా? అంటూ వైయస్ జగన్కు ఆమె సూటిగా సవాల్ విసిరారు. అయినా మీరు వైయస్ఆర్ కొడుకునని మరిచిపోతున్నారన్నారు. ప్రపంచంలో రాజకీయ విభేదాలు ఉన్నవాళ్లు చాలా మంది ఒకే కుటుంబంలో ఉన్నారని ఈ సందర్భంగా వైయస్ షర్మిల గుర్తు చేశారు. అదే విధంగా వేర్వేరు పార్టీలో ఉండి ఒకే కుటుంబంలో కొనసాగుతున్నవారు చాలా మంది ఉన్నారని వివరించారు.

## జగన్ రెడ్డి అధికారంలోకి వస్తే..

# మీ భూమి మీది కాదు

● గన్నవరం పిల్లసైకో తిన్నింటి వాసాలు లెక్కపెట్టేవాడు ● కూటమి మ్యానిఫెస్టో కళకళలాడుతోంది ● గన్నవరం ప్రజలు వీరోచితంగా పోరాడారు ● పోలవరం కాలువల్లో మట్టి దొంగతనం చేసిన నీచులు వైసీపీ నాయకులు ● జగన్ రెడ్డి అవినీతి సొమ్మును తిరస్కరించిన ఉద్యోగుల చైతన్యం బ్రహ్మాండం ● గన్నవరం ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు

గన్నవరం నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : మే నెలలో సైతం వరుణ దేవుడు మనల్ని కరుణించాడు. అనుమానం లేదు. గెలుపు మనదే. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కార్యకర్తలు వర్షాన్ని, ఎండలను లెక్క చేయకుండా కూటమి గెలుపు కోసం కృాఎషి చేస్తున్నారు. వరుణ దేవుడు మీ సంకల్పం చూసి భయపడుతున్నాడు. గెలుపే ధ్యేయంగా పనిచేస్తున్న మిమ్మల్ని నా గుండెల్లో పెట్టుకుంటా.

**గన్నవరం పిల్లసైకో తిన్నింటి వాసాలు లెక్కపెట్టేవాడు**
చివరి గడియకు వచ్చాం. మూడు రోజుల్లో ఎన్నికలు ముగియనున్నాయి. తాడేపల్లి ప్యాలెస్ లో ఒక పెద్ద సైకో ఉన్నాడు. గన్నవరంలో ఒక పిల్లసైకో ఉన్నాడు. ఈ పిల్ల సైకో తిన్నింటి వాసాలు లెక్క పెట్టేవాడు. కబడ్ధార్ గుర్తుపెట్టుకోవాలి. రాజకీయ రౌడీలను తుంగలో తొక్కేస్తాం. యార్లగడ్డ వెంకట్రావు చదువుకున్న వ్యక్తి. రాజకీయాలను ఆసరా చేసుకోలేదు. తెలివి తేటలతో అమెరికా వెళ్లి సంపద సృాష్టించిన వ్యక్తి. ఇక్కడ పిల్లసైకో రౌడీ యిజం, భూకబ్జాలతో డబ్బులు సంపాదించాడు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, నేను ప్రజల గెలవాలని ఆకాంక్షిస్తున్నాం. రాష్ట్రం నిలబడాలి. మీ పిల్లల భవిష్య త్తు వెలగాలి. ఆ ఆలోచన కోసమే పనిచేస్తున్నాం. ఎక్కడకు వెళ్లిన ప్రజలు బ్రహ్మండంగా స్వాగతం పలుకుతున్నారు. వైసీపీకి డిపాజిట్లు కూడా రావు. చరిత్రలో మీరు చూడని విధంగా పిల్ల సైకో ఓడిపోబోతున్నాడు. ఎగిరెగిరి పడ్డావ్...నా దగ్గర తోక జాడిస్తే..తోక కత్తిరిస్తాం..కాని ఎవరిని వదిలిపెట్టం.

**కూటమి మ్యానిఫెస్టో కళకళలాడుతోంది**
నవరత్నాలుతో ప్రజలను నవమోసాలు చేశాడు జగన్ రెడ్డి. అందుకే మనం సూపర్ సిక్స్ ఇచ్చాం. మన ఎన్నికల మ్యానిఫెస్టో ముందు జగన్ రెడ్డి మ్యానిఫెస్టో వెలవెలబోయింది. మనది కళకళలాడింది. కూటమి మ్యానిఫెస్టో హామీలను తప్పకుండా అమలు చేసే బాధ్యత మాది. ఆడబిడ్డలు సైతం వర్షాన్ని లెక్కచేయకుండా మీటింగ్ కు వచ్చారు. ఇది నేను ఎన్నడూ మరిచిపోలేను. నా గెండెల్లో పెట్టుకుంటాను. గన్నవరం తెలుగుదేశం పార్టీకి కంచుకోట. ఇక్కడ 9 సార్లకు గాను 8 సార్లు గెలిచింది తెలుగుదేశమే. యార్లగడ్డ గెలుపు రాసుకోండి.

**గన్నవరం ప్రజలు వీరోచితంగా పోరాడారు**
తెలుగుదేశం పార్టీ ఆఫీసుకు నుప్పు పెట్టినప్పుడు, నన్ను జైల్లో పెట్టినప్పుడు మీరు వీరోచితంగా పోరాడారు. త్యాగాలు చేశారు. ఒక క్రమశిక్షణ కలిగిన సైన్యం మాదిరి ముందుకు పోతున్నారు. కూటమి మ్యానిఫెస్టోను ఇంటింటి తీసుకెళ్లండి. ఆడబిడ్డలను ఆదుకునే పార్టీ తెలుగుదేశం. ప్రతీ ఆడబిడ్డకు నెలకు రూ.1500 ఇస్తాం. తల్లికి వందనం కింద ఎంతమంది బిడ్డలుంటే అంతమందికి ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15 వేలు ఇస్తాం. ధరలు పెరిగాయి. పెట్రోలు, డీజిల్, నిత్యవసర వస్తువుల ధరలు పెరిగాయి. ఎన్నికల ముందు గుద్దులు..తర్వాత గుద్దులు గుద్దిన దుర్మార్గుడు జగన్ రెడ్డి. ఆడబిడ్డలు ఆనందం లేరు. అందుకే మూడు ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు ఇచ్చే బాధ్యత నాది. ఆడబిడ్డలు గన్నవరం నుంచి ఎక్కడికీ వెళ్లాలన్నా, మీ పుట్టిళ్లకు పోవాలన్నా..ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా వెళ్లండి. బేషజాలు లేకుండా వెళ్లండి..సురక్షితంగా తిరిగి మీ ఇళ్లకు చేర్చే బాధ్యత నాది పవన్ కళ్యాణ్ ది. దోపిడీ రాజ్యం నడుస్తోంది. మద్యం, ఇసుకలో దోచేశారు. పోలవరం కాలువల్లో మట్టి దొంగతనం చేసిన నీచులు వైసీపీ నాయకులు. కొండల్ని తవ్వేసిన అనకొండలు వారు. భూ కబ్జాలు పెరిగాయి.

**జగన్ రెడ్డి అధికారంలోకి వస్తే..మీ భూమి మీది కాదు**
మీ పట్టాదారు పాస్ పుస్తకాలపై కూడా జగన్ ఫోటో వేసుకున్నాడు. భూమి మీదా? జగన్ రెడ్డిదా? మీ భూమిపై ఆయన ఫోటో ఎందుకు? మీ తాతలు, తండ్రులు ఇచ్చిన భూమి పత్రాలపై జగన్ రెడ్డి బొమ్మలున్న ఈ పాస్ పుస్తకాలను ఏం చేయాలి. చించి చెత్తబుట్టలో వేయాలా వద్దా? జగన్ రెడ్డి అధికారంలోకి వస్తే మీ భూమి మీకు కాకుండా పోతుంది. ఒరినల్ పత్రాలు జగన్ రెడ్డి వద్ద పెట్టుకుని మీకు జెరాక్సు కాపీలు ఇస్తానంటున్నాడు. అవి నాలుక గీసుకోవడానికి కూడా పనికిరావు. సాక్షికి గుమస్తా..రాష్ట్రానికి సలహాదారుడైన సజ్జల ఏదైనా చేస్తానంటున్నాడు. మీ భూమి పత్రాలపై ఒక గుమస్తాను పెత్తనం ఏంటి?. ఆ గుమస్తా మీ పత్రాలకు భద్రత కల్పిస్తాడంట. గుమస్తాలు సలహాదారులైతే ఇలాంటి నిర్ణయాలే తీసుకుంటారు. మన ఆస్తిపై జగన్ రెడ్డి పెత్తనం ఏంటి? ఆస్తులు కొట్టేయడానికి ఇదో కొత్తమార్గం. ల్యాండ్ టైటిలింగ్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ ను జగన్ రెడ్డే నామినేట్ చేస్తాడు. ఆయన చెప్పిందే ఫైనల్. మీ భూములపై న్యాయం చెప్పేందుకు కోర్టులకు కూడా హక్కు లేదంట. దీనిపై జగన్ రెడ్డి ఏం సమాధానం చెబుతారు. నేడు మీ భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు, 10/1 అండంగల్, ఈసీలు ఉన్న జగన్ రెడ్డి సైకోలు భూములను కొట్టేస్తున్నారు. ఇవన్నీ లేకపోతే రేపు మీరేమవుతారు.





## కారు షెడ్డుకు పోయింది..
# మళ్లీ రాదు: సీఎం రేవంత్ రెడ్డి

షాద్నగర్: హైదరాబాద్కు వచ్చే పెట్టుబడులు గుజరాత్కు తరలించుకుపోవాలనేది భాజపా కుట్ర అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంతడ్డి విమర్శించారు. అభివృద్ధి జరగాలన్నా.. ప్రాజెక్టులు పూర్తి కావాలన్నా.. రాష్ట్రం ప్రశాంతంగా ఉండాలని చెప్పారు. ఉత్తర్ప్రదేశ్లో ఉన్న మతకలహాల వల్లే ఆ రాష్ట్రానికి పెట్టుబడులు రావడం లేదన్నారు. మహబూబ్నగర్ జిల్లా షాద్నగర్లో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర బహిరంగ సభలో రేవంత్ ప్రసంగించారు. హైదరాబాద్కు ఓఆర్ఆర్, విమానాశ్రయం, పరిశ్రమలను గత కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకొచ్చిందని గుర్తు చేసిన రేవంత్.. అవన్నీ వచ్చాకే రంగారెడ్డి జిల్లాలో భూముల ధరలు అమాంతం పెరిగాయన్నారు. మత కలహాలు లేవు కాబట్టే హైదరాబాద్ ఖ్యాతి అంతర్జాతీయంగా పెరిగింది. గుజరాత్ కంటే హైదరాబాద్ ఖ్యాతి పెరగడంతో దానిని తగ్గించేందుకు కుట్రలు చేస్తున్నారు. మతచిచ్చు పెట్టి శాంతిభద్రతలు చెడగొట్టాలని చూస్తున్నారు. భాజపా వాళ్ల మాటలు నమ్మి రాష్ట్రాన్ని ఆగం చేసుకోవద్దు.

ఎయిర్పోర్టు వరకు మెట్రో తెస్తా. ఆ తర్వాత షాద్నగర్ వరకు విస్తరిస్తా. ముదిరాజ్లను బీసీ-ఏలో చేర్చేందుకు కృషి చేస్తాం. పాలమూరు బిడ్డకు, ఢిల్లీ సుల్తాన్లకు మధ్య జరుగుతున్న పోరు ఇది. షెడ్డుకు పోయిన కారు.. మళ్లీ తిరిగిరాదని చెప్పాను. కారు తుప్పుపట్టిపోయినందువల్లే.. కేసీఆర్ బస్సెక్కి తిరుగుతున్నారు అని రేవంత్ వ్యాఖ్యానించారు.

# తెలంగాణలో బిజెపి కాషాయం జెండానే

- మోదీ గ్యారంటీ అంటే దేశ భద్రత ● అభివృద్ధికి గ్యారంటీ: పాలమూరు సభలో ప్రధాని ● తెలంగాణ అభివృద్ధికి లక్షల కోట్లు నిధులు ఇచ్చాం ● అయినా పాలమూరు వెనుకబడిన ప్రాంతంగానే ఉందని ఆవేదన ● వలసలు ఆగిపోవాలంటే బీజేపీ అభ్యర్థుల్ని గెలిపించాలి ● ఆర్ ట్యాక్స్ అంటూ నేను ఎవరి పేరు చెప్పకపోయినా ముఖ్యమంత్రి మాట్లాడుతున్నారు ● కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక డబుల్ ఆర్ ట్యాక్స్పై చర్చ జరుగుతుంది. ● తెలంగాణ ఆర్ ట్యాక్స్... ఢిల్లీ ఆర్ ట్యాక్స్ అని విమర్శ ● ఆర్ ట్యాక్స్ అంటే ఇక్కడ రజాకార్ ట్యాక్స్ ● తెలంగాణలో ఎక్కడకు వెళ్లినా బీజేపీకి ఓటేస్తామని చెబుతున్నారని వెల్లడి ● మీ సంపదను లాక్కునే వారు కావాలా? అని ప్రధాని మోదీ ప్రశ్న



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక డబుల్ ఆర్ ట్యాక్స్పై చర్చ సాగుతోందని ఒక ఆర్ తెలంగాణ అయితే, రెండో ఆర్ ఢిల్లీది అని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. తాను ఎవరి పేరు చెప్పకపోయినప్పటికీ ముఖ్యమంత్రి (రేవంత్ రెడ్డి) వచ్చి వివరణ ఇస్తున్నారని తెలంగాణ ఆర్ అంటే రజాకార్ అని పేర్కొన్నారు. ఈ డబుల్ ఆర్ కలిసి హైదరాబాద్ను, తెలంగాణను ఏటీఎం చేసేశారని ఆరోపించారు. రజాకార్ ట్యాక్స్ ఎలా ఉంటుందో పాతబస్తీకి వెళితే తెలుస్తుందన్నారు. ఎల్బీ స్టేడియంలో జరిగిన బీజేపీ భాగ్యనగర్ జనసభలో ప్రధాని పాల్గొన్నారు. అందరికీ అక్షయ తృతీయ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తనకు హైదరాబాద్ చాలా ప్రత్యేకమని చెప్పారు. తెలంగాణలో ఎక్కడకు వెళ్లినా బీజేపీకి ఓటేస్తామని చెబుతున్నారు. తెలంగాణలో ఎక్కడకు వెళ్లినా ఒక్కటే మాట వినిపిస్తోందని... బీఆర్ఎస్ వద్దు... కాంగ్రెస్ వద్దు... మజ్లిస్ వద్దు... బీజేపీకి మాత్రమే ఓటు వేస్తామని చెబుతున్నారన్నారు. 140 కోట్లమంది సంకల్పం గెలుస్తుందన్నారు. జూన్ 4న దేశం గెలుస్తుందని వ్యాఖ్యానించారు. ట్రిపుల్ తలాక్ను, ఆర్టికల్ 370ని వ్యతిరేకించిన వారు జూన్ 4న ఓటమి చవిచూడటం ఖాయమన్నారు. ఉద్యోగం, స్టార్టప్స్, పరిశ్రమలు ఇదీ మోదీ ట్రాక్ రికార్డ్ అన్నారు. కానీ లూటీ చేయడం, సంతృప్తిస్త రాజకీయాలు, వారసత్వం ఇవీ కాంగ్రెస్ ట్రాక్ రికార్డ్ అని ఎద్దేవా చేశారు.

కాంగ్రెస్ హయాంలో దిల్సుఖ్ నగర్ వరుస బాంబు పేలుళ్లు అందరికీ గుర్తున్నాయన్నారు. ఢిల్లీలో బలమైన ప్రభుత్వం వచ్చాకే బాంబు పేలుళ్లు ఆగిపోయాయయన్నారు. కాంగ్రెస్ హయాంలో ఎక్కడకు వెళ్లాలన్నా భయపడే పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు అలాంటి పేలుళ్లు జరుగుతున్నాయా? అని ప్రశ్నించారు. ఈ బాంబు పేలుళ్లు బీజేపీ ప్రభుత్వం వచ్చాక ఆగిపోయాయని పేర్కొన్నారు.



అందుకే మోదీని తొలగించాలని చాలామంది కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. దేశం ఉగ్రవాదుల చేతుల్లోకి వెళ్లకూడదన్నారు. తెలంగాణకు పసువు బోర్డు ఇచ్చింది బీజేపీయే అన్నారు.

**మీ సంపదను లాక్కునే వారు కావాలా?**

మీ సంపదను లాక్కునే వారు మీకు కావాలా? మీ సంపదను కాపాడేవారు కావాలా? ఎంచుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడమంటే మళ్లీ పాతరోజులను కావాలని కోరుకున్నట్లే అన్నారు. యువరాజుకు ట్యూషన్ చెప్పే ఓ నేత రామనవమి చేసుకోవడం తప్పని చెప్పారని... రాముడికి పూజ చేయడం తప్పా? దేశద్రోహమా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఇవీ భారతదేశ సిద్ధాంతాలు**

భారతదేశ సిద్ధాంతం అందరి సౌభాగ్యం... బుద్ధం శరణం గచ్ఛామి... మానవ సేవే మాధవ సేవ... జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపీ గరీయసీ, బలమైన ప్రజాస్వామ్యమని వెల్లడించారు. కాంగ్రెస్ మోడల్ అంటే ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లను తగ్గించి ముస్లింలకు మతపరమైన రిజర్వేషన్లు ఇవ్వడమని మండిపడ్డారు. కాంగ్రెస్ భారతదేశ సిద్ధాంతానికి వ్యతిరేకంగా ముందుకు సాగుతోందన్నారు. పాలమూరులో జరిగిన బహిరంగ సభలో మోడీ మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధికి లక్షల కోట్లు నిధులిచ్చామని వెల్లడి. అయినా పాలమూరు వెనుకబడిన ప్రాంతంగానే ఉందని ఆవేదన

**వలసలు ఆగిపోవాలంటే బీజేపీ అభ్యర్థుల్ని గెలిపించాలని కోరిన మోదీ :** మోదీ గ్యారంటీ అంటే దేశ భద్రత, సామాజిక భద్రతకు, అభివృద్ధికి గ్యారంటీ అని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. మోదీ గ్యారంటీ అంటే ప్రపంచంలో భారత్ గౌరవం పెంపొందించేందుకు, మూడు కోట్ల పేదలకు ఇళ్లు నిర్మించేందుకు ఇస్తున్న గ్యారంటీ మోదీ గ్యారంటీ అని తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లాలోని మహబూబ్ నగర్ లో ఆయన ఎన్నికల ప్రచార సభలో పాల్గొని మాట్లాడారు.

తన పదేళ్ల పాలనలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందని దేశంతో పాటు తెలంగాణ కూడా అభివృద్ధి చెందాలని కొన్ని లక్షల కోట్ల రూపాయలను నిధులుగా ఇచ్చామని ప్రధాని తెలిపారు. అయితే పాలకుల అవినీతి వల్ల ఆ డబ్బుల్ని బీఆర్ఎస్ నేతలు నొక్కేశారని ప్రధాని మోదీ మండిపడ్డారు. అనేక హామీలిచ్చి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, అయితే ప్రభుత్వం ఏర్పాటు చేశాక ప్రజలకిచ్చిన హామీలను గాలికొదిలేశారని విమర్శించారు. రాష్ట్రంలో మార్పుకోసం బీఆర్ ఎస్ ను గద్దె దించి కాంగ్రెస్ కు పట్టం కట్టారని అయితే కాంగ్రెస్ పార్టీ కూడా బీఆర్ ఎస్ కు జిరాక్స్ కాపీలా ఉందని ఎద్దేవా చేశారు.



## నా జిల్లాలో
# నన్ను అవమానిస్తారా?

- నా చరిత్ర తెలుసుకో ప్రధాని మోదీపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం
- డీకే అరుణను పక్కన పెట్టుకొని నన్ను అవమానిస్తారా?
- పాలమూరు ప్రజల్ని, నా కుటుంబాన్ని, నా కార్యకర్తల్ని అవమానించినట్లే
- దేవుడి పేరు మీద బిచ్చమెత్తుకొని ఓట్లు అడుక్కుంటున్నారని ఆగ్రహం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: డీకే అరుణను పక్కన పెట్టుకొని నా జిల్లాకు వచ్చి నన్ను అవమానిస్తావా? ఇది నీకు న్యాయమా? ధర్మమా? డీకే కుటుంబం చరిత్ర నా చరిత్ర తెలుసుకో అని ప్రధాని నరేంద్రమోదీని ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. షాద్ నగర్లో ఆయన రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డీకే అరుణను ప్రజలు గుర్తుపట్టడానికి కారణం కాంగ్రెస్సే అన్నారు. కానీ ఈరోజు ఆమె కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడుస్తా అంటున్నారని మండిపడ్డారు. ప్రధాని మోదీ డీకే అరుణను నమ్ముకొని తనను విమర్శిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నారాయణపేటకు వచ్చిన ప్రధాని మోదీ మనకు ఎలాంటి హామీ ఇవ్వలేదన్నారు. జిల్లాకు వచ్చి ఏమైనా నిధులు, ప్రాజెక్టులు ప్రకటిస్తారని ఆశించానని.. కానీ ఇవ్వలేదన్నారు. ఈ ఎన్నికలు ఆషామాషీ కాదన్నారు. పదేళ్లలో ఏమీ ఇవ్వనందుకు ప్రధాని మోదీ పాలమూరుకు వచ్చి క్షమాపణలు చెబుతాడని భావించానని కానీ అలా జరగలేదన్నారు. పైగా తనను విమర్శించారన్నారు. తాను కష్టపడి కిందిస్థాయి నుంచి ముఖ్యమంత్రిగా ఎదిగానన్నారు.

అలాంటి తనను 'నా జిల్లాకు వచ్చి అవమానిస్తావా?' అని ప్రధానిపై మండిపడ్డారు. ఇక్కడి ప్రజలను డీకే కుటుంబం గురించి అడగండి... తన గురించి అడగండని ప్రధానికి సూచించారు. తన చరిత్ర గురించి ఎవరైనా తప్పుగా చెబితే షాద్ నగర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ముక్కు నేలకు రాస్తానని సవాల్ చేశారు. డీకే కుటుంబం గురించి చెబితే నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలకు మోదీ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తనపై ఆషామాషీగా విమర్శలు చేస్తారా... మీ గౌరవానికి, హోదాకు మంచిది కాదని ప్రధానికి హితవు పలికారు. పాలమూరు జిల్లాకు వచ్చి తనను విమర్శించడమంటే తనను ఈ సీఎం పీఠంపై కూర్చోబెట్టిన కార్యకర్తలను అవమానించినట్లేనన్నారు. నా పాలమూరు బిడ్డలను... నా కుటుంబ సభ్యులనూ అవమానించినట్లే అన్నారు. 'మీరు ఈ దేశ ప్రధాని.. ఆరోపణ చేసే సమయంలో అన్నీ చూసుకోవాలి. అందరి చరిత్ర చూడాలి.. కనుక్కోండి' అని పేర్కొన్నారు. తులసివనం వంటి పాలమూరులో గంజాయి మొక్క వంటి గడీల పాలన కలిసిందన్నారు.

**బీఆర్ఎస్ కార్యకర్తలకు విజ్ఞప్తి :** బీఆర్ఎస్ కార్యకర్తలారా... కవిత బెయిల్ కోసం కేసీఆర్ బీజేపీ వద్ద మిమ్మల్ని తాకట్టు పెడుతున్నారని తెలుసుకోవాలని సూచించారు. చీకటి అయితే వాడే వీడు... వీడే వాడు... బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అని విమర్శించారు. ఇంకా ఎన్నాళ్లు ఈ దగాకోరు రాజకీయాలు చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**దేవుడి పేరు మీద బిచ్చమెత్తుకొని ఓట్లు అడుక్కుంటున్నారు :** బీజేపీ వాళ్లు దేవుడి పేరు మీద బిచ్చమెత్తుకొని ఓట్లు అడుక్కుంటున్నారని విమర్శించారు. దేవుడు గుడిలో ఉండాలి... భక్తి గుండెల్లో ఉండాలని పునరుద్ఘాటించారు. అలాంటి వాడే అసలైన హిందువు అని... మతసామరస్యాన్ని కాపాడుతాడన్నారు. కానీ దేవుడిని తీసుకువచ్చి షాద్ నగర్ బస్టాండ్లో పళ్లెంలో పెట్టినవాడు హిందువు ఎలా అవుతాడు? అని ప్రశ్నించారు. బీజేపీ ఇక్కడ మతవిద్వేషాలు రెచ్చగొట్టి... ఆరేడు ఎంపీలు గెలిస్తే... మళ్లీ తెలంగాణలో చిచ్చు పెడితే పెట్టుబడులు ఎలా వస్తాయి? మన బతుకులు ఏం కావాలి? మన రాష్ట్రాన్ని సర్వనాశనం చేసుకుందామా? అని ప్రశ్నించారు. 70 ఏళ్ల తర్వాత మళ్లీ మహబూబ్ నగర్ జిల్లా బిడ్డకు ముఖ్యమంత్రి పదవి దక్కిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పాలమూరు జిల్లా ప్రాజెక్టులు పూర్తి కాలేదన్నారు. సమైక్యాంధ్ర పాలకులు పాలమూరు ప్రాజెక్టులను పడావు పెట్టారని విమర్శించారు. సమైక్య పాలకుల కంటే పాలమూరుకు కేసీఆర్ ఎక్కువ అన్యాయం చేశారని విమర్శించారు.



# కేజ్రీవాల్కు మధ్యంతర బెయిల్

- బెయిల్ మంజూరు చేసిన సుప్రీంకోర్టు ● కేజ్రీవాల్ అభ్యర్థనను ఈడీ వ్యతిరేకించడంపై ధర్మాసనం అసహనం ● ఏడాదిన్నర నుంచి ఈ కేసులో దర్యాప్తులో ఏం చేసారని నిలదీత ● బెయిల్ ఇచ్చినా, ఇవ్వకున్నా పరిస్థితిలో మార్పేమీ ఉండదని వ్యాఖ్య

ఢిల్లీ: లోక్సభ ఎన్నికల వేళ ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కు భారీ ఊరట లభించింది. మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసు )లో సుప్రీంకోర్టు ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఎన్నికల ప్రచారం నేపథ్యంలో ఆయనకు జూన్ 1 వరకు బెయిల్ ఇస్తున్నట్లు సర్వోన్నత న్యాయస్థానం తెలిపింది. రూ.50వేల పూచీకత్తు, అంతే మొత్తానికి ఒకరి ష్యూరిటీపై ఈ బెయిలిచ్చింది. కేజ్రీవాల్కు జూన్ 5వ తేదీ వరకు (ఎన్నికల ఫలితాల మరుసటిరోజు) మధ్యంతర బెయిల్ ఇవ్వాలంటూ సీఎం తరఫు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ చేసిన అభ్యర్థనను ధర్మాసనం తిరస్కరించింది. జూన్ 2న ఆయన లొంగిపోయి తిరిగి జైలుకు వెళ్లాలని ఆదేశించింది. ఈ సందర్భంగా కొన్ని షరతులు విధించింది. సీఎం కార్యాలయానికి గానీ.. ఢిల్లీ సచివాలయానికి గానీ వెళ్లొద్దని సూచించింది. మద్యం కేసులో తనపై వచ్చిన అభియోగాల గురించి కూడా మాట్లాడొద్దని స్పష్టం చేసింది. కేసుకు సంబంధించిన అధికారిక ఫైళ్లను చూడొద్దని, సాక్షులతో మాట్లాడొద్దని తెలిపింది. తీర్పు అనంతరం సీఎం తరఫు న్యాయవాదులు మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంపై కోర్టు ఎలాంటి ఆంక్షలు విధించలేదని తెలిపారు. నేటి సాయంత్రంలోగా కేజ్రీవాల్ జైలు నుంచి విడుదల కానున్నట్లు తెలుస్తోంది.

మరోవైపు, కేజ్రీవాల్ అభ్యర్థనను ఈడీ వ్యతిరేకించగా కోర్టు అసహనం వ్యక్తంచేసింది. ఎన్నికల ప్రచారం కారణంతో ఆయనను విడుదల చేయడం సరికాదని దర్యాప్తు సంస్థ కోర్టుకు విన్నవించింది. దీనికి ధర్మాసనం స్పందిస్తూ.. ఏడాదిన్నర నుంచి ఈ కేసులో దర్యాప్తు చేస్తున్నారు. కానీ మార్చిలో ఆయనను అరెస్టు చేశారు. ఇప్పుడు ఈ 21 రోజులు ఆయనకు బెయిల్ మంజూరు చేసినంత మాత్రాన పెద్దగా తేడా ఏం ఉండదు అని వ్యాఖ్యానించింది. మద్యం కుంభకోణం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై మార్చి 21న కేజ్రీవాల్ను ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అంతకుముందు ఈ కేసులో విచారణకు రావాలంటూ దర్యాప్తు సంస్థ తొమ్మిదిసార్లు సమన్లు జారీ చేసింది. వాటికి స్పందించకపోవడంతో అదుపులోకి తీసుకుంది. ప్రస్తుతం ఆయన తిహాడ్ జైలులో జ్యుడీషియల్ కస్టడీలో ఉంటున్నారు.

ఇదిలాఉండగా.. తన అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దానిపై విచారణ ఆలస్యమవుతుండటంతో ఎన్నికల కోసం మధ్యంతర బెయిల్ ఇవ్వాలని అభ్యర్థించారు. దీనిపై ఇటీవల విచారణ జరిపిన న్యాయస్థానం.. ఇది అసాధారణ పరిస్థితి. అరవింద్ కేజ్రీవాల్ ప్రజలు ఎన్నుకున్న ఓ ముఖ్యమంత్రి. తరచూ నేరాలు చేసే వ్యక్తి కాదు. లోక్సభ ఎన్నికలు ఐదేళ్లకోసారి వస్తాయి. పార్టీ అధినేతగా ఆయన ప్రచారం చేయాల్సిన అవసరం ఉంది అని వ్యాఖ్యానించింది. అయితే, ఒకవేళ మధ్యంతర బెయిల్పై విడుదలైతే సీఎంగా బాధ్యతలు నిర్వర్తించకూడదని తెలిపింది. ఫైళ్లపై ఎలాంటి సంతకాలు చేయొద్దని సూచించింది. అలా చేస్తే ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా ఉంటుందని తెలిపింది.

## ప్రజాస్వామ్యం
# ప్రమాదంలో పడింది

- భాజపా పాలనలో ఎంపీలకు నిరసన తెలిపే హక్కు కూడా లేదు ● పార్లమెంట్లో విపక్ష ఎంపీలు మాట్లాడితే వెంటనే సస్పెన్షన్ ● మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి విమర్శలు



హైదరాబాద్: గత పదేళ్లలో ఎంపీలకు నిరసన తెలిపే హక్కు కూడా లేదని మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి విమర్శించారు. పార్లమెంట్లో విపక్ష ఎంపీలు మాట్లాడితే వెంటనే సస్పెండ్ చేశారని దుయ్యబట్టారు. హైదరాబాద్లో ఏర్పాటుచేసిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి మాట్లాడారు. ఆధారాలు, చార్జిషీట్, విచారణ లేకుండానే విపక్ష నేతలను జైల్లో పెట్టారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి, మంత్రుల స్థాయి నేతల పరిస్థితే ఇలాఉంటే.. సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ప్రతిపక్షాలనే కాకుండా మీడియా సంస్థలను కూడా బెదిరించారని ఆక్షేపించారు. ప్రభుత్వాన్ని నిలదీస్తే.. ఈడీ, సీబీఐ, ఐటీ సంస్థలను పంపించి బెదిరించారు. సాక్షాత్తూ సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ప్రెస్మీట్ పెట్టి పరిస్థితి ఎలా ఉందో వివరించారు. భాజపా పాలనలో ప్రజాస్వామ్యం, వాక్స్వేచ్ఛ ప్రమాదంలో పడింది. ఆర్థిక విధానాల్లోనూ మోదీ సర్కార్ పూర్తిగా విఫలమైంది. 70 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగం 40 శాతానికి పెరిగింది. నిత్యావసర ధరలు విపరీతంగా పెరగడంతో పేదలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్నారు. కానీ, అన్నదాతలు తీవ్రంగా నష్టపోయారు. రైతుల ప్రయోజనాలకు విరుద్ధంగా నల్ల సాగుచట్టాలు తెచ్చారు. కొన్ని నెలలపాటు రైతులు తీవ్రమైన ఆందోళన చేశాక.. వాటిని రద్దు చేశారు. కేంద్ర ప్రభుత్వంలో 30 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే భర్తీ చేయలేదు. అగ్నివీర్ పథకం దేశ రక్షణకు ప్రమాదకరం. గతంలో ఏ ప్రధాని కూడా మోదీ అంతలా దిగజారి మాట్లాడలేదు. పదేళ్లలో ఏం చేశారో చెప్పడం లేదు. మళ్లీ గెలిస్తే ఏం చేస్తారో చెప్పటం లేదు. మోదీ సర్కార్ తెలుగు రాష్ట్రాలకు గత పదేళ్లుగా ఇచ్చిందేమీ లేదు. తెలంగాణ, ఏపీ మధ్య బుల్లెట్ రైలు ఉండాలని కేంద్రాన్ని ఎన్నోసార్లు కోరాను. అసలు దాని గురించి ప్రస్తావనే లేదు. భాజపా నేతలకు తెలంగాణలో ఓట్లు అడిగే అర్హత కూడా లేదు అని ఉత్తమ్ అన్నారు.

# ఖర్గే లేఖపై ఈసీ ఆగ్రహం

- పోలింగ్ డేటాపై ఆరోపణలు నిరాధారం ● పోలింగ్ డేటాలో వైరుధ్యాలు ఉన్నాయంటూ ఖర్గే ఆరోపణలు ● ప్రజలను గందరగోళానికి గురిచేసేందుకు ఇలాంటి ఆరోపణలన్న ఈసీ





ఢిల్లీ: సార్వత్రిక సమరానికి సంబంధించి ఎన్నికల సంఘం విడుదల చేసిన పోలింగ్ డేటా లో వైరుధ్యాలు ఉన్నాయంటూ ఇటీవల ఆరోపణలు వచ్చాయి. దీనిపై విపక్ష ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల నేతలకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఇటీవల లేఖ రాశారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం కోసం ఆ వైరుధ్యాలకు వ్యతిరేకంగా గళమెత్తాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సంఘంపై విశ్వసనీయత పడిపోయిందని, ఆ సంస్థ పూర్తి స్వతంత్రత, జవాబుదారీతనంతో వ్యవహరించేలా చూడటం అత్యావశ్యకమని పేర్కొన్నారు. అయితే, ఈ ఆరోపణలను ఈసీ తీవ్రంగా ఖండించింది. పోలింగ్ డేటాపై కాంగ్రెస్ బాధ్యతారహిత ప్రకటనలు విస్తుగొలుపుతున్నాయి. నిష్పక్షపాతంగా జరుగుతున్న ఎన్నికల నిర్వహణలో గందరగోళం, అడ్డంకులు సృష్టించేందుకు.. ప్రజలను తప్పుదారి పట్టించేందుకే ఇలాంటి నిరాధార ఆరోపణలు చేస్తున్నారు. ఇలాంటి వ్యాఖ్యలు పోలింగ్ ప్రక్రియలో ఓటర్ల భాగస్వామ్యంపై ప్రతికూల ప్రభావం చూపిస్తాయి. ఎన్నికల వ్యవస్థను నిరుత్సాహపరుస్తాయి. ఖర్గే లేఖ అత్యంత అవమానకరం. ఈ ఆరోపణలన్నీ అపోహలే. ఓటింగ్ డేటా సేకరణ, పోలింగ్ శాతం ప్రకటనలో ఎలాంటి లోపాలు జరగలేదు అని ఎన్నికల సంఘం వెల్లడించింది. తొలి, రెండోవిడతల పోలింగ్ తుది వివరాలను ఈసీ ఇటీవల అధికారికంగా విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే, తొలివిడత పోలింగ్ ముగిసిన 11 రోజుల తర్వాత తుది వివరాలను ప్రకటించడంపై విమర్శలు వ్యక్తమయ్యాయి. లోక్సభ ఎన్నికల తుది ఫలితాలను మార్చే ప్రయత్నమే ఇది అంటూ ఖర్గే తన లేఖలో ఆరోపించారు.



దీనిపైనా ఈసీ తీవ్రంగా స్పందించింది. పోలింగ్ డేటా వెల్లడిలో ఎలాంటి ఆలస్యం జరగలేదని పేర్కొంది. పోలింగ్ రోజున చెప్పిన దానికంటే వెబ్సైట్లో అప్లోడ్ చేసిన డేటా ఎప్పుడూ ఎక్కువగానే ఉంటుందని తెలిపింది. గత ఎన్నికల్లోనూ ఇలాగే జరిగిందని గుర్తుచేసింది. ఇలాంటి దురుద్దేశ ఆరోపణలతో ప్రజలు, రాజకీయ పార్టీల్లో అనేక సందేహాలు నెలకొంటాయని, అది దారుణమైన పరిస్థితికి దారితీస్తుందని తెలిపింది.



## పాక్ను గౌరవించండి..
# లేదంటే అణుబాంబు వేస్తుంది

- కాంగ్రెస్ నేత మణిశంకర్ అయ్యర్ సంచలన వ్యాఖ్యలు
- పాకిస్థాన్తో భారత్ చర్చలు జరపాలని, తన సైనిక బలాన్ని ఎక్కువగా ప్రదర్శించకూడదని సూచన
- ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీని మరింత అప్రతిష్టపాలు ఖాయమన్న రాజకీయ విశ్లేషకులు

న్యూఢిల్లీ... లోక్సభ ఎన్నికల వేళ మరోసారి కాంగ్రెస్ సీనియర్ నేత నోరుజారారు. మాజీ కేంద్ర మంత్రి మణిశంకర్ అయ్యర్ చేసిన కామెంట్స్ దేశవ్యాప్తంగా మరోసారి వివాదాస్పదంగా మారాయి. దీంతో ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీని మరింత అప్రతిష్టపాలు చేసినట్లైందంటున్నారు రాజకీయ విశ్లేషకులు. పాకిస్థాన్తో భారత్ చర్చలు జరపాలని, తన సైనిక బలాన్ని ఎక్కువగా ప్రదర్శించకూడదని మణిశంకర్ అన్నారు. పాకిస్థాన్ వద్ద అణ్వాయుధాలు ఉన్నాయని, వాటిని భారత్పై ప్రయోగించవచ్చని ఆయన అన్నారు. ఒక యూట్యూబ్ ఛానెల్ వేదికగా మణిశంకర్ అయ్యర్ చేసిన ప్రకటనపై బీజేపీ దుమ్మెత్తిపోసింది. ఒక యూట్యూబ్ ఛానెల్కు ఇంటర్వ్యూ ఇస్తూ, మణిశంకర్ అయ్యర్, పాకిస్తాన్ వద్ద అణుబాంబు ఉంది, అది మన దగ్గర కూడా ఉంది, కానీ ఎవరైనా లాహోర్పై బాంబు వేయాలని నిర్ణయించుకుంటే, వారు ప్రయోగించే అణుబాంబు రేడియేషన్ అమృతసర్ చేరుకోవడానికి 8 సెకన్లు పడుతుంది. ఇది భారీ ప్రభావం చూపుతుంది. అంటూ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మణిశంకర్ అయ్యర్ అభిప్రాయపడ్డారు. మనం వారిని గౌరవిస్తే వారు శాంతియుతంగా జీవిస్తారు, మనం వాటిని తిరస్కరిస్తే, ఎవరైనా పిచ్చివాడిలా భారతదేశంపై బాంబులు వేయాలని నిర్ణయించుకుంటే ఏమి జరుగుతుంది? అంటూ మణి శంకర్ అయ్యర్ హెచ్చరించారు. ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి ఆయర్ ఇలా అన్నారు, విశ్వగురువు కావాలంటే , పాకిస్తాన్తో మన సమస్యలు ఎంత తీవ్రంగా ఉన్నా, వాటి పరిష్కారానికి మనం కష్టపడి పనిచేస్తున్నామని చూపించాలి. కానీ గత 10 ఏళ్లలో ఈ దిశగా ఎటువంటి పని చేయలేదు. అని విమర్శించారు. మణి శంకర్ అయ్యర్ చేసిన ఈ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా దుమారం రేపుతున్నాయి. ముఖ్యంగా భారతీయ జనతా పార్టీ నేతలు తీవ్రంగా తప్పుబడుతున్నారు. దీంతో ఆయన చేసిన వ్యాఖ్యలు పార్టీ వైఖరిని ప్రతిబింబించడం లేదని కాంగ్రెస్ పార్టీ, ఆయన వ్యాఖ్యలకు దూరంగా ఉంది. రాజకీయ పాయింట్లను స్కోర్ చేయడానికి అయ్యర్ పాత ఇంటర్వ్యూను బీజేపీ ఉద్దేశపూర్వకంగా లేపిస్తోందని ఆరోపించింది.

## ఎస్ఐబి మాజీ చీఫ్
# ప్రభాకర్ రావుపై అరెస్ట్ వారెంట్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోన్న ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుపై అరెస్టు వారెంట్ జారీ అయింది. సీఆర్ పీసీ 73 సెక్షన్ కింద ప్రభాకర్ రావుపై అరెస్టు వారెంట్ జారీ చేయాలని పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై విచారణ చేపట్టిన నాంపల్లి కోర్టు అందుకు అనుమతినిస్తూ ఆదేశాలిచ్చింది.

కాగా, ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటివరకు నలుగురు పోలీసు అధికారులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రభాకర్ రావు చాలా కీలకంగా వ్యవహరించినట్లు దర్యాప్తు బృందం గుర్తించింది. ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదు కాగానే ప్రభాకర్ రావు విదేశాలకు పారిపోయారు. ఇప్పటికే ఏ ఎయిర్ పోర్ట్ లో దిగినా పట్టుకునేందుకు వీలుగా పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. ప్రభాకర్ రావును పట్టుకునేందుకు ఇంటర్ పోల్ అధికారులను దర్యాప్తు బృందం సంప్రదించాలంటే కోర్టు అందుకు అనుమతించాల్సి ఉంటుంది.

# ముస్లింలు ఆలోచించి ఓట్లు వేయాలి

- సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో ● బోయినపల్లి వినోద్ కుమార్‌కు మద్దతుగా హరీశ్ రావు ప్రచారం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ కీలక నేత ఎన్నికల ప్రచారంలో పొరపాటున నోరుజారారు. బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్కు మద్దతుగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కార్నర్ మీటింగ్లో మాట్లాడిన ఆయన కాంగ్రెస్కు ఓటేయాలంటూ ఓటర్లను కోరారు. అక్కాచెల్లెళ్లు, అన్నదమ్ముళ్లు, రైతులు, ఎస్సీలు, ఎస్టీలు అందరూ కాంగ్రెస్కు ఓటు వేయాలి అని అన్నారు. బీఆర్ఎస్ అనబోయి పొరపాటున కాంగ్రెస్కు ఓటు వేయాలనడంతో ఇందుకు సంబంధించిన వీడియో క్లిప్పింగ్స్ సోషల్ మీడియాలో వైరల్గా మారాయి.

కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్పై విమర్శలు చేశారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల సమయంలో పొన్నం ప్రభాకర్ ఓటర్ల వద్దకు వెళ్లి చేతులు పట్టుకున్నారని, అధికారంలోకి రాగానే అక్కాచెల్లెమ్మలకు రూ. 2500 ఇస్తానని వాగ్దానం చేశాడని, ఆ హామీ ఏమైందని ఇప్పుడు ప్రశ్నిస్తే చేతులు పైకెత్తారని కరీంనగర్ లోక్సభ అభ్యర్థి పొన్నం ప్రభాకర్పై హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. మొన్ననే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందంటూ పొన్నం ప్రభాకర్ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అక్కాచెల్లెమ్మలను, అవ్వాతాతలను, రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు, నిరుద్యోగులను సైతం మోసం చేసిందని హరీశ్ రావు ఆరోపించారు. ఇక్కడి ముస్లింలు కూడా ఒకసారి ఆలోచించాలని, కాంగ్రెస్ పార్టీ మూడవ స్థానంలో ఉంటుందని అన్నారు. కరీంనగర్లో హస్తం పార్టీ గెలిచే అవకాశమే లేదని, బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ను ఆశీర్వదించాలని ఓటర్లను హరీశ్ రావు అభ్యర్థించారు.

# మా ప్రభుత్వానికి వచ్చే ఇబ్బందేమీ లేదు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాపాడుకునే సత్తా మాకుంది. మేం 11 మందిమి మంచి టీమ్గా పని చేస్తున్నాం. మా ప్రభుత్వానికి వచ్చే ఇబ్బందేమీ లేదు. రేవంత్ సీఎంగా, భట్టి డిప్యూటీ సీఎంగా, మేం మంత్రులుగా కలిసి పనిచేస్తున్నాం. మేమంతా క్రికెట్ టీంలా పనిచేస్తున్నాం అని మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మీట్ ది ప్రెస్లో ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ వ్యవస్థను మోదీ ప్రభుత్వం ధ్వంసం చేసిందని విమర్శించారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి పార్లమెంట్లో ఎక్కువ మంది ఎంపీలను సస్పెండ్ చేసింది బీజేపీ ప్రభుత్వమని.. బిల్లుల మీద కనీసం చర్చ కూడా చేయరన్నారు. దేశాన్ని బనానా రిపబ్లిక్గా మార్చారన్నారు. మరొకసారి మోదీ ప్రధాని అయితే పాకిస్థాన్, రష్యా, నార్త్ కొరియా లాగా దేశం తయారవుతుందని వ్యాఖ్యలు చేశారు. ఈడీ, సీబీఐ, ఇన్కమ్ ట్యాక్స్ కేసులు ప్రతిపక్ష పార్టీల నేతల మీద పెడతారని మండిపడ్డారు. మరోసారి బీజేపీ వస్తే పార్లమెంటరీ డెమోక్రసీ ఉండదన్నారు.

మోదీ ఇచ్చిన ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదన్నారు. మోదీ ప్రభుత్వం ఎస్ఎస్పీకి చట్ట బద్ధత కల్పిస్తామని చెప్పారని.. ఇప్పటి వరకు ఇవ్వలేదని విమర్శించారు. తెలంగాణలో కేంద్ర ప్రభుత్వ స్కీం కింద ఒక్క ఇల్లు కూడా కట్టలేదన్నారు. అగ్నివీర్ దేశ రక్షణకు మంచిది కాదని తెలిపారు. ప్రధాన మంత్రిగా మోదీ దిగజారి మాట్లాడుతున్నారని విరుచుకుపడ్డారు. బీజేపీకి తెలంగాణలో ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు.

పార్లమెంట్ ఎన్నికల తరువాత బీఆర్ఎస్ ఉండదంటూ సంచలన కామెంట్స్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్కు సున్నా సీట్లు వస్తాయని అన్నారు. బీఆర్ఎస్ త్వరలోనే వీఆర్ఎస్ తీసుకుంటుందంటూ సెటైరికల్ కామెంట్స్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను మోదీ ప్రభుత్వం ప్రైవేట్ దళారిలకు అమ్మిందని ఆరోపించారు. ఇరిగేషన్ను కేసీఆర్ సర్వ నాశనం చేశారన్నారు. కాళేశ్వరం విషయంలో జరిగిన తప్పులకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.

# రేవంత్ రెడ్డి నా శిష్యుడే

## ఎర్రబెల్లి దయాకర్ హాట్ కామెంట్స్..



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు ఎర్రబెల్లి దయాకర్ రావు హాట్ కామెంట్స్ చేశారు. వర్ధన్నపేటలో బీఆర్ఎస్) కార్యకర్తల సమావేశానికి హాజరైన ఆయన.. రాష్ట్ర రాజకీయాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వర్ధన్నపేట నియోజకవర్గం జనరల్ కాబోతోందని.. వర్ధన్నపేటకు మళ్లీ తానే వస్తానని అన్నారు. వర్ధన్నపేట దయన్న అడ్డా.. ఇకపై ఇక్కడే ఉంటా.. అంటూ సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తనకు రూ. 100 కోట్లు ఆఫర్ చేశారని.. మంత్రి పదవి కూడా ఇస్తానని చెప్పారన్నారు. అయినప్పటికీ తాను కాంగ్రెస్ పార్టీలో చేరలేదన్నారు. ఇక చేసేది లేక వైఎస్ఆర్ తన వర్ధన్నపేట నియోజకవర్గాన్ని ఎస్సీలకు రిజర్వ్ చేశారని ఎర్రబెల్లి దయాకర్ రావు ఆరోపించారు. మొన్నటి ఎన్నికల్లో తన ప్రత్యర్థి ఏడవటంతో సెంటిమెంట్తో ఆమెను గెలిపించారని ఎర్రబెల్లి పేర్కొన్నారు. అధికారంలో లేకపోయినా కార్యకర్తలను కాపాడుకున్నానని.. ఇప్పుడు కూడా కార్యకర్తలపై ఈగ వాలినా ఊరుకోనని అధికార పార్టీని ఎర్రబెల్లి దయాకర్ హెచ్చరించారు. కాంగ్రెస్ శ్రేణులు తమ కార్యకర్తల్లో ఒక్కరి జోలికి వచ్చినా.. వందమందిని ఉరికిస్తామని సీరియస్ వార్నింగ్ ఇచ్చారు దయాకర్ రావు. కాంగ్రెస్ లీడర్లు బెదిరిస్తే భయపడే స్థితిలో లేమన్నారు. తమ కార్యకర్తల జోలికి వస్తే ఉరికిస్తామని హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి తన శిష్యుడేనని.. ఆయన ఎప్పుడు స్థిరంగా ఉండడని ఎర్రబెల్లి దయాకర్ రావు విమర్శించారు. రేవంత్ రెడ్డి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి సీఎం అయితే.. తాను ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచానని వ్యాఖ్యానించారు. పార్టీ అధినేత కేసీఆర్ తనకో పదవి ఇస్తానంటున్నారని.. ఆ విషయంపై ఆలోచిస్తున్నానని అన్నారు ఎర్రబెల్లి. ఇదే సమయంలో కడియం శ్రీహరిపై తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు దయాకర్ రావు. కడియం శ్రీహరి పెద్ద మోసకారి అని విమర్శించారు. చంద్రబాబును, కేసీఆర్ను కూడా మోసం చేశాడని ఆరోపించారు. కడియం శ్రీహరి విశ్వాసఘాతకుడు అని దుయ్యబట్టారు. ఇక తాను ఎప్పుడూ చంద్రబాబును, ఎన్టీఆర్ను తిట్టలేదని చెప్పారు ఎర్రబెల్లి. తెలంగాణలో సంవత్సరం లోపు అసెంబ్లీ ఎన్నికలు రావడం ఖాయం అని దయాకర్ రావు తన అభిప్రాయం వ్యక్తం చేశారు.

# మోడీతోనే దేశాభివృద్ధి

- మోడీతోనే దేశాభివృద్ధి సాధ్యమని మల్కాజ్‌గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు
- శుక్రవారం మల్కాజ్‌గిరి పార్లమెంట్‌ని
- కుత్బుల్లాపూర్, జగద్గిరిగుట్టలో రోడ్‌షోలో పాల్గొన్న ఈటల రాజేందర్



రాబోయే 13 వ తారీఖున లోక్సభ ఎన్నికలు ఉన్నాయని మీకందరకూ తెలుసు. మళ్లీ మూడవసారి ముచ్చటగా నరేంద్రమోదీని ప్రధాన మంత్రిగా ఎన్నుకోవాలని ప్రజలు ఉత్సాహంగా ఉన్నారు. బీఆర్ఎస్ పార్టీ సంగతి మీకు తెలిసిందే. ప్రజలు బీఆర్ఎస్ను గద్దె దింపాలనే కోరికతోనే కేసీఆర్ను ఓడించారు. ఇప్పుడు ఈ లోక్సభ ఎన్నికలలో వారికి ఓట్లు వేస్తే అవి వృథా అవుతాయి. వారి ఎంపీలు లోక్సభకు వెళ్లి ఏమీ చేయలేరు. ఇక కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఒడ్డెక్కేదాకా ఓడమల్లప్ప ఒడ్డెక్కినాక బోడమల్లప్ప విధంగా ఏ రకమైన ఎన్నికలు హామీలు అమలు చేయలేదు. ప్రతీ మహిళకు నెలకు 2,500 రూపాయలు ఇస్తామని చెప్పారు.

అది ఇప్పటి వరకూ జరగలేదు. చదువుకునే ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని చెప్పారు. వృద్ధులకు రూ. 4000 పెన్షన్ ఇస్తామని చెప్పారు. వికలాంగులకు రూ. 6000 ఇస్తామన్నారు. మహిళా సంఘాలకు రూ. 10 లక్షలు రుణం ఇస్తామన్నారు. కూలీలకు, ఆటో కార్మికులకు పెన్షన్లు ఇస్తామన్నారు. వీటిలో ఏదీ నెరవేర్చలేదు. మరి అలాంటి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు మళ్లీ ఎలా వేస్తారు.

రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే ఈహామీలు నెరవేర్చగలమని ఇప్పుడు చెప్తున్నారు రేవంత్ రెడ్డి. రాబోయే కాలంలో మల్కాజ్ గిరికి రోడ్లు కావాలన్నా, త్రాగునీరు, డ్రైనేజ్ సిస్టం, ఇండస్ట్రియల్ కారిడార్, రప్పించడానికి కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను. మీ పిల్లలకు సర్కార్ నౌకరీలు కావాలంటే బీజేపీ పార్టీకి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులు

## సజ్జనార్‌పై మండిపడ్డ జీవన్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః పార్టీ బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులు పెడుతోందని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఆయన జిల్లా కేంద్రంలో మాట్లాడుతూ.. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందనే కారణంతోనే కాంగ్రెస్ తమపై కక్షకట్టిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ నేతలు అధికారాన్ని అడ్డుపెట్టుకుని బీఆర్ఎస్ నేతల్ని బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఆర్మూర్కు సీఎం రేవంత్ రెడ్డి వచ్చి వెళ్లిన మరునాడే ఆర్టీసీ ఎండీ సజ్జనార్ మా షాపింగ్ మాల్పై పడ్డారు. నాపై ఒత్తిడి తెచ్చేందుకు రెండు వందల మందిని పంపించి అక్రమంగా మాల్లో చొరబడ్డారు. రాష్ట్రంలో ఎలక్షన్ కమిషన్ పనిచేస్తుందా, లేదా? మా నాయకులను అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారు. ఆర్మూర్ ఏసీపీపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాం. ఆర్టీసీ ఎండీ సజ్జనార్ పై చర్యలు తీసుకోవాలి. ఆయనకు అక్రమ ఆస్తులు ఉన్నాయి. కాంగ్రెస్ ఇచ్చే రాజ్యసభ సీటు కోసమే ఆయన అలా చేస్తున్నారు. ఈ విషయంలో ఈసీ వెంటనే చర్యలు తీసుకోవాలి. హుబ్లీ.. హైదరాబాద్లో ఉన్న సజ్జనార్ ఆస్తులపై విచారణ జరపాలి. కరోనా సమయంలో వందల కోట్ల మెడిసిన్లను కర్ణాటకకు అక్రమంగా తరలించి సొమ్ము చేసుకున్నారు. నేను ఆర్మూర్లో ఓడటానికి కారణం ఆయనే అని జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్ రావుపై అరెస్ట్ వారెంట్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోన్న ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుపై అరెస్టు వారెంట్ జారీ అయింది. సీఆర్ పీసీ 73 సెక్షన్ కింద ప్రభాకర్ రావుపై అరెస్టు వారెంట్ జారీ చేయాలని పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై విచారణ చేపట్టిన నాంపల్లి కోర్టు అందుకు అనుమతినిస్తూ ఆదేశాలిచ్చింది. కాగా, ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటివరకు నలుగురు పోలీసు అధికారులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రభాకర్ రావు చాలా కీలకంగా వ్యవహరించినట్లు దర్యాప్తు బృందం గుర్తించింది. ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదు కాగానే ప్రభాకర్ రావు విదేశాలకు పారిపోయారు. ఇప్పటికే ఏ ఎయిర్ పోర్ట్ లో దిగినా పట్టుకునేందుకు వీలుగా పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. ప్రభాకర్ రావును పట్టుకునేందుకు ఇంటర్ పోల్ అధికారులను దర్యాప్తు బృందం సంప్రదించాలంటే కోర్టు అందుకు అనుమతించాల్సి ఉంటుంది.

# ప్రధాని మోదీ సభలో బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్‌కు అవమానం



హైదరాబాద్ : హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎన్నికల ప్రచార సభలో బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కు అవమానం జరిగింది. బీజేపీ కీలక నేతలు సభా వేదికపైకి వెళ్లాల్సి ఉండగా.. ఎమ్మెల్యే రాజాసింగ్ ను మాత్రం వెళ్లనివ్వలేదు. రాజాసింగ్ వేదికపైకి వెళ్తుండగా.. ప్రధాని మోదీ వ్యక్తిగత భద్రతా సిబ్బంది అయిన ఎస్పీజీ (స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్) అనుమతి నిరాకరించింది. తాను బీజేపీ ఎమ్మెల్యేను అని చెప్పుకున్నా ఎస్పీజీ సిబ్బంది ఎమ్మెల్యేను సభపైకి అనుమతించలేదు. ఎల్బీ స్టేడియంలో సభ జరిగే నిర్దేశించిన సమయం కన్నా ఆలస్యంగా వచ్చారనే కారణంతోనే ఎమ్మెల్యే రాజాసింగ్ ను ఎస్పీజీ సిబ్బంది నిలిపేసి ఉంటారని రాష్ట్ర పోలీసులు చెబుతున్నారు. కానీ, రాజాసింగ్ అనుచరులు మాత్రం ఈ వ్యవహారం పట్ల సీరియస్ గా ఉన్నారు. రాజసింగ్ ను సభకు పిలిచి అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎంత ప్రయత్నించినప్పటికీ సభా వేదికపైకి రాజాసింగ్ ను అనుమతించకపోవడంతో.. ఇక ఆయన చేసేది లేక ప్రజలతో పాటు కూర్చొన్నారు. సాధారణ కుర్చీల్లో ప్రజల మధ్యకు వచ్చి తన అనుచరులతో సహా కూర్చొని ప్రధాని ప్రసంగం విన్నారు. రాజసింగ్ లేటుగా వచ్చినందునే అనుమతి ఇవ్వవలేదని పోలీసులు అంటుండగా.. అసలు సభపైన ఉండాల్సిన వారి పేర్ల జాబితాలో రాష్ట్ర బీజేపీ తన పేరును చేర్చలేదని రాజాసింగ్ అనుచరులు చెబుతున్నారు. దీనిపై రాజాసింగ్ క్లారిటీ ఇచ్చారు. తాను సభకు ఆలస్యంగా రాలేదని స్పష్టత ఇచ్చారు. తాను నిర్దేశిత సమయం కన్నా 20 నిమిషాల ముందే సభ వద్దకు చేరుకున్నానని మోదీ చెప్పారు.

# ఖబడ్దార్ బీసీ వ్యతిరేకుల్లారా

- గుజ్జ సత్యం జాతీయ ఉపాధ్యక్షులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బీసీ వ్యతిరేకుల్లారా ఖబర్దార్ అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజు సత్యం హెచ్చరించారు. కాచిగూడ లో జరిగిన మీడియా సమావేశంలో జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం మాట్లాడుతూ , జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు , రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణన్నకి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆంధ్ర ప్రదేశ్ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్.కృష్ణయ్య పై దాడి చేశారన్నారు. ఆర్. కృష్ణయ్య పై దాడి యావత్ బీసీ సమాజంపై దాడిగా పరిగణిస్తున్న అన్నారు. ఇలాంటి పిరికిపంద రాజకీయాలు చేస్తే ఎవరూ భయపడరని ప్రజలు దాడి చేసిన వ్యక్తిని మరియు చేయించిన వారినికఠినంగా శిక్షించాలని, ఆంధ్రప్రదేశ్లో జరుగుతున్న ఎన్నికల నేపథ్యంలో ఆర్ కృష్ణన్న చేస్తున్న ప్రచారానికి లభిస్తున్న విశేష ప్రజాదరణ , ఆయన వెంట నడుస్తున్న బీసీ శ్రేణులను చూసి కడుపు మంటతో ఈ దాడి జరిపారన్నారు. భౌతిక దాడులకు పాల్పడితే తిరిగి ప్రతిదాడులు చేస్తామని హెచ్చరించారు. కృష్ణయ్య దాడి యావత్ దేశంలోని 70 కోట్ల మంది బీసీలపై దాడి అని భావిస్తున్నాము కృష్ణయ్య గత 50 సంవత్సరాలుగా బీసీలు చదువుకోవాలని ఉద్యోగాలు చేయాలని అధికారంలో వాటా కోసం పోరాడి 12 వేలకు పైగా ఉద్యమాలు చేశారు బీసీలు చదువుకోవడానికి రెండు రాష్ట్రాలలో 600 , 1500 ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ గురుకులాలు ఏర్పాటు చేయించారు అలాగే దేశంలో ఎక్కడా లేనివిధంగా ఫీజు మెంట్ స్కీం పెట్టించారు అధికారంలో వాటా పంచాయతీరాజ్ మున్సిపాలిటీ ఎన్నికలలో 34 శాతం రిజర్వేషన్లు పెట్టించారు.

ఎన్నో త్యాగాలు చేశారు ఉన్నత విద్యావంతుడు నిత్యం ప్రతిరోజు బీసీ అభివృద్ధి కోసమే పోరాడుతుంటే పూర్వలేక దాడి చేస్తారా అని ప్రశ్నించారు. 13న జరగబోయే ఎన్నికల రోజున బహుజన వాదులంతా ఈ దాడిని గుర్తుంచుకొని ,బీసీ వ్యతిరేకులకు మీ ఓటు ద్వారా సమాధానం చెప్పాలన్నారు. దాడుల నేపథ్యంలో ఆర్ కృష్ణన్నకు మరింత భద్రత ఏర్పాటు చేయాలని ఎలక్షన్ కమిషన్ను డిమాండ్ చేశారు.

దాడిని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన చేపట్టాలని అన్ని జిల్లాల బీసీ నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి సుధాకర్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చౌటుపల్లి సురేష్ మహిళా నాయకురాలు జయంతి బీసీ దక్షయల్ నాయకుడు ఉదయ్ నందగోపాల్ విద్యార్థి నాయకుడు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీకి తరలిన ఉన్న సెటిలర్లు

- మే 13న ఎన్నికలు... హైదరాబాద్ నుంచి ఏపీకి పెరిగిన రష్
- మరో రెండురోజుల్లో ఏపీలో సార్వత్రిక ఎన్నికలు
- సొంత ఊర్లకు పయనమైన వలసజీవులు
- హైదరాబాద్ నుంచి ఏపీకి వస్తున్న బస్సులు, రైళ్లు కిటకిట



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఈ నెల 13న ఏపీలో అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో, హైదరాబాద్ నుంచి వలస జీవులు భారీ ఎత్తున సొంత రాష్ట్రం ఏపీకి తరలివస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లోని స్వగ్రామాలకు, సొంత పట్టణాలకు తరలివస్తున్న వారితో హైదరాబాద్ నుంచి వస్తున్న బస్సులు క్రిక్కిరిసి ఉంటున్నాయి. హైదరాబాద్ లో లక్షల సంఖ్యలో ఏపీ ప్రజలు ఉన్నారు. వారందరూ ఏపీలో ఓటు హక్కు కలిగి ఉండడంతో సొంత ఊరి బాటపడుతున్నారు. ఎన్నికలకు మరో రెండజుల సమయమే ఉండడంతో బస్సులు, రైళ్లలో, సొంత వాహనాల్లో హైదరాబాద్ నుంచి పయనమవుతున్నారు. గత వారం రోజుల నుంచే బస్సులు, రైళ్లలో రిజర్వేషన్లు ఫుల్ అయ్యాయి. ఇదే అదనుగా తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ 2 వేల స్పెషల్ బస్సులు ఏర్పాటు చేసింది. వీటిని ఎంజీబీఎస్, జూబ్లీ బస్ స్టేషన్, ఉప్పల్, ఎల్బీనగర్ నుంచి నడుపుతున్నారు.

# రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై భారాస ఫిర్యాదు

- 48గంటల్లో వివరణ ఇవ్వాలన్న ఈసీ
- కాంగ్రెస్ పార్టీని వివరణ కోరిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి

హైదరాబాద్: భారాస అధినేత కేసీఆర్ను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంతడ్డి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివరణ కోరారు. ఈ మేరకు రాష్ట్ర కాంగ్రెస్కు సీఈవో వికాస్ రాజ్ నోటీసులు జారీ చేశారు. పార్టీ అధినేత కేసీఆర్ను సీఎం రేవంతడ్డి దూషిస్తున్నారని.. అసభ్య పదజాలం ఉపయోగిస్తున్నారని భారాస ఫిర్యాదు చేసింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తోన్న సీఎంపై చర్యలు తీసుకోవాలని కోరింది. భారాస ఫిర్యాదు ఆధారంగా వివరణ కోరిన సీఈఓ.. 48 గంటల్లోగా వివరణ ఇవ్వాలని నోటీసులో పేర్కొన్నారు. భారాస ఫిర్యాదును సీఈఓ కార్యాలయం పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ కు పంపింది. ఫిర్యాదులోని అంశాలపై 48 గంటల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది. నిర్ణీత గడువులోగా వివరణ రాకపోతే.. ఏమీ చెప్పేది లేదని భావించి, ఎన్నికల కోడ్ ఉల్లంఘనగా పరిగణించిన చట్టప్రకారం తగిన నిర్ణయం తీసుకుంటామని సీఈఓ స్పష్టం చేశారు.

# పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థులను గెలిపించాలి

## బీసీ సమాజ్ అధ్యక్షుడు సంగెం సూర్యారావు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని బీసీ అధ్యక్షుడు సంగెం సూర్యారావు కోరారు. మల్కాజ్ గిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్, భువనగిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్, కరీంనగర్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్, నిజామాబాద్ బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్, మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, చేవెళ్ల టిఆర్ఎస్ అభ్యర్థి కాసాని ముదిరాజ్, సికింద్రాబాద్ టిఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్, హైదరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ లను పార్టీలకతీతంగా గెలిపించాలని కోరారు. సమాజంలో అత్యధిక శాతం జనాభా ఉన్న బీసీలు రాజ్యాధికారానికి దగ్గర కావాల్సిన ఉందన్నారు. బీసీలందరేకమై పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

## సీనియర్ కాంగ్రెస్ నేత డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ జహీరాబాద్ పార్లమెంటు స్థానాలను గెలిపించుకునేందుకు కార్యకర్తలు సుశక్తులై పోరాటం చేస్తున్నారని సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థుల గెలుపు కోసం మెదక్, జహీరాబాద్, మల్కాజ్ గిరి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం పర్యటించి అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. మెదక్, మల్కాజ్గిరి నాగర్ కర్నూల్ జహీరాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ నుండి కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి సానుకూల వాతావరణము ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారెంటీ ల అమల్లో భాగంగా మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం, ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ధర గా ఇవ్వడం, రాజు ఆరోగ్య శ్రీ 5 లక్షల నుండి 10 లక్షల పెంచడం, ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా మహిళల పేరు మీద ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయడం లాంటి పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని తెలంగాణ ప్రజలకు మోసం చేసిన కెసిఆర్ కు బుద్ధి చెప్పాలని సూచించారు. మతం పేరుతో రాజకీయాలు చేస్తున్న భారతీయ జనతా పార్టీనీ తరిమికొట్టాలని ఈ సందర్భంగా డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు.

# కృష్ణన్నకు భద్రత కల్పించాలి

- భారత ఎలక్షన్ కమిషన్‌కు లేఖ
- తెలంగాణ బి.సి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః జాతీయ బీసీ సంక్షేమ సంఘం అఃధ్యక్షెలు, రాజ్యసభ సభ్యులు. ఆర్ కృష్ణయ్య రక్షణ కల్పించాలని తెలంగాణ బీతసీ విద్యార్థి సంఘం అధ్యక్షెలు వేములు రామకృష్ణ భారత ఎలక్షన్ కమిషన్కు విజ్ఞప్తి చేశారు. కృష్ణయ్య పై దాడిని ఖండిస్తూ ఉస్మానియా యునివర్సిటి ఆర్ట్స్ కాలేజీ వద్ద నల్ల కండువాలతో నిరసన తెలుపుతున్న బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అద్యక్షులు వేముల రామకృష్ణ. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు శ్రీ ఆర్ కృష్ణయ్య పై శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడులో గుర్తు తెలియని వ్యక్తులు ఆర్ కృష్ణయ్య ప్రసంగిస్తుండగా వెనక నుండి రాయి తో దాడికి పాల్పడిన వ్యక్తిని, చేయించిన వ్యక్తులను ఖటినంగా శిక్షించాలి. ఆర్ కృష్ణయ్య పై దాడి యావత్ బడుగు బలహీన వర్గాలపై దాడి! అణగారిన వర్గాలపై దాడి! ప్రజాస్వామ్యంపై దాడి. తన జీవితాన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీల కుటుంబాలలో, వారి బతుకులలో చైతన్యం రగిలించడానికి నిరంతరంగా గత 40 సంవత్సరాలుగా ప్రభుత్వాలతో పోరాడుతున్నారు.

జీవితాల్లో వెలుగులు నింపేందుకు అనేకమైన ఉద్యమాలు, రాస్తారోకోలు, ముట్టడులు చేసి దేశంలో ఎక్కడలేని విధంగా, కేవలం తెలుగు రాష్ట్రాలలో మాత్రమే స్కాలర్షిప్ లు, ఫీజు రియంబస్మెంట్లు, గురుకుల పాటశాలలు, కాలేజ్ హాస్టల్ లు సాదించిన ఘనత ఆర్ కృష్ణయ్యది. నిరుద్యోగుల పక్షాన ప్రభుత్వాలతో పోరాటాలు చేసి గ్రూప్ 1. 2. 3. 4, టీచరు ఉద్యోగాలు, పోలీసు, ఖాళీగా ఉన్న అన్నీ శాఖల ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగాల భర్తీకి అనేఖమైన పోరాటాలు చేసి నిరుద్యోగుల జీవితాలలో వెలుగులు నింపారు. దాదావు 2000 పైన జి.వో లు సాధించన ఘనత, మరియు ప్రభుత్వానికి వ్యతిరేఖంగా సమాతర ప్రభుత్వాన్ని నడిపిన వ్యక్తి పై వెనక నుండి దాడి చేయటం పిరికిపంద చర్య అని వేముల రామకృష్ణ ఖండించారు.

బడుగు, బలహీన వర్గాలలో విద్యా, ఉద్యోగ, ఆర్థిక రాజకీయ పరంగా చైతన్యం చేస్తున్నారని ఆర్ కృష్ణయ్య పై కుట్ర పన్ని దాడి చేయటం అమానుషం. దీనిపై భారత ఎలెక్షన్ కమిషన్ వెంటనే స్పందించి కుట్ర చేసిన చేయించిన వారిపై వెంటనే ఖటిన చర్యలు తీసుకోవాలని వేముల రామకృష్ణ డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, నరసింహ గౌడ్, రాందేవ్, ప్రీతం, సాయి, దివ్య, సంగీత, శేఖర్, వినయ్, వంశీ, ప్రదీప్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## విశాఖ సాగరతీరంలో

# కూటమి విజయ కెరటాలు

**విశాఖ సాగర తీరంలో ఎన్నికల హడావిడి చూస్తుంటే అల్పపీడనంలా ప్రారంభమై, వాయుగుండమై, తుపాను నుంచి ఉప్పెనలా మారి అధికార పార్టీకి చుక్కలు చూపించబోతోందన్న భావన వ్యక్తమవుతోంది. వైసిపి అధికారంలోకి వచ్చిన తదుపరి పాలనా రాజధానిగా విశాఖను చేస్తున్నామని సిఎం అసెంబ్లీలో ప్రకటించిన నాటి నుంచి నగరం కొందరి చేతిల్లోకి వెళ్లి పోయిందని, అరాచక శక్తుల అడ్డాగా మార్చేశారని, ప్రశాంత తీరమైన విశాఖను విధ్వంసం చేయటంతో పాటు భూకబ్జాలు, కిడ్నాప్‌లు, హత్యలు, దాడులు, డ్రగ్స్, గంజాయి విస్తృతితో విశాఖ అస్తిత్వాన్ని కొల్లగొట్టారన్న బాధ అందరిలో ఉంది. ఈక్రమంలో యువతకు ఉపాధి అవకాశాలు తగ్గు ముఖం పట్టడి. ప్రభుత్వం ఆదిశగా ప్రయత్నాలు చేయలేదు సరికదా... ఆంధ్రుల హక్కుగా తెచ్చుకునప్న విశాఖ ఉక్కు స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ యత్నాలు జరుగుతున్న వైకాపా ప్రభుత్వం తూతూ మంత్రంగా హడావిడి చేసి మిన్నకుండి పోవటం ఈ ప్రాంత వాసులు జీర్ణించుకోలేకపోతున్నారు.. 2019లో రాష్ట్రమంతటా ఫ్యాన్ గాలి వీచినా నగరంలోని 4 నియోజకవర్గాలు తెదేపా కంచుకోటల్లా నిలిచాయి. ఇప్పుడు విశాఖ లోక్‌సభ నియోజకవర్గంతో పాటు నగరంలోని నాలుగు మిగి లిన అసెంబ్లీ నియోజకవర్గాల్లో కూటమి బలం చూపుతోంది. తెదేపా బలానికి తోడు జనసేన, భాజపా కలిసి రావటంతో వైసిపి అభ్యర్ధులు విజయమో వీరస్వర్గమో తీరుగా ప్రత్యర్ధులతో యుద్ధం చేయాల్సిన పరిస్థితి కనిపిస్తోంది**





### విశాఖలో ఈసారి సైకిల్‌దేనా?

విశాఖ నగరంలోని ఉత్తర, దక్షిణ, తూర్పు, పశ్చిమ నియోజకవర్గాలతో పాటు భీమిలి, శృంగవరపుకోట, గాజువాక ఈ లోక్‌సభ నియోజకవర్గంలోకి వస్తాయి. విశాఖ లోక్‌సభ నియోజకవర్గ స్థానం నుంచి కూటమి మద్దతుతో తెదేపా అభ్యర్థిగా బరిలో దిగిన సినీ నటుడు బాలకృష్ణ చిన్న అల్లుడు, గీతం విద్యాసంస్థల అధినేత శ్రీభరత్ తనదైన శైలిలో ప్రచారంలో దూసుకుపోతున్నారు. 2019లో జగన్ అనుకూల పవనాలు వీచినా కేవలం 4,414 ఓట్ల తేడాతో ఓడిపోయారాయన. ఆ ఎన్నికలలో జనసేన వేర్వేరుగా అందునా మాజీ సిఐడి జెడి వి.వి.లక్ష్మీనారాయణ 2.88 లక్షల పైచిలుకు ఓట్లు సాధించగా. భాజపాకు 33 వేలకు పైగా ఓట్లు వచ్చాయి. ఇప్పుడు జగన్ ప్రభుత్వ వ్యతిరేకతకు తోడుగా జనసేన, భాజపాలు మద్దతివ్వడమూ భరత్‌కు తిరుగులేని విజయాన్ని అందించబోతున్నాయన్నది పరిశీలకుల భావన. అలాగే ఇక్కడ స్టీల్‌ప్లాంట్, నేవీ, పోర్టు, ఇతర కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో పని చేసే ఉద్యోగులు ఎక్కువ. యువ ఓటర్లు జనసేన పొత్తుకు జై కొడుతున్నారు. శ్రీభరత్ యువకుడు కావడం, గీతం వర్సిటీ నిర్వహిస్తుండటంతో యువత మద్దతు దక్కుతోంది. వాల్తేరు డివిజన్‌తో కూడిన రైల్వే జోన్, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకోవడం, పోర్టు కాలుష్యానికి స్మార్ట్ టెక్నాలజీతో కళ్లెం వేయడం, విశాఖ నగరాన్ని మళ్లీ ప్రశాంత ప్రాంతంగా తీర్చిదిద్దడం, ఆనందపురం – అగనంపూడి వరకు 4 ఫ్లైఓవర్ల నిర్మాణం, పెందుర్తి నుంచి అరకు వరకు నాలుగు వరుసల రహదారి, ఐటీ పారిశ్రామిక రంగాలపై దృష్టి అంటూ సప్త హామీలతో శ్రీభరత్ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. కూటమి నాయకులంతా కలిసికట్టుగా పనిచేయడం కలిసొస్తోంది. భరత్ భార్య, సినీనటుడు బాలకృష్ణ రెండో కుమార్తె తేజస్విని ప్రచారమూ ఆకట్టుకుంటోంది.

**బొత్స ఝాన్సీకి అందని సహకారం :** ఇక గతంలో ఆమె విజయనగరం, బొబ్బిలి లోక్‌సభ స్థానాల నుంచి ఎంపీగా గెలిచిన వైకాపా నుంచి మంత్రి బొత్స సత్యనారాయణ సతీమణి, మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ బరిలోకి దిగారు. అయితే విశాఖ లోక్‌సభ స్థానం పరిధిలో అత్యధిక ఓటర్లున్న యాదవ సామాజికవర్గానికి ఎంపి స్థానం ఇచ్చే ఆస్కారం ఉన్నట్టు ప్రచారం జరిగినా చివరికి ఒక్క ఎమ్మెల్యే టికెట్ కూడా ఇవ్వక పోవటంతో ఆ సామాజికవర్గ నాయకులు చాలామంది వైకాపా నుంచి బయటికొచ్చి కూటమి పార్టీలలో చేరిపోయారు. వీరిలో వీఎంఆర్డీఏ మాజీ ఛైర్మన్ అక్కరమాని విజయనిర్మల తెదేపాలో, వంశీకృష్ణ శ్రీనివాస్‌యాదవ్ జనసేనలో చేరిపోవటం వైకాపా అభ్యర్థి బొత్స ఝాన్సీకి బలం తగ్గినట్టే అని చెప్పాలి. దీంతో ఎక్కడో పుట్టిన శ్రీభరత్‌ని తెదేపా అభ్యర్థిగా తీసుకొచ్చిందని ఆయన స్థానికేతరుడంటూ ప్రచారం ప్రారంభించిన వైసిపికి ఇప్పుడు ఆ నినాదం కాస్త రివర్స్ అయినట్టే కనిపిస్తోంది. విజయనగరంలో పుట్టి, అక్కడే మెట్టిన ఝాన్సీ స్థానికురాలా? అని ప్రశ్నించిన వారంతా కడప నుంచి విజయమ్మను తెచ్చి విశాఖ నుంచి పోటీ చేయించినప్పుడు స్థానికత కనిపించలేదా? అన్న నిలదీతలు ఆరంభం కావటంతో బొత్స కుటుంబం ప్రచారంలో అవాక్కు కావాల్సి వస్తోంది. దీనికి తోడు విశాఖ ఉక్కు సమస్య పై కార్మికులు పోరాడుతున్నా జగన్ పలు పర్యాయాలు ఇక్కడకు వచ్చినా పట్టించుకోకపోవడం మూడేళ్ల తర్వాత కార్మిక సంఘ నేతలకు అపాయింట్‌మెంట్ ఇచ్చి విశాఖ ఉక్కుకు సంబంధించి స్పష్టమైన హామీ ఇవ్వకపోవటం, స్టీల్ ప్లాంట్ నష్టాల్లో ఉందా అని ప్రశ్నించడంతో కార్మిక కుటుంబాలు మండిపడుతున్నాయి. ఈక్రమంలో భార్య గెలుపు తనగెలుపన్న తీరుగా మంత్రి బొత్స సత్యనారాయణ తను పోటీ చేస్తున్న చీపురుపల్లి అసెంబ్లీని వదిలివచ్చి మరీ విశాఖలోనే తిష్ఠవేయటం, పలు కుల సంఘాల నేతల్ని పిలిపించుకుని ప్రత్యేకంగా భేటీ అవుతున్నా ఫలితం కనిపించడం లేదని ఆ పార్టీ వర్గాల మాట.

### విశాఖ ఉత్తరంలో కమల వికాసం తథ్యమేనా?



2014 ఎన్నికల్లో కూటమిలో భాజపా తరఫున ఇక్కడి నుంచే పోటీ చేసి గెలిచిన విష్ణుకుమార్‌రాజు మరోమారు కూటమి అభ్యర్థిగా భాజపా నుంచి బరిలోకి దిగారు.. ఈ మూడు పార్టీల క్యాడర్‌ను పూర్తిస్థాయిలో ఏకం చేసి అడుగులు వేయటం ఒక ఎత్తయితే జనసేన, తెలుగుదేశం పార్టీల సహకారం కలిసొస్తున్న అంశం. ఎన్నికల తేదీ దగ్గర పడుతుండటం, ప్రధాని మెడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ల ప్రచారం విష్ణుకుమార్‌కు కలసి వచ్చే అంశం. దీనితో పాటు గతంలో శాసనసభ్యునిగా ఈ ప్రాంతంలో చేసిన అభివృద్ధితో ప్రచారంలో జోష్ పెరగటంతో విజయం తథ్యం అన్న భావన కార్యకర్తల్లో కనిపిస్తోంది. ఉత్తర నియోజకవర్గ వైకాపా అభ్యర్థిగా కేకే రాజు పోటీ పడుతున్నారు. గత ఎన్నికల్లో గెలవనప్పటికీ నియోజకవర్గంలో అందుబాటులో ఉంటూ ప్రజల్లో ఉ్గా తను శాసనసభ్యుడు కానప్పటికీ తన అనుచరగణంతో ఎమ్మెల్యే కేకే రాజుగా పిలిపించుకోవటం విశేషం. అయితే కె.కె.రాజు చుట్టూ రౌడీషీటర్లను బౌన్సర్లుగా పెట్టుకుని హడావుడి చేయడం స్థానికుల్లో భయాందోళనలు రేకెత్తిస్తోంది. దీనికి తోడు సొంత లేఔట్ల కోసం వుడా మాస్టర్ ప్లాన్నే మార్చారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. . నియోజకవర్గ పరిధిలోని 15 మంది వైకాపా కార్పొరేటర్లలో సగం మందికి పైగా కేకే రాజు తీరుపై అసంతృప్తితో వారు ప్రచారానికి దూరంగా ఉండటం, ప్రభుత్వ వ్యతిరేకత కూడా ప్రతికూలాంశంగా ఉంది. అయితే జగన్ పథకాలే తనని గెలిపిస్తాయన్న నమ్మకంతొ ఉన్నారాయన.



### విశాఖ పశ్చిమలో గణబాబు హ్యాట్రిక్ విజయం



గత రెండు ఎన్నికల్లో విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో భారీ మెజారిటీతో గెలిచిన తెదేపా అభ్యర్థి పీజీవీఆర్ నాయుడు (గణబాబు) ఇప్పుడు హ్యాట్రిక్ విజయం అందుకేనేందుకు దృష్టి పెట్టారు. తపోల్ మేనేజ్‌మెంట్, తటస్థ ఓటర్లను అనుకూలంగా మార్చుకోవడంలో దిట్టగా పేరున్న ఆయన 2014–19 మధ్య తెదేపా అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యేగా తాను చేసిన అభివృద్ధి పనులతో పాటు గోపాలపట్నం, ములగాడలో తహసీల్దార్ కార్యాలయాలు ఏర్పాటు, ములగాడలో మూతపడిన రైతుబజార్ తెరిపించారు. గోపాలపట్నం ఇండోర్ స్టేడియం, మల్కాపురంలో గెడ్డ కాల్వ ఆధునికీకరణ చేయించారు.

ఇక వైకాపా అభ్యర్థిగా విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆడారి ఆనంద్ పోటీలో ఉన్నారు. . స్థానికేతరుడైనప్పటికి ఏడాదిన్నర నుంచి నియోజకవర్గంలోని గ్రామాలలో కలియదిరుగుతూ పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అర్హత ఉండి సాంకేతిక సమస్యలతో పింఛన్లు అందనివారిని గుర్తించి, సొంత నిధులతో పింఛన్లు అందజేసారన్న భావన ఓటర్లలో ఉంది. అయితే గణబాబు, ఆనంద్ బంధువులే కావడం, నియోజకవర్గంలో బలమైన గవర సామాజికవర్గం నుంచి పోటీపడుతుండటం ఎవరికి వారి నుంచి మద్దతు లభిస్తుందన్న ఆసక్తి ఉన్నప్పటికీ ప్రభేత్వ వ్యతిరేకత పనిచేస్తే ఓటమి తప్పదన్న అనుమానాలు వైసిపిలో కనిపిస్తున్నాయి.



### విశాఖ దక్షిణ జనసేన పరం?



వైకాపాలో అవమానాలు తట్టుకోలేక ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి జనసేనలోకి వచ్చిన వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ విశాఖ దక్షిణ నియోజకవర్గ కూటమి అభ్యర్థిగా పోటీపడుతున్నారు. హోరాహోరీగా పోరుంటుందని అంతా భావించినా తెదేపా ఇన్చార్జిగా ఉన్న గండి బాబ్జీ పూర్తి సహకారం, వైకాపా నుంచి బయటకు వచ్చిన బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ సీతంరాజు సుధాకర్ కలయికతో జోష్ పెరిగింది. మత్స్యకారులు ఎక్కువగా ఉన్న ఈ నియోజకవర్గంలో ఇటీవల బోట్లు దగ్ధమైతే తొలుత జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పందించి రూ.50 వేల చొప్పున సాయం అందించడం ఆ వర్గం వారు మొగ్గుచూపడానికి కారణమవుతోంది. కూటమి క్యాడర్‌తో కలిసి వంశీ ప్రచారానికి ఊపు తెచ్చారు. ఈ స్థానం నుంచి తెదేపా నుంచి గెలిచి వైకాపాలోకి వెళ్లిన వాసుపల్లి గణేష్‌కుమార్ వైకాపా అభ్యర్థిగా మరోమారు బరిలో ఉన్నారు. సేవ ముసుగులో రూ.250 కోట్ల విలువైన భూములను స్వాధీనం చేసుకునేందుకు చేసిన ప్రయత్నాలు, సొంత స్థలాలకు రోడ్లు వేయించుకోవడం తప్ప ప్రజల సమస్యలు పట్టించుకోలేదనే ఆగ్రహం, మత్స్యకార నాయకుల అసంతృప్తి వాసుపల్లికి ప్రతికూలంగా మారాయి. దీనికి తోడు ఆ పార్టీలో కార్పొరేటర్లతో, నాయకులతో విభేదాలుండటంతో ఎవరు ప్రచారానికి వచ్చేందుకు కూడా ఆసక్తి చూపక పోవటం ఆయనకు పెద్ద మైనస్ అని చెప్పక తప్పదు.



### కోటలో పాగా లలితకుమారిదే



2009, 2014ల్లో రెండుసార్లు ఇక్కడి నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన కోళ్ల లలితకుమారి మరోమారు తెదేపా అభ్యర్థి గా బరిలో ఉన్నారు. ఆమె తాతయ్య కోళ్ల అప్పలనాయుడు ఏడుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేశారు. బలమైన ఓటు బ్యాంకు ఉంది. తెదేపా ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులు, అందరినీ కలుపుకొనిపోవడం ఆమెకు అనుకూలతలు. కూటమి తరఫున టికెట్ కోసం పోటీపడిన ఎన్‌ఆర్‌ఐ గొంప కృష్ణ వర్గం దూరమైనా పార్టీ ఇచ్చిన హామీతో ఆ వర్గంలో కొందరు లలితకుమారి వెంట తిరగుతు కనిపిస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేక పవనాలు బలంగా వీస్తున్న ఈ తరుణంలో వైకాపా అభ్యర్థి గాకడుబండి శ్రీనివాసరావు సొంత పార్టీలోనే వ్యతిరేకత వేధిస్తున్న అంశం. ప్రధానంగా ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు వర్గం పూర్తిగా శ్రీనివాసరావు విభేదించడం ఆందోళన కలిగించేది. పైగా రఘురాజు తప్ప, ఆతని కుటుంబసభ్యులంతా తెదేపాలో చేరిపోవటంతో ఆ కేడర్ పూర్ధతిగా విపక్ష శిబిరంలో కనిపిస్తోంది. పైగా కడుబండికి క్యాడర్‌పై పట్టు లేకపోవటం.అవినీతి ఆరోపణలు, ప్రభావం చూపబోతున్నాయని తెలిసినా పథకాలే గెలిపిస్తాయన్న ధీమా శ్రీనివాసరావుది.



### ఎదురీదుతున్న అమర్‌నాథ్



గాజువాకలో మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఎదురీదుతున్నారు. సొంత ప్రాంతాన్ని పట్టించుకోలేదనే కోపం ఇక్కడ ఉంది. ప్రత్యర్థి పల్లా శ్రీనివాసరావు మొదటి నుంచి స్థానికుల్లో మంచి ముద్ర వేసుకున్నారు. ఆయనను పార్టీ మార్పించేందుకు వైకాపా ఆయన షాపింగ్ కాంప్లెక్స్‌ను కూలగొట్టించినా బెదరకుండా పోరాడటం జనం సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వాన్ని నిలదీయటం ఆయనకు కలసి వచ్చే అంశం. జనసేన, బిజేపిలతో పాటు స్టీల్‌ప్లాంట్‌తో సహా పలు కార్మిక సంఘాలు కూడా ఈ సారి పల్లాకు బాసటగా నిలవటంతో ఆయన విజయం సునాయాసమేనని వినిపిస్తోంది.



### భారీ మెజారిటీపైనే దృష్టి సారించిన గంటా



రాష్ట్రంలో అత్యధిక ఓటర్లున్న భీమునిపట్నం (భీమిలి) నుంచి కూటమి తెదేపా అభ్యర్థిగా మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు పోటీ పడుతున్నారు. వరుస విజయాల తో గెలుస్తున్న గంటాకు భీమిలిలో మంచి పట్టుంది. పద్మనాభం, ఆనందపురం, భీమునిపట్నంలోని సాంప్రదాయ తెదేపా ఓటర్ల మద్దతు ఉంది. గంటాను భీమిలి అభ్యర్థిగా ప్రకటించడంతో పాత క్యాడర్ అంతా తిరిగి వచ్చింది. కొన్ని రోజుల్లోనే 10 వేల మంది వైకాపా నుంచి తెదేపాలోకి చేరారు. భీమిలిలో గెలుపు నల్లేరుపై నడకే కావడంతో భారీ మెజారిటీపై గంటా కన్నేశారు. వీఎంఆర్డీఏ మాజీ ఛైర్మన్ తెదేపాలోకి రావడం మరింత కలిసొస్తుంది. 2014 ఎన్నికల్లో భీమిలి నుంచి గెలిచిన తర్వాత చేపట్టిన అభివృద్ధి పనులను ఇప్పటికీ స్థానికులు గుర్తు చేసుకోవడం కలసి వచ్చే అంశం దీంతో తన గెలుపుపై ధీమాగా ఉన్న గంటా ఇప్పుడు తన మెజార్టీ లెక్కపైనే దృష్టి సారించినట్టు కనిపిస్తోంది. వైకాపా అభ్యర్థిగా మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు (అవంతి శ్రీనివాస్) పోటీపడుతున్నారు. సిటింగ్ ఎమ్మెల్యేపై ముఖ్యనాయకులు, క్యాడర్‌లో తీవ్ర అసంతృప్తి నెలకొని ఉంది. ప్రధానంగ మంత్రిగా ఈ నియోజకవర్గానికి సంబంధించిన అనేక సమస్య లను పట్టించుకోలేదని పైగా తనని కలసి వచ్చే అధికారులు, సామాన్యులపై నోరు పారేసుకోవటం పరిపాటని చివరికి సోంత పార్టీ నేతలపై నోటి దురుసు, వేధింపులే వారంతా దూరం జరగటానికి కారణమని చెపుతారు.



### విశాఖ తూర్పులో వెలగపూడికి మరో విజయం షురూ



విశాఖ తూర్పు నుంచి హ్యాట్రిక్ విజయాలు సాధించిన వెలగపూడి రామకృష్ణబాబు మరోసారి గెలుపు వాకిట్లో ఉన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ సమస్యలు చెప్పుకోవడానికి వచ్చేవారి కోసం కార్యాలయంతో పాటు ఫోన్‌లోనూ అందుబాటులో ఉంటారన్న పేరుంది. ఒక సమస్య తన దృష్టికి వస్తే పరిష్కారమయ్యే వరకు వదిలిపెట్టరని, ఇతర శాసనసభ్యుల మాదిరిగా హంగూ ఆర్భాటాలు లేకుండా కేవలం ద్విచక్రవాహనంపై ప్రజల్లో తిరుగుతూ ఎప్పటికప్పుడు సమస్యలు తెలుసుకుంటారు. ఈ క్రమంలోనే ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక ముద్ర వేశారు. పెదజాలరిపేటలో యూజీడీ వ్యవస్థ, ఇండోర్ స్టేడియం గెడ్డల ఆధునికీకరణ పనులు సామాజిక భవనాలు ఇందుకు తార్కాణాలు. ఈ నియోజకవర్గం నుంచి ఇప్పటి వరకు విశాఖ ఎంపీ గా ఉన్న ఎంవీవీ సత్యనారాయణ వైకాపా అభ్యర్థిగా బరిలో ఉన్నారు. ఎంపీగా ఉన్న ఈ ఐదేళ్లూ ఎంవివి నగరాభివృద్ధిపై ఎలాంటి దృష్టి సారించలేదన్న అపప్రద ఉంది. పైగా రియల్టర్‌గా ఆయనపై ఎన్నో స్థల ఆక్రమణల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. నగరంలో టైకూన్ కూడలి మూసివేయడానికి కారణమైన ఆయన విశాఖలో కీలకమైన రహదారికి అడ్డుగా వేసిన డివైడర్ రాళ్లు ఎంవీవీ ఓటమికి పునాదిరాళ్లుగా మారుతున్నాయన్నది జనం మాట. రాళ్లే తీయించలేని అభ్యర్థి మాకేం చేస్తారంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నోట్లకట్టలు ఓట్లు తెచ్చిపెడతాయని ఆశిస్తున్నా అవేవీ ఫలించేలా లేవనిపిస్తోంది.





# ఐపీఎల్ దశను మార్చేసిన ఆ రూల్‌పై క్లారిటీ ఇచ్చిన జై షా

ఐపీఎల్ 2024లో కొత్తగా మనం చూస్తోన్న రూల్- ఇంపాక్ట్ ప్లేయర్. మ్యాచ్ కొనసాగుతున్నప్పుడు జట్టు అవసరాలకు అనుగుణంగా ప్లేయర్ను స్వాప్ చేయడానికి వీలు కల్పించే రూల్ ఇది. ఐపీఎల్ దశను మార్చేసింది. దీని ఇంప్లిమెంట్‌పై హాట్ డిబేట్ సాగుతోంది. నెక్స్ట్ వచ్చే టీ20 వరల్డ్ కప్ 2024లో కూడా ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ అమలులోకి వస్తుందనే అభిప్రాయాలు వ్యక్తమౌతోన్నాయి. ఒక్కసారి ఇంటర్నేషనల్ క్రికెట్లో ఇది ఇంప్లిమెంట్ కావడం అంటూ జరిగితే అన్ని ఫార్మట్లలో కూడా బౌలర్లకు ఇబ్బందులు తప్పకపోవచ్చనే వాదనలు కూడా లేకపోలేదు. దీనిపై తొలిసారిగా స్పందించాడు భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ కార్యదర్శి జై షా. ఈ ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ పర్మనెంట్ కాదని తేల్చి చెప్పారు. ఐపీఎల్ తదుపరి ఎడిషన్లల్లో దీన్ని ఉపయోగించాలా? వద్దా? అనే విషయంపై స్టేక్ హోల్డర్లతో చర్చించిన తరువాతే నిర్ణయం తీసుకుంటామని అన్నారు. టీ220 వరల్డ్ కప్ 2024లో కూడా ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ను అమలు చేయడంపై ఇంకా చర్చించలేదని జై షా వివరించారు. ఈ ప్రస్తుతానికి ఓ టెస్ట్ కేస్ అని అభివర్ణించారు. ఈ రూల్ వల్ల ఐపీఎల్లో ప్రతి గేమ్లో కూడా ఇద్దరు భారత ఆటగాళ్లకు అదే అవకాశం లభించిందని గుర్తు చేశారు. దీని అమలుపై ప్లేయర్లు, ఫ్రాంఛైజీలు, బ్రాడ్కాస్టర్లతో సంప్రదింపులు జరువుతామని పేర్కొన్నారు. ఈ రూల్ శాశ్వతం కానప్పటికీ.. ముున్ముందు అమలు కాబోదని గ్యారంటీ ఇవ్వలేమని జై షా చెప్పారు. మ్యాచ్పై ఈ రూల్ నిజంగానే ఇంపాక్ట్ చూపిస్తోందని, గేమ్ను మరింత ఆసక్తిగా మారుస్తుందో? లేదో? మనం చూస్తోన్నామని వ్యాఖ్యానించారు. ఈ రూల్- సరైనది కాదని ఏ ప్లేయర్ అయినా భావిస్తే, వాళ్లతో తాము మాట్లాడుతామని ఇప్పటివరకు ఇలాంటి కంప్లైంట్లు తమకు అందలేదని జై షా వివరించారు. దీన్ని అంతర్జాతీయ క్రికెట్కు వర్తింపజేయడంపై టీ 20 ప్రపంచ కప్ 2024 తరువాత నిర్ణయం తీసుకుంటామని అన్నారు.



## ఐపీఎల్ చరిత్రలో

# విరాట్ నయా రికార్డు!

- పంజాబ్‌పై 47 బంతుల్లో 92 పరుగులతో మెరుపు ఇన్నింగ్స్ ఆడిన కోహ్లీ
- ఈ క్రమంలో పంజాబ్‌పై 1000 పరుగులు పూర్తి చేసిన రన్ మెషీన్
- ఇప్పటికే ఈ ఫీట్ను ఢిల్లీ క్యాపిటల్స్, చెన్నై సూపర్ కింగ్స్‌లపై నమోదు చేసిన విరాట్
- ఇలా మూడు ఐపీఎల్ జట్లపై 1000 పరుగుల మార్క్ అందుకున్న తొలి బ్యాటర్‌గా ఘనత

పంజాబ్ కింగ్స్తో జరుగుతున్న 'డూ ఆర్ డై' మ్యాచ్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు భారీ స్కోరు సాధించింది. టాస్ ఓడి బ్యాటింగ్కు దిగిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 241 పరుగులు చేసింది. విరాట్ కోహ్లి (92; 47 బంతుల్లో, 74, 66) విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. రజత్ పటిదార్ (55; 23 బంతుల్లో, 34, 66) అర్ధశతకంతో ఆకట్టుకున్నాడు. కామెరూన్ గ్రీన్ (46; 27 బంతుల్లో, 54, 16) రాణించాడు. పంజాబ్ బౌలర్లలో హర్షల్ పటేల్ మూడు (3/38), అరంగేట్ర ప్లేయర్ విద్వాత్ కవెరప్ప (2/36) రెండు వికెట్లతో సత్తాచాటారు. అయితే ఈ మ్యాచ్లో కోహ్లికి రెండు సార్లు లైఫ్ లభించింది. పరుగుల ఖాతా తెరవకముందు, 10 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్దకు విరాట్ ఔటయ్యే ప్రమాదం నుంచి తప్పుకున్నాడు. ఆ తర్వాత కోహ్లి వెనుదిరిగి చూడలేదు. సొగసైన బౌండరీలు, సిక్సర్లతో హోరెత్తించాడు. కానీ దూకుడుగా ఆడే క్రమంలో కోహ్లి సెంచరీని చేజార్చుకున్నాడు. అర్షదీప్ సింగ్ బౌలింగ్లో ఔటయ్యాడు. అయితే శతకాన్ని సాధించినప్పటికీ ఈ రన్ మెషిన్ పలు రికార్డులు బద్దలుకొట్టాడు. ఐపీఎల్ చరిత్రలో మూడు ప్రత్యర్థి జట్లపై 1000+ పరుగులు సాధించిన తొలి ఆటగాడిగా విరాట్ కోహ్లి రికార్డు సృష్టించాడు. కోహ్లి పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్, చెన్నై సూపర్ కింగ్స్ టీమ్స్పై వెయ్యికి పైగా పరుగులు సాధించాడు. కాగా, ఈ అరుదైన జాబితాలో కోహ్లి తర్వాతి స్థానాల్లో రోహిత్ శర్మ (కేకేఆర్, ఢిల్లీ), డేవిడ్ వార్నర్ (కేకేఆర్, పంజాబ్) ఉన్నారు. వీరిద్దరు రెండు జట్లపై వెయ్యి పరుగులు బాదారు. అంతేగాక కోహ్లి మరో అరుదైన రికార్డు నెలకొల్పాడు. ఐపీఎల్లో అత్యధిక సార్లు 600+ పరుగులు సాధించిన ఆటగాడిగా కేఎల్ రాహుల్ సరసన కోహ్లి నిలిచాడు. విరాట్, రాహుల్ నాలుగు సీజన్లలో 600కు పైగా పరుగులు సాధించాడు. క్రిస్ గేల్, డేవిడ్ వార్నర్ చెరో మూడు సార్లు, డుప్లెసిస్ రెండు సార్లు ఈ ఘనత అందుకున్నారు.

# సాయి సుదర్శన్, గిల్ సెంచరీల మోత

- గుజరాత్ టైటాన్స్ భారీ స్కోరు
- అహ్మదాబాద్‌లో చెన్నై సూపర్ కింగ్స్ గుజరాత్ టైటాన్స్
- టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న చెన్నై సూపర్ కింగ్స్
- 20 ఓవర్లలో 3 వికెట్లకు 231 పరుగులు చేసిన గుజరాత్
- తొలి వికెట్‌కు 210 పరుగులు జోడించిన సాయి సుదర్శన్, గిల్



చెన్నై సూపర్ కింగ్స్ తో పోరులో గుజరాత్ టైటాన్స్ ఓపెనర్లు కెప్టెన్ శుభ్ మాన్ గిల్, సాయి సుదర్శన్ సుడిగాలి ఇన్నింగ్స్ తో చెలరేగిపోయారు. చెన్నై బౌలర్లను ఉతికారేస్తూ ఇద్దరూ సెంచరీల మోత మోగించారు. వీరిద్దరి సెంచరీల సాయంతో గుజరాత్ టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 231 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. గిల్, సాయి సుదర్శన్ జోడీ తొలి వికెట్ కు ఏకంగా 210 పరుగులు జోడించడం విశేషం. గతంలో డికాక్, కేఎల్ రాహుల్ పేరిట ఉన్న 210 పరుగుల ఓపెనింగ్ పార్టనర్ షిప్ రికార్డును గిల్, సుదర్శన్ జోడీ సమం చేసింది. ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన చెన్నై సూపర్ కింగ్స్ బౌలింగ్ ఎంచుకుంది. అయితే, తమ సొంతగడ్డపై మొదట బ్యాటింగ్ కు దిగిన గుజరాత్ టైటాన్స్ కు అదిరిపోయే ఆరంభం లభించింది. సాయి సుదర్శన్, గిల్ ఎడాపెడా బాదేస్తూ స్కోరును వాయువేగంతో ముందుకు తీసుకెళ్లారు. సాయి సుదర్శన్ 51 బంతుల్లో 5 ఫోర్లు, 7 సిక్సులతో 103 పరుగులు చేయగా... గిల్ 55 బంతుల్లో 9 ఫోర్లు, 6 సిక్సులతో 104 పరుగులు చేశాడు. గిల్ సెంచరీకి ఓ ప్రత్యేకత ఉంది. ఐపీఎల్ టోర్నీ చరిత్రలో ఇది 100వ సెంచరీ కావడం విశేషం. అయితే, గిల్, సాయి సుదర్శన్ జోడీ చివర్లో నిదానించడంతో స్కోరు కూడా మందగించింది. ఆఖర్లో వచ్చిన డేవిడ్ మిల్లర్ (11 నాటౌట్), షారుఖ్ ఖాన్ (2) పెద్దగా ఆకట్టుకోలేకపోయారు.

# కేఎల్ రాహుల్ కెప్టెన్సీ ఊడిందా?



: ఐపీఎల్ 2024లో భాగంగా సన్రైజర్స్ హైదరాబాద్తో జరిగిన మ్యాచ్లో లక్నో సూపర్ జెయింట్స్ ఓడిపోవటం అనూహ్య వాతావరణం ఏర్పడటానికి దారి తీసింది. మ్యాచ్ ఓడిపోవడంతో తన ప్లేఆఫ్స్ అవకాశాలను మరింత సంక్లిష్టం చేసుకుంది లక్నో. చేతిలో ఉన్న మిగిలిన మ్యాచ్లల్లో గెలిచి తీరాల్సిన పరిస్థితిని ఎదుర్కొంటోంది. బుధవారం హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ మొత్తం ఏకపక్షంగా ముగిసిన విషయం తెలిసిందే. తొలుత బ్యాటింగ్కు దిగిన లక్నో.. నిర్ణీత 20 ఓవర్లల్లో నాలుగు వికెట్ల నష్టానికి 165 పరుగులు చేసింది. అనంతరం ఛేజింగ్కు దిగిన సన్రైజర్స్.. ఈ స్కోర్ను ఊది అవతలపడేసింది. ఒక్క వికెట్ కూడా నష్టపోకుండా 9.4 ఓవర్లల్లో 167 పరుగులను పిండుకుంది. ఓవర్కు సుమారు 17.27 పరుగుల తేడాతో ఉరకలు పెట్టింది సన్రైజర్స్ స్కోర్ బోర్డ్. ఓపెనర్లు అభిషేక్ శర్మ 28 బంతుల్లో ఆరు సిక్సర్లు, ఎనిమిది ఫోర్లు, ట్రావిస్ హెడ్ ఎనిమిది చొప్పున ఫోర్లు, సిక్సర్లు కొట్టాడు. వారిద్దరూ నాటౌట్గా నిలిచారు. లక్నో సూపర్ జెయింట్స్ మ్యాచ్ ఓడిపోయిన తరువాత దాని ఫ్రాంఛైజీ ఓనర్ సంజీవ్ గోయెంకా.. కెప్టెన్ కేఎల్ రాహుల్తో బహిరంగంగా వాగ్వివాదానికి దిగిన సన్నివేశాలను మనం చూశాం. కేఎల్ రాహుల్పై సంజీవ్ గోయెంకా తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. ఈ ఓటమికి నైతిక బాధ్యత వహించాల్సి ఉంటుందంటూ హెచ్చరించినట్లు వార్తలొచ్చాయి. దీనితో- కేఎల్ రాహుల్ కెప్టెన్సీపై వేటు పడుతుందని భావించారంతా. మిగిలిన మ్యాచ్కు జట్టు సారథ్య బాధ్యతలను మరొకరికి అప్పగిస్తారంటూ అభిప్రాయపడ్డారు. మార్కస్ స్టొయినిస్ సహా ఒకరిద్దరు అనుభవజ్ఞుల పేర్లను ఖరారు చేసిందనే ప్రచారం విస్తృతంగా సాగింది. దీనిపై ఎట్టకేలకు మౌనం వీడింది లక్నో సూపర్ జెయింట్స్ ఫ్రాంఛైజీ. జట్టు కెప్టెన్గా కేఎల్ రాహుల్ కొనసాగుతాడని తెలిపింది. అతనిపై వేటు వేయాలనే ఆలోచన కూడా లేదని వివరణ ఇచ్చింది. ఈ సీజన్లో మిగిలిన మ్యాచ్కు అతనే కెప్టెన్గా ఉంటాడని స్పష్టం చేసింది. లక్నో చేతిలో ఉన్నవి రెండు మ్యాచ్లే కావడం వల్ల కెప్టెన్సీ మార్పుపై ఎలాంటి నిర్ణయాన్నీ తీసుకోలేదు.

# గుజరాత్ ఓడిమిమేదనే ఆర్సీబీ ప్లేఆఫ్‌లో ఆశలు



ఐపీఎల్-2024లో ప్లేఆఫ్స్ ఫైట్ ఉత్కంఠగా సాగుతోంది. ముంబై ఇండియన్స్, పంజాబ్ కింగ్స్ మినహా మిగిలిన ఎనిమిది జట్లు సాంకేతికంగా పోటీలో ఉన్నాయి. కోల్కతా నైట్ రైడర్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లు తదుపరి దశకు చేరుకోవడం దాదాపు ఖరారైంది. పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో ఉన్న సన్రైజర్స్ హైదరాబాద్కు కూడా ప్లేఆఫ్స్ అవకాశాలు మెరుగ్గా ఉన్నాయి. ఇక మిగిలిన ఒక్క బెర్త్ కోసమే పోటీ రసవత్తరంగా సాగుతోంది. దాని కోసం చెన్నై సూపర్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్ తీవ్రంగా పోటీపడుతున్నాయి. అయితే సీజన్ ఆరంభంలోనే ప్లేఆఫ్స్ ఆశలను వదిలేసిన ఆర్సీబీ అనూహ్యంగా తిరిగి పోటీలోకి వచ్చింది. ఈ సీజన్ తొలి ఎనిమిది మ్యాచ్లో బెంగళూరు కేవలం ఒక్క విజయమే సాధించింది. కానీ తర్వాతి నాలుగు మ్యాచ్లో వరుసగా గెలిచి 10 పాయింట్లతో ఏడో స్థానంలో నిలిచింది. కేవలం గెలవడమే కాదు, ప్రత్యర్థిని చిత్తుగా ఓడించి నెట్రన్రేటును మెరుగుపర్చుకుంది. ఢిల్లీ, లక్నో జట్ల కంటే ఆర్సీబీ నెట్ రన్ రేటే మెరుగ్గా ఉండటం గమనార్హం. అయితే ఆర్సీబీ సాంకేతికంగా పోటీలో ఉన్నప్పటికీ ప్లేఆఫ్స్ చేరుకోవడం అంత సులువు కాదు. మిగిలిన రెండు మ్యాచ్లో గెలవడంతో పాటు ఇతర జట్ల ఫలితాలపై బెంగళూరు భవితవ్యం ఆధారపడి ఉంటుంది. ఆర్సీబీ సొంతమైదానంలో తమ చివరి రెండు మ్యాచ్లో ఢిల్లీ క్యాపిటల్స్, చెన్నై సూపర్ కింగ్స్తో తలపడనుంది. ఈ రెండు మ్యాచ్లో బెంగళూరు తప్పక విజయం సాధించాలి. కేవలం గెలిస్తే సరిపోదు, నెట్రన్రేటును గణనీయంగా మెరుగుపర్చుకోవాలి. మరోవైపు సీఎస్కేను గుజరాత్ టైటాన్స్, రాజస్థాన్ రాయల్స్ ఓడించాలి. చెపాక్లో చెన్నైను రాజస్థాన్ ఓడించడం అంత ఈజీ కాదు. అలాగే లక్నో సూపర్ జెయింట్స్ను ముంబై ఇండియన్స్ను చిత్తు చేయాలి. వాంఖడే వేదికగా జరిగే ఈ మ్యాచ్లో లక్నోను ముంబై ఓడించడం అంత కష్టమేమి కాదు. ఇక ఆర్సీబీ ప్లేఆఫ్కు క్వాలిఫై కావాలంటే ఆఖరి కండిషన్.. గుజరాత్ టైటాన్స్కు కేకేఆర్ లేదా సన్రైజర్స్ హైదరాబాద్ ఓటమి రుచి చూపించాలి. ఒకవేళ గుజరాత్ గెలిచినా ఆర్సీబీకి మరో అవకాశం ఉంటుంది. అయితే టైటాన్స్ స్వల్ప తేడాతో విజయం సాధించాలి. అప్పుడు బెంగళూరు టాప్-4లో నిలుస్తుంది.

# క్రికెట్‌కు మున్రో వీడ్కోలు

- న్యూజిలాండ్ క్రికెటర్ కొలిన్ మున్రో అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్
- 2024 టీ20 వరల్డ్‌కప్‌లో కివీస్ జట్టులో చోటు దక్కకపోవడంతో ఈ నిర్ణయం
- అన్ని ఫార్మాట్ల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటన
- న్యూజిలాండ్ తరఫున 65 టీ20లు, 57 వన్డేలు, ఒక టెస్టులో ప్రాతినిధ్యం వహించిన మున్రో

2024: ఐపీఎల్ సీజన్ ముగిసిన వెంటనే టీ20 వరల్డ్ కప్ 2024 టోర్నమెంట్ మొదలు కానుంది. ఈ నెల 27వ తేదీన ఐపీఎల్ ఫైనల్స్ ముగిసిన వారం రోజుల వ్యవధిలో టీ20 వరల్డ్ కప్ క్రికెట్ ప్రేమికులను పలకరిస్తుంది. నెల రోజుల పాటు ఉర్రూతలూగించనుంది. జూన్ 2వ తేదీన టీ20 వరల్డ్ కప్ 2024 టోర్నమెంట్ ఆరంభం కానున్న విషయం తెలిసిందే. 29వ తేదీ వరకు కొనసాగుతుంది. వెస్టిండీస్, అమెరికా.. సంయుక్తంగా ఈ మెగా ఈవెంట్ను నిర్వహిస్తోన్నాయి. ఈ రెండు దేశాలు కలిపి మొత్తంగా ఏడు స్టేడియాల్లో మ్యాచ్లు షెడ్యూల్ కానున్నాయి. తొలి సగం మ్యాచ్లు వెస్టిండీస్లోని ఆంటిగ్వా అండ్ బార్బుడా, బార్బడోస్, గయానా, సెయింట్ లూసియా, సెయింట్ విన్సెంట్, గ్రెనడైన్స్, ట్రినిడాడ్ అండ్ టొబాగోల్లో మ్యాచ్లు జరుగనున్నాయి. మిగిలిన సగం మ్యాచ్లు- అమెరికాలోని డల్లాస్, ఫ్లోరిడా, న్యూయార్క్ స్టేడియాల్లో నిర్వహించనుంది ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్. ట్రినిడాడ్, గయానాల్లో రెండు సెమీ ఫైనల్స్, బార్బడోస్లో ఫైనల్ మ్యాచ్ జరుగనుంది. ఈ సారి ఏకంగా 20 జట్లు ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2024లో ఆడబోతోన్నాయి. భారత్ సహా అన్ని దేశాల క్రికెట్ బోర్డులు కూడా ఈ టీ20 వరల్డ్ కప్లో ఆడబోయే జట్లను ఇప్పటికే ప్రకటించాయి కూడా. ఐపీఎల్ 2024 సీజన్లో ప్లేఆఫ్స్, ఫైనల్స్ ఆడబోయే ఫ్రాంఛైజీల ప్లేయర్లు మినహా టీమిండియాకు ఎంపికైన మిగిలిన క్రికెటర్లు ఈ నెల 24వ తేదీన వెస్టిండీస్కు బయలుదేరే అవకాశం ఉంది. ఈ పరిస్థితుల్లో న్యూజిలాండ్ డాషింగ్ ఓపెనర్ కొలిన్ మున్రో.. అంతర్జాతీయ క్రికెట్కు వీడ్కోలు పలికాడు. టీ20 వరల్డ్ కప్లో చోటు దక్కకపోవడం వల్లే అతను ఈ నిర్ణయాన్ని తీసుకున్నాడు. అన్ని ఫార్మట్ల నుంచీ వైదొలగుతున్నట్లు చెప్పాడు. టీ20ల్లో భారీ స్కోర్లు సాధించడంలో ఎప్పుడూ రాజీపడలేదని, ఈ ఫార్మట్లో జాతీయ జట్టుకు ఎంపిక కాకపోవడం నిరాశ కలిగించిందని అన్నాడు.



టీ20 వరల్డ్ కప్ జట్టును ప్రకటించిన తరువాత.. క్రికెట్కు వీడ్కోలు పలకడానికి ఇదే సరైన సమయం అని భావించానని వ్యాఖ్యానించాడు. ఐపీఎల్ వంటి ఫ్రాంఛైజీ క్రికెట్లో అందుబాటులోనే ఉంటానని, ఇంకొన్నాళ్లు ఈ మ్యాచ్లు ఆడతానని పేర్కొన్నాడు. లెఫ్ట్ హ్యాండెడ్ ఓపెనర్ అయిన కొలిన్ మున్రో 2012లో అంతర్జాతీయ క్రికెట్లో అడుగుపెట్టాడు. టీ20 స్పెషలిస్ట్ ప్లేయర్గా అతనికి పేరుంది. 57 వన్డేలు, 65 టీ20 మ్యాచ్లను ఆడాడు. వన్డేల్లో 1,271, టీ20 ఇంటర్నేషనల్స్లో 1,724 పరుగులు చేశాడు. స్ట్రైక్ రేట్ 154. 44తో అతని బ్యాటింగ్ పరుగులు పెట్టింది. 47 బంతుల్లోనే మెరుపు సెంచరీ చేసిన రికార్డ్ అతని పేరు మీదే ఉంది. 2018లో వెస్టిండీస్పై అతనీ ఘనత సాధించాడు. రెండుసార్లు ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. 14 బంతుల్లోనే రెండుసార్లు 50 కొట్టాడు. టీ20 వరల్డ్ కప్ ఆడబోయే న్యూజిలాండ్ జట్టులో- కేన్ విలియమ్సన్ (కెప్టెన్), ఫిన్ అలెన్, ట్రెంట్ బౌల్ట్, మైఖేల్ బ్రేస్వెల్, మార్క్ చాప్మన్, డెవాన్ కాన్వే, లోకీ ఫెర్గూసన్, మాట్ హెన్రీ, డారిల్ మిఛెల్, జిమ్మీ నీషమ్, గ్లెన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర, మిఛెల్ శాంట్నర్, ఈష్ సోధీ, టిమ్ సౌతీలకు చోటు దక్కింది. ట్రావెలింగ్ రిజర్వ్గా బెన్ సియర్స్ ఉంటాడు.

## ఆర్సీబీ నిలిచింది..

# పంజాబ్‌కు బైబై




ఐపీఎల్-2024 సీజన్లో పంజాబ్ కింగ్స్ కథ ముగిసింది. తప్పక గెలవాల్సిన మ్యాచ్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు చేతిలో 60 పరుగుల తేడాతో ఓటమిపాలై టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఈ సీజన్లో ఎలిమినేట్ అయిన రెండో జట్టుగా ముంబై ఇండియన్స్తో జతకట్టింది. మరోవైపు విజయం సాధించిన ఆర్సీబీ ప్లేఆఫ్స్ ఆశలు సజీవంగా ఉంచుకుంది. ధర్మశాల వేదికగా జరిగిన ఈ డూ ఆర్ డై మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన బెంగళూరు నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 241 పరుగులు చేసింది. విరాట్ కోహ్లి (92; 47 బంతుల్లో, 74, 66) సెంచరీ చేజార్చుకున్నాడు. రజత్ పటిదార్ (55; 23 బంతుల్లో, 34, 66), కామెరూన్ గ్రీన్ (46; 27 బంతుల్లో, 54, 16) రాణించారు. పంజాబ్ బౌలర్లలో హర్షల్ పటేల్ మూడు (3/38), అరంగేట్ర ప్లేయర్ విద్వాత్ కవెరప్ప (2/36) రెండు వికెట్లతో ఆకట్టుకున్నారు. అనంతరం పంజాబ్ కింగ్స్ 17 ఓవర్లలో 181 పరుగులకు ఆలౌటైంది. రొసో (61; 27 బంతుల్లో, 94, 36) టాప్ స్కోరర్. ఆర్సీబీ బౌలర్లలో సిరాజ్ (3/43) మూడు వికెట్లు, స్వప్నిల్ సింగ్ (2/28), ఫెర్గూసన్ (2/29), కర్ణ్ శర్మ (2/36) తలో రెండు వికెట్లు తీశారు. అయితే భారీ ఛేదనకు దిగిన పంజాబ్కు ఆదిలోనే షాక్ తగిలింది. ప్రభ్సిమ్రాన్ సింగ్ (6; 4 బంతుల్లో, 16)ను స్వప్నిల్ తొలి ఓవర్లోనే పెవిలియన్కు చేర్చాడు. కానీ వన్డౌన్లో బ్యాటింగ్కు వచ్చిన రొసో ఇన్నింగ్స్ స్వరూపం మార్చాడు. బెయిర్స్టో (27; 16 బంతుల్లో, 44, 16)తో కలిసి స్కోరుబోర్డు పరుగులు పెట్టించాడు. 4.1 ఓవర్లలో 50 స్కోరు మార్కు అందుకున్న పంజాబ్ పవర్ప్లేలో 75 పరుగులు సాధించింది. ఆరో ఓవర్లో బెయిర్స్టో ఔటైనప్పటికీ రొసో బౌండరీల మోత మోగించాడు. ఈ క్రమంలో 21 బంతుల్లో అర్ధశతకం బాదాడు. అయితే ప్రమాదకరంగా మారుతున్న రొసోను కర్ణ్ శర్మ ఔట్ చేశాడు. 10 ఓవర్లకు పంజాబ్ 114/3తో ఛేదనలో గట్టి పోటీనిచ్చింది. కానీ ఆ తర్వాత ఆర్సీబీ బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు తీస్తూ పంజాబ్పై ఒత్తిడి పెంచారు. 125/3తో ఉన్న పంజాబ్ 56 పరుగుల వ్యవధిలోనే చివరి ఏడు వికెట్లు కోల్పోయింది. శశాంక్ సింగ్ (37; 19 బంతుల్లో, 44, 26), సామ్ కరన్ (22; 16 బంతుల్లో, 24) పరుగులు చేశారు.

**వరుణుడి రాకతో అంతరాయం :** అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్కు దిగిన ఆర్సీబీకి కూడా శుభారంభం లభించలేదు. డుప్లెసిస్ (9; 7 బంతుల్లో, 24), విల్ జాక్స్ (12; 7 బంతుల్లో, 14, 16) నిరాశపరిచారు. కానీ ఈ దశలో బ్యాటింగ్కు వచ్చిన రజత్ పటిదార్తో కలిసి కోహ్లి ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. ఆది నుంచే దూకుడుగా ఆడిన పటిదార్ 21 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. అయితే 10 ఓవర్లకు బెంగళూరు 119/3తో ఉన్నప్పుడు వరుణుడి రాకతో మ్యాచ్కు అంతరాయం కలిగింది. కాసేపటికే వర్షం తగ్గుముఖం పట్టడంతో మ్యాచ్ను తిరిగి ప్రారంభించారు. రజత్ పటిదార్ ఔటైన అనంతరం కామెరూన్ గ్రీన్తో కలిసి కోహ్లి బౌండరీల మోత మోగించాడు. ఈ క్రమంలో 32 బంతుల్లో అర్ధశతకం సాధించాడు. ఆ తర్వాత కోహ్లి మరింత చెలరేగాడు. సొగసైన బౌండరీలు, కళ్లు చెదిరే సిక్సర్లతో అలరించాడు. అయితే శతకం దిశగా సాగుతున్న కోహ్లి అర్షదీప్ బౌలింగ్లో ఔటయ్యాడు. భారీ షాట్కు యత్నించి 92 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద రొసో చేతికి చిక్కాడు. ఆఖర్లో దినేశ్ కార్తీక్ (18; 7 బంతుల్లో, 14, 16) బ్యాటు ఝుళిపించాడు. ఆర్సీబీ ఆఖరి అయిదు ఓవర్లలో 77 పరుగులు చేసింది. అయితే చివరి ఓవర్ వేసిన హర్షల్ పటేల్ కేవలం మూడు పరుగులే ఇచ్చి మూడు వికెట్లు పడగొట్టాడు.




## రాహుల్ ద్రావిడ్ అవుట్

# టీమిండియాకు కొత్త కోచ్ ?

భారత క్రికెట్ జట్టు హెడ్ కోచ్ రాహుల్ ద్రావిడ్.. ఇక మాజీ కావడం ఖాయంగా కనిపిస్తోంది. ఆయన స్థానంలో కొత్త కోచ్ కోసం బీసీసీఐ అన్వేషణ మొదలు పెట్టింది కూడా. టీ20 వరల్డ్ కప్ 2024 తరువాత దీనికి సంబంధించిన ఏర్పాట్లను మరింత ముమ్మరం చేయనుంది. ఐపీఎల్ సీజన్ ముగిసిన వెంటనే టీ20 వరల్డ్ కప్ 2024 టోర్నమెంట్ ఆడబోతోంది టీమిండియా. ఈ నెల 27వ తేదీన ఐపీఎల్ ఫైనల్స్ ముగిసిన వారం రోజుల తరువాత అంటే జూన్ 2వ తేదీన టీ20 వరల్డ్ కప్ 2024 టోర్నమెంట్ ఆరంభం కానుంది. 29వ తేదీ వరకు కొనసాగుతుంది. వెస్టిండీస్, అమెరికా.. సంయుక్తంగా ఈ మెగా ఈవెంట్ను నిర్వహిస్తోన్నాయి. ఈ రెండు దేశాలు కలిపి మొత్తంగా ఏడు స్టేడియాల్లో మ్యాచ్లు షెడ్యూల్ కానున్నాయి.

తొలి సగం మ్యాచ్లు వెస్టిండీస్లోని ఆంటిగ్వా అండ్ బార్బుడా, బార్బడోస్, గయానా, సెయింట్ లూసియా, సెయింట్ విన్సెంట్, గ్రెనడైన్స్, ట్రినిడాడ్ అండ్ టొబాగోల్లో మ్యాచ్లు జరుగనున్నాయి. మిగిలిన సగం మ్యాచ్లు- అమెరికాలోని డల్లాస్, ఫ్లోరిడా, న్యూయార్క్ స్టేడియాల్లో నిర్వహించనుంది ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్. ట్రినిడాడ్, గయానాల్లో రెండు సెమీ ఫైనల్స్, బార్బడోస్లో ఫైనల్ మ్యాచ్ ఉంటుంది. భారత్ సహా అన్ని దేశాల క్రికెట్ బోర్డులు కూడా ఈ టీ20 వరల్డ్ కప్లో ఆడబోయే జట్లను ఇప్పటికే ప్రకటించాయి కూడా. ఐపీఎల్ 2024 సీజన్లో ప్లేఆఫ్స్, ఫైనల్స్ ఆడబోయే ఫ్రాంఛైజీల ప్లేయర్లు మినహా టీమిండియాకు ఎంపికైన మిగిలిన క్రికెటర్లు ఈ నెల 24వ తేదీన వెస్టిండీస్కు బయలుదేరే అవకాశం ఉంది. దీని రిజల్ట్ ఎలా ఉన్నప్పటికీ- టీమిండియాకు కొత్త కోచ్ రావడం మాత్రం ఖాయమైనట్టే. ఈ వరల్డ్ కప్ ముగిసిన తరువాత కొత్త కోచ్ ఎంపిక ప్రక్రియను చేపట్టనుంది బీసీసీఐ. కొత్త కోచ్ కోసం త్వరలోనే దరఖాస్తులను ఆహ్వానించనుంది. దీనికోసం ఓ అడ్వర్టయిజ్మెంట్ను జారీ చేయనుంది. ఈ విషయాన్ని బీసీసీఐ కార్యదర్శి జై షా ధృవీకరించారు. హెడ్ కోచ్గా రాహుల్ ద్రావిడ్ పదవీకాలం జూన్ వరకు కొనసాగుతుందని, ఆ తరువాత కొత్త కోచ్ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తామని, దీనికోసం యాడ్స్ ఇస్తామని అన్నారు. ఆసక్తి ఉంటే రాహుల్ ద్రావిడ్ కూడా దరఖాస్తు దాఖలు చేయొచ్చని చెప్పారు.

విదేశీ ఆటగాడిని హెడ్ కోచ్గా ఎంపిక చేసే అవకాశాలను జై షా కొట్టి పారేయట్లేదు. కోచ్గా ఎవరు ఉండాలి? ఫారిన్ ప్లేయర్ను తీసుకోవాలా? వద్దా అనేది ఇంకా నిర్ణయించలేదని, దీనిపై క్రికెట్ అడ్వైజరీ కమిటీ తుది నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నాడు. పాకిస్తాన్ క్రికెట్ బోర్డు తరహాలో వన్డేలు, టీ20 ఇంటర్నేషనల్కు ఒకరు, టెస్ట్ ఫార్మట్కు మరొకరిని హెడ్ కోచ్లుగా అపాయింట్ చేయకపోవచ్చని వ్యాఖ్యానించాడు.

# నాతో పని చేసిన దర్శక నిర్మాతలు, టెక్నీషియన్స్ కారణంగానే నాకు పద్మవిభూషణ్ - మెగాస్టార్ చిరంజీవి



ఢిల్లీలో జరిగిన పద్మ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదిముర్ము చేతుల మీదుగా మెగాస్టార్ చిరంజీవి పద్మ విభూషణ్ అవార్డును స్వీకరించారు. కార్యక్రమం అనంతరం ఆయన ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయంకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మవిభూషణ్ అవార్డు రావటం చాలా సంతోషంగా ఉంది. నాతో సినిమాలు చేసిన దర్శకులు, నిర్మాతలు, నటీనటులు, సాంకేతిక నిపుణుల కారణంగా నాకు ఈ అవార్డు వచ్చింది. అలాగే అభిమానుల అండదండలు ఎప్పుడూ మరచిపోలేను. అందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల గురించి మాట్లాడాలంటే నేను ఏ పార్టీలో లేను. పిఠాపురంలో నా తమ్ముడు పవన్ కళ్యాణ్ గెలవాలని కోరుకుంటున్నాను. పవన్కు నా మద్దతు ఎప్పుడూ ఉంటుంది. పిఠాపురంలో ఎన్నికల ప్రచారానికి నేను వెళ్లటం లేదు. పవన్ నాకు ఆ కంఫర్ట్ ఇచ్చాడు. అలాగే పవన్ కూడా నన్ను ప్రచారానికి రావాలని ఎప్పుడూ అడగలేదు అన్నారు. సీనియర్ ఎన్టీఆర్కు ప్రతిష్టాత్మకమైన భారతరత్న వస్తే సంతోషంగా ఉంటుంది. ప్రభుత్వ సహకారంతో అది త్వరగా రావాలని కోరుకుంటున్నాను అని చిరంజీవి పేర్కొన్నారు.

## తండేల్ సెట్ లో సాయి పల్లవి బర్త్ డే సెలబ్రేషన్స్

నాగ చైతన్య, సాయి పల్లవి జోడి ఇంతకు ముందు 'లవ్ స్టోరీ'తో ప్రేక్షకులను మంత్రముగ్దులను చేసింది. చందూ మొండేటి దర్శకత్వంలో రూపొందుతున్న మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'తండేల్' లో వారి అద్భుతమైన స్క్రీన్ ప్రెజెన్స్, కెమిస్ట్రీతో మనల్ని అలరించబోతున్నారు. గీతా ఆర్ట్స్ బ్యానర్పై అల్లు అరవింద్ సమర్పణలో అత్యంత భారీ బడ్జెట్తో బన్నీ వాసు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్లోని అల్యూమిని యం ఫ్యాక్టరీ లో ఈ చిత్రం షూటింగ్ జరుగుతోంది. నాగ చైతన్య, సాయి పల్లవిపై కీలకమైన సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. సెట్ లో సాయి పల్లవి బర్త్ డే సెలబ్రేషన్స్ ని చిత్ర యూనిట్ ఘనంగా నిర్వహించింది. ఈ సెలబ్రేషన్స్ లో హీరో నాగచైతన్య, దర్శకుడు చందూ మొండేటి, చిత్ర సమర్పకులు అల్లు అరవింద్, చిత్ర యూనిట్ పాల్గొని సాయి పల్లవికి బర్త్ డే విషెస్ తెలియజేశారు. సాయి పల్లవి బర్త్ డే సందర్భం గా విడుదల చేసిన రెండు పోస్టర్లు, స్పెషల్ వీడియో గ్లింప్స్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వస్తోంది. పోస్టర్లు, స్పెషల్ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నాగచైతన్య, సాయిపల్లవి జోడి మరో సారి తెరపై మ్యాజిక్ క్రియేట్ చేస్తుందని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. క్రియేటివ్ డైరెక్టర్ చందూ మొండేటి దర్శకత్వంలో 'తండేల్' అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్పీరియన్స్ని ఇవ్వబోతోంది.



## మాత్రు ఫస్ట్ లుక్



సుగి విజయ్, రూపాలిభూషణ్ హీరో హీరోయిన్స్గా, శ్రీకాంత్ (శ్రీరామ్) ప్రధాన పాత్రలో జాన్ జక్కీ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ సైంటిఫిక్ థ్రిల్లర్ 'మాత్రు'. శ్రీపద్మినీ సినిమాస్ బ్యానర్ పై బి.శివప్రసాద్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్ ని సెన్సేషనల్ రైటర్ విజయేంద్ర ప్రసాద్ లాంచ్ చేశారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హరి ప్రసాద్ పాల్గొన్నారు. పధాన తారాగణం అంతా ఇంటెన్స్ లుక్ లో కనిపిస్తున్న ఫస్ట్ లుక్ పోస్టర్ సినిమాపై చాలా ఆసక్తిని కలిగించింది. అలీ, దేవి ప్రసాద్, ఆమని, రవి కాలే, నందిని రాయ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి స్టార్ కంపోజర్ శేఖర్ చంద్ర మ్యూజిక్ అందిస్తున్నారు. రాహుల్ శ్రీవాస్తవ్ డీవోపీగా పని చేస్తున్న ఈ చిత్రానికి సత్యనారాయణ ఎడిటర్. షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి చేస్తున్న ఈ చిత్రం విడుదలకు సిద్ధమౌతోంది. త్వరలోనే మేకర్స్ రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేయనున్నారు.

## డార్లింగ్ చిత్రీకరణ పూర్తి



పాన్ ఇండియా సెన్సేషనల్ బ్లాక్బస్టర్ హను-మాన్ని అందించిన ప్రైమ్షో ఎంటర్టైన్మెంట్ కె నిరంజన్ రెడ్డి నిర్మాతగా, శ్రీమతి చైతన్య సమర్పణలో, వరుస విజయాలతో దూసుకుపోతున్న ప్రియదర్శి హీరోగా రూపొందుతున్న చిత్రం 'డార్లింగ్'. నభా నటేష్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ రొమ్-కామ్ ఎంటర్ టైనర్ కి అశ్విన్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుంది. 'వై దిస్ కొలవెరి' అనే ఆసక్తికరమైన ట్యాగ్లైన్ తో రూపొందుతున్న ఈ చిత్రం నుంచి ఇటీవలే విడుదలైన ఫస్ట్ లుక్, టైటిల్ గ్లింప్స్కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. త్వరలోనే మేకర్స్ ప్రమోషన్స్ని కిక్ స్టార్ట్ చేయనున్నారు. హను-మాన్ నిర్మాతల నుంచి వస్తోన్న ఈ సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. పలువురు ప్రముఖ నటీనటులు నటిస్తున్న ఈ సినిమాలో అనన్య నాగళ్ల కీలక పాత్ర పోషిస్తోంది. ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణులఈ చిత్రానికి పని చేస్తున్నారు. నరేష్ డీవోపీ కాగా, వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్నారు. హేమంత్ డైలాగ్స్ రాయగా, లవ్ టుడే ప్రదీప్ ఈ రాఘవ్ చిత్రానికి ఎడిటర్. గాంధీ ప్రొడక్షన్ డిజైనర్.

## రామ జన్మభూమి టీజర్

సముద్ర మూవీస్ బ్యానర్ నుండి రామ జన్మభూమి టీసర్ రిలీజ్ అయ్యింది, యువత రాజకీయాలలోకి రావాలి అనే కాన్సెప్ట్ లో వచ్చిన ఈ టీసర్ ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకుంది. ఎన్నో హిట్ సినిమాలకు దర్శకత్వం వహించిన వి. సముద్ర ఈ రామ జన్మభూమి కి దర్శకుడు, నిర్మాతగా వ్యవహరించారు. రవి శంకర్ కథకి తగ్గట్టుగా మంచి మ్యూజిక్ ని అందించారు. సీనియర్ హీరో మురళి మోహన్ మాట్లాడుతూ: ఈరోజు దేశం మొత్తం ఎక్కడ విన్నా జై శ్రీ రామ్ నినాదమే. రామజన్మభూమి నిర్మాణం అయ్యాక రోజు లక్షల్లో భక్తులు దర్శనం చేసుకుంటున్నారు, అలాంటి రామ జన్మ భూమి టైటిల్ తో దర్శకుడు సముద్ర గారు జై సిద్దార్థ్ హీరోగా సినిమా చెయ్యడం చాలా సంతోషంగా ఉంది. సముద్రగారు ఎన్నో హిట్టు సినిమాలు ఇచ్చారు, ఇప్పుడు మళ్ళి ఫార్మ్ లోకి వచ్చారు, కచ్చితంగా ఈ రామ జన్మభూమి కూడా పెద్ద హిట్ అవుతుంది. బి జే పి ఎంపీ అభ్యర్థి మాధవి లత మాట్లాడుతూ: ఈరోజు కర్నల్ బిక్షపతి గారు ఫోన్ చేసారు, ఒకప్పుడు కాశ్మీర్లో మిలిటరీ వారి ముఖాల మీద, మోకాళ్ళ మీద రాళ్ళు వేసే వారు, అందుకని పేస్ షీల్డ్స్ అండ్ క్నీ పాడ్స్ ఇచ్చాము, మోది గారు ఆర్టికల్ 370 ఎత్తేయ్యగానే ఆ రాళ్ళు విసిరే వాళ్ళే లేరు అని చెప్పారు. ఈ మార్పు అంతా కూడా మోది గారు వల్లనే వచ్చింది. ఎంత మంది దేవుళ్ళు ఉన్నా కూడా మనం రాముడినే ఎక్కువగా కొలవడానికి కారణం రాముడు ఈ భూమి మీద ధర్మ బద్ధంగా ఉంటూ అనేక కష్టాలు అనుభవించారు. రామ జన్మభూమి టీసర్ కొస్తే హీరో తన దేశ భక్తి చాటుకునేలా ఉంది, సినిమా మంచి హిట్టు అవ్వాలని కోరుకుంటూన్నాను. ప్రతి పౌరుడు రాముడిలా బ్రతకాలి, ధర్మంగా మెలగాలని మనస్పూర్తిగా కోరుకుంటూ, రాజకీయాలలోకి యువత కచ్చితంగా రావాలి అనే సందేశంతో ఈ సినిమా చేస్తున్నాను.



## జూన్ 13న రాయన్



నేషనల్ అవార్డ్ విన్నింగ్ సూపర్ స్టార్ ధనుష్ యాక్టర్ గా తన 50వ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ కిషన్ మరో లీడ్ రోల్ లో నటిస్తున్న ఈ చిత్రం టైటిల్ 'రాయన్'. కాళిదాస్ జయరామ్ మరో ప్రధాన పాత్ర పోషిస్తున్న ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ నిర్మిస్తోంది. తల వంచి ఎరగడే ఫస్ట్ సింగిల్ లిరికల్ వీడియోను విడుదల చేయడం ద్వారా మేకర్స్ మ్యూజికల్ ప్రమోషన్లను ప్రారంభించారు. ఆస్కార్ విన్నింగ్ కంపోజర్ ఎఆర్ రెహమాన్ మాస్ నంబర్ను కంపోజ్ చేశారు, పాటని గ్రాండ్గా చిత్రీకరించారు. ధనుష్ ఒక కార్నివాల్లో చాలా మంది గ్రామస్తులతో కలిసి మాస్ డ్యాన్స్ను చేస్తూ కనిపించారు. ఆస్కార్ అవార్డ్ విన్నింగ్ లిరిసిస్ట్ చంద్రబోస్ లిరిక్స్ హేమచంద్ర, శరత్ సంతోష్ పవర్ ఫుల్ గా పాడిన ఈ పాటకు ప్రభుదేవా అద్భుతమైన కొరియోగ్రఫీ అందించారు. ఈ పాట అన్ని వర్గాలను ఆకట్టుకుంటుంది, ప్రత్యేకించి మాస్కు బాగా నచ్చుతుంది. ఈ చిత్రంలో ధనుష్ హ్యాండిల్బార్ మీసాలతో షార్ట్ హెయిర్ తో కనిపిస్తున్నారు. సినిమా మ్యూజికల్ ప్రమోషన్ను ప్రారంభించడానికి తల వంచి ఎరగడే పాట పర్ఫెక్ట్.

## గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి 'బ్యాడ్' థీమ్ సాంగ్ విడుదల



తెలుగు సినీ పరిశ్రమలో అత్యంత ప్రతిభ గల యువ కథానాయకులలో మాస్ కా దాస్ విశ్వక్ సేన్ ఒకరు. కథలు, పాత్రల ఎంపికలో వైవిధ్యం చూపిస్తూ, వరుస విజయాలను ఖాతాలో వేసుకుంటూ, ఎందరో అభిమానులను సంపాదించుకున్నారు. ఇప్పుడు విశ్వక్ సేన్, మరో విభిన్న చిత్రం గ్యాంగ్స్ ఆఫ్ గోదావరితో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు. ఇందులో ఆయన లంకల రత్న అనే శక్తివంతమైన పాత్రలో కను విందు చేయనున్నారు. ఈ గ్యాంగ్ స్టర్ సినిమాకి కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ స్వరకర్త యువన్ శంకర్ రాజా ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు. ఇప్పటికే, ఈ చిత్రం నుండి విడుదలైన 'సుట్టంలా సూసి' పాట యూట్యూబ్లో 50 మిలియన్లకు పైగా వీక్షణలతో సంచలనం సృష్టించింది. అలాగే మోత గీతం మాస్ ని ఉర్రూతలూ గిస్తోంది. ఆ చార్ట్బస్టర్ల తర్వాత, మేకర్స్ ఇప్పుడు 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' నుంచి బ్యాడ్ థీమ్ సాంగ్ను మే 10న ఆవిష్కరించారు. సంగీతంలో ఎప్పటికప్పుడు వైవిధ్యం చూపిస్తూ, సంగీత ప్రపంచంలో తనదైన ముద్ర వేశారు యువన్ శంకర్ రాజా. ముఖ్యంగా చిత్ర కథా నేపథ్యాన్ని తెలుపుతూ సాగే థీమ్ పాటలను స్వరపరచడంలో ఆయన దిట్ట. ఇప్పుడు బ్యాడ్ గీతంతో మరోసారి తన అత్యుత్తమ సంగీత ప్రతిభను ప్రదర్శించారు. యువన్ శంకర్ రాజా తనదైన ప్రత్యేక శైలిలో స్వరపరిచిన ఈ పాట.. సంగీత ప్రియుల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకోవడం ఖాయమని చెప్పవచ్చు.

## మాయావన్ స్ట్రైకింగ్ టీజర్



హీరో సందీప్ కిషన్, క్రియేటివ్ డైరెక్టర్ సివి కుమార్ వారి కాంబినేషన్లో వచ్చిన సెన్సేషనల్ హిట్ ప్రాజెక్ట్జ్/మాయవన్ తర్వాత సెకండ్ పార్ట్ కోసం మరోసారి చేతులు కలిపారు. ఎకె ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్పై అత్యంత భారీ బడ్జెట్తో 'మాయవన్' పేరుతో ఈ చిత్రం రూపొందుతోంది. ఈ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ మాయవన్ వరల్డ్ నేపథ్యంలో వుంటుంది. ఈ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ను అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ సమర్పిస్తోంది. రాంబ్రహ్మం సుంకర నిర్మిస్తున్నారు. కిషోర్ గరికిపాటి (జికె) ఎగ్జిక్యూటివ్ నిర్మాత. హీరో సందీప్ కిషన్కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మేకర్స్ ఇటీవల విడుదల చేసిన ఫస్ట్ లుక్కి అద్భుతమైన స్పందన వచ్చింది. సినిమా టీజర్ను విడుదల చేశారు. టీజర్ మాయవన్ ప్రపంచాన్ని, అందులోనిప్రధాన పాత్రలను కూడా పరిచయం చేస్తుంది. మంచులో ఉన్న సైన్స్ ల్యాబ్ను చూపడంతో టీజర్ ఓపెన్ అయ్యింది. అక్కడ మెదడును ఒక వ్యక్తి నుండి మరొకరికి బదిలీ చేయడానికి ప్రయోగాలు జరుగుతున్నాయి. నీల్ నితిన్ ముఖేష్ పోషించిన సూపర్విలన్కు సూపర్ పవర్స్ ఉన్నాయి, అయితే సందీప్ కిషన్ పోషించిన సామాన్యుడు కూడా చివరికి కొన్ని పవర్స్ తో వస్తాడు.

## నింద ఫస్ట్ లుక్ పోస్టర్



వరుణ్ సందేశ్ ప్రస్తుతం డిఫరెంట్ కాన్సెప్ట్తో రాబోతున్నారు. ఇప్పుడు ఆడియెన్స్ రెగ్యులర్ సినిమాల కంటే కంటెంట్, కాన్సెప్ట్ బేస్డ్ సినిమాలనే ఎక్కువగా ఆదరిస్తున్నారు. ఈ క్రమంలో వరుణ్ సందేశ్ నింద అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. యదార్థ సంఘటనల ఆధారంగా నింద అనే చిత్రాన్ని రాజేష్ జగన్నాథం నిర్మించడమే కాకుండా కథ, కథనాన్ని రాసి దర్శకత్వం వహిస్తున్నారు.ది ఫర్వెంట్ ఇండీ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద నిర్మించిన ఈ మూవీ టైటిల్ లోగో, పోస్టర్ అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. కాండ్రకోట మిస్టరీ అనే క్యాప్షన్తో ఈ చిత్రం రాబోతోంది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన మరో అప్డేట్ వచ్చింది. వరుణ్ సందేశ్ పాత్రకు సంబంధించిన పోస్టర్ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ను గమనిస్తుంటే వరుణ్ సందేశ్ అమయాకంగా కనిపిస్తున్నారు. బ్యాక్ గ్రౌండ్లో ఓ ముసుగు వ్యక్తి రూపం కనిపిస్తోంది. ఇక ఈ పోస్టర్ను రివర్స్ చేసి చూస్తే న్యాయదేవత విగ్రహం, ముసుగు వ్యక్తి రూపం కూడా కనిపిస్తోంది. మరి ఈ ముసుగు వ్యక్తి ఎవరు? న్యాయ దేవతను ఎందుకు చూపిస్తున్నారు? వరుణ్ సందేశ్ కారెక్టర్ ఏంటి? అనే ఆసక్తిని రేకెత్తించేలా ఈ పోస్టర్ ఉంది.

## మిస్టర్ ఇడియట్ టీజర్ రిలీజ్

మాస్ మహరాజ్ రవితేజ వారసుడు మాధవ్ హీరోగా నటిస్తోన్న సినిమా మిస్టర్ ఇడియట్. ఈ చిత్రంలో సిమ్రాన్ శర్మ హీరోయిన్గా నటిస్తోంది. జేజేఆర్ ఎంటర్టైన్మెంట్స్ పతాకంపై శ్రీమతి యలమంచి రాణి సమర్పణలో నిర్మాత జె జే ఆర్ రవిచంద్ మిస్టర్ ఇడియట్ సినిమాను నిర్మిస్తున్నారు. పెళ్లి సందడి చిత్రంతో కమర్షియల్ హిట్ అందుకున్న దర్శకురాలు గౌరీ రోణంకి డైరెక్ట్ చేస్తున్నారు. ఈ రోజు మిస్టర్ ఇడియట్ టీజర్ ను రవితేజ సోషల్ మీడియా ద్వారా రిలీజ్ చేశారు. మిస్టర్ ఇడియట్ టీజర్ ఎలా ఉందో చూస్తే - ధృవఎవ ఫ్యాషన్ డిజైనింగ్ కాలేజ్ లో చదివే సత్య (హీరోయిన్ సిమ్రాన్ శర్మ) కాలేజ్ టాపర్. ఆమె డిజైన్ గీస్తే ది బెస్ట్గా నిలవాల్సిందే. కాలేజ్ లో సత్య మెరిట్ ను బీట్ చేయడం ఎవరి వల్లా కాదు. అలాంటి టైమ్ లో కాలేజ్ లో అడుగుపెడతాడు హీరో (మాధవ్). సత్యను న గుణింతంతో పిలుస్తూ సరదాగా టీజ్ చేస్తుంటాడు. హీరోయిన్ ను హీరో న గుణింతంతో ఎందుకు పిలుస్తున్నాడు? అల్లరిగా సాగే వీరి స్నేహం ప్రేమగా ఎలా మారింది ? అనేది టీజర్ లో ఇంట్రెస్టింగ్ గా చూపించారు. మాధవ్ రవితేజలా ఎనర్జిటిక్ గా కనిపించాడు. స్టైలిష్ లుక్స్ తో పాటు పర్ ఫార్మెన్స్ లోనూ ఆకట్టుకున్నాడు. ప్రస్తుతం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న మిస్టర్ ఇడియట్ సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. రిలీజ్ డేట్ ను మేకర్స్ అనౌన్స్ చేయబోతున్నారు.



## లవ్, మౌళి జూన్ 7న విడుదల

సూపర్ టాలెంటెడ్ యాక్టర్ నవదీప్ సరికొత్త అవతార్లో నవదీప్గా 2.గా కనిపించబోతున్న చిత్రం లవ్,మౌళి. ఇప్పటికే ఈ సినిమా ప్రచార చిత్రాలు, ప్రమోషన్ కంటెంట్లో అందరిలోనూ సినిమా చూడాలనే ఆసక్తిని పెంచాయి. ఈ విభిన్నమైన, వైవిధ్యమైన ఈ చిత్రానికి అవనీంద్ర దర్శకుడు. ఈ చిత్రాన్ని నైరా క్రియేషన్స్ మరియు శ్రీకర స్టూడియోస్ బ్యానర్స్ తో కలిసి నిర్మాణ పనులు టాలీవుడ్ టాలెంటెడ్ టెక్నిషియన్స్ కి అడ్డాగా మారిన సి స్పేస్ భాధ్యతలు తీసుకుంది. ఇటీవల సింగిల్ కట్ లేకుండా సెన్సారును పూర్తి చేసుకున్న ఈ చిత్రానికి సెన్సారం వారు 'ఏ' సర్టిఫికెట్ను అందజేశారు. కాగా నిర్మాణానంతర పనులు తుదిదశకు చేరుకున్న ఈ చిత్రాన్ని జూన్ 7న విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది చిత్రయూనిట్. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ ఈ చిత్రంలోచాలా డిఫరెంట్గా నవదీప్ కనిపించడంతో ఈ సినిమా నవదీప్ 2.గా అభిమానులంతాఒక డిఫరెంట్ కాన్సెప్ట్ తొ వుంటుందని మంచి అంచనాలతో ఈ సినిమా గురించి ఎదురుచూస్తున్నారు. సినిమా ప్రమోషన్ కంటెంట్ చూస్తుంటే వీరి అంచనాలను మరింత పెంచే విధంగా వుంది.



## ప్రేమించొద్దు సెన్సార్ పూర్తి



శిరిన్ శ్రీరామ్ కేఫ్ బ్యానర్పై అనురూప్ రెడ్డి, దేవా మలిశెట్టి, సారిక, మానస ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం ప్రేమించొద్దు. శిరిన్ శ్రీరామ్ దర్శక నిర్మాణంలో సినిమా రూపొందుతోంది. బస్తీ నేపథ్యంలో సాగే యూత్ఫుల్ ప్రేమ కథాంశమిది. ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. పాన్ ఇండియా చిత్రంగా 5 భాషల్లో నిర్మించారు. ఈ చిత్రం తెలుగు వెర్షన్ ని జూన్ 7న విడుదల చేస్తున్నారు మేకర్స్. ఈ సందర్భంగా.. చిత్ర దర్శక నిర్మాత శిరిన్ శ్రీరామ్ మాట్లాడుతూ యువతలో చాలా మంది నిజమైన ప్రేమకు, ఆకర్షణకు తేడా తెలియకుండా తప్పటడుగులు వేస్తున్నారు. ఇది వారి జీవితాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోందనే కోణం లో ప్రేమించొద్దు అనే శీర్షిక తో ఈ సినిమాను తెరకెక్కించాం. ఇది పాన్ ఇండియాలో రిలీజ్ అవుతోన్న వాస్తవ సంఘటనల ఆధారంగా తీసిన చిత్రం. అందరికీ కనెక్ట్ అయ్యే కథాంశంతో వస్తోన్న సినిమా కావటంతో సినిమాను జూన్ 7న విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నాం. అలాగే తెలుగు లో విడుదల చేసిన తర్వాత, త్వరలో తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో రిలీజ్ చేయటానికి కూడా ప్లాన్ చేస్తున్నాం అన్నారు.

## చిట్టి పొట్టి ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్

భాస్కర గ్రూప్ ఆఫ్ మీడియా బ్యానర్ పై భాస్కర్ యాదవ్ దాసరి దర్శకత్వం వహిస్తూ నిర్మించిన చిత్రం చిట్టి పొట్టి. రామ్ మిట్టకంటి, పవిత్ర, కస్వి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అన్న చెల్లెలి అనుబంధంతో నడిచే ఈ సినిమాలో భావోద్వేగాలు, తెలుగుదనం అనురాగాలు, ఆప్యాయతలు ఉంటాయి. మూడు తరాలలో చెల్లెలుగా, మేనత్తలుగా, బామ్మగా ... ఒక అడబిడ్డకి పుట్టింటి పైన ఉన్న ప్రేమ, మమకారం ను తెలిపే చిత్రం. ప్రతి ఇంట్లో ఉండే ఆడపిల్ల విలువ తెలియజేసే సినిమా ఇది. చిట్టి పొట్టి టైటిల్ , మరియు మోషన్ పోస్టర్ కు చక్కటి ఆదరణ లభించింది, ఫ్యామిలీ ఎమోషన్స్ తో కూడిన ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులకు కనెక్ట్ అవుతుందని దర్శక నిర్మాత భాస్కర్ యాదవ్ దాసరి తెలిపారు.



## యేవమ్, చిత్రంలో పోలీస్ఆఫీసర్ అభిరామ్గా భర్రతాజ్



కంటెంట్ను నమ్మి చేసిన సినిమాలకు తెలుగు ప్రేక్షకుల ఆదరణ ఎప్పుడూ వుంటుంది. డిఫరెంట్ అండ్ న్యూ కంటెంట్తో రాబోతున్న మా సినిమాపై అందుకే పూర్తి విశ్వాసంతో వున్నాం అంటున్నారు దర్శకుడు ప్రకాష్ దంతులూరి. ఆయన దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'యేవమ్' చాందిని చైదరి, వశిష్ట సింహా, భర్రతాజ్,ఆషు రెడ్డి ముఖ్య తారలుగా రూపొందుతున్న ఈ చిత్రానికి నవదీప్, పవన్ గోపరాజు నిర్మాతలు. ఇటీవల ఈ చిత్రానికి సంబంధించిన చాందిని చౌదరి, ఆషూ రెడ్డి, వశిష్ట సింహా పాత్రలకు సంబంధించిన లుక్స్ విడుదల చేశారు. తాజాగా ఈ చిత్రంలో మరో పవర్ఫుల్ పోలీస్ ఆఫీసర్గా అభిరామ్గా కనిపించనున్న భర్రతాజ్ లుక్కు విడుదల చేశారు మేకర్స్. పోలీస్ గెటప్లో గన్ను ఎయిమ్ చేస్తూ అతని లుక్ కనబడుతుంది. ఈ సినిమా గురించి దర్శకుడు మాట్లాడుతూ ఇటీవల విడుదల చేసిన చాందిని చౌదరి, ఆషు రెడ్డి పాత్రలకు సంబంధించిన లుక్స్కు మంచి స్పందన వచ్చింది. మహిళా సాధికారికతను చాటి చెప్పే నేపథ్యంలో ఈ సినిమా వుంటుంది. విడుదల చేసిన అభిరామ్ లుక్ కూడా అందర్ని అలరిస్తుంది. ఈ పాత్రలో కూడా డిఫరెంట్ షేడ్స్ వుంటాయి. ఈ చిత్రంలో ప్రతి పాత్రకు ఒక మార్క్ వుంటుంది. కొత్త కంటెంట్తో పాటు ఎంతో డిఫరెంట్ నేరేషన్తో ఈ సినిమా వుంటుంది. తప్పకుండా చిత్రం అందరికి నచ్చుతుందనే నమ్మకం వుంది' అన్నారు. చాందిని చౌదరి, వశిష్ట సింహా, జైభారత్, ఆషురెడ్డి, గోపరాజు రమణ, దేవిప్రసాద్, కల్పిత తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫర్గా ఎస్వీ విశ్వేశ్వర్, సంగీతం కీర్తన శేష, నీలేష్ మందలవు అందిస్తున్నారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044